




# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్‌కు
రూ.50 లక్షల విరాళం
- మంత్రి నారా లోకేష్‌కు
చెక్ అందజేసిన పరమేసు
బయోటెక్ లిమిటెడ్ ఎండీ

6



రంజాన్ మాసం సందర్భంగా విజయవాడలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నాను. రాష్ట్రానికి, ప్రజలకు అంతా మంచి జరగాలని ముస్లిం సోదరులతో కలిసి అల్లాను ప్రార్థించాను. ముస్లిం మైనారిటీ వర్గానికి నాడు, నేడు, రేపు... ఎప్పుడూ అండగా ఉంటానని తెలియజేశాను. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులతో గడపడం నాకు ఎంతో సంతృప్తిని ఇచ్చింది.

*-సీఎం చంద్రబాబు నాయుడు*

# నీళ్లొదిలేలోపే నిధులు పారిస్తా

- 2026 డిసెంబర్ నాటికి పునరావాసం పూర్తి చేస్తా
- ఇది మీ ప్రభుత్వం.. ధైర్యంగా ఉండండి
- అర్హులైనవరికీ అన్యాయం జరగకుండా చూసే బాధ్యత నాది
- 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తిచేస్తా
- రూ.829 కోట్లు నిర్వాసితుల అకౌంట్లో వేసిన ఘనత ఎన్డీయేదే
- మాయ మాటలు కాదు.. చెప్పింది చేసి చూపించే ప్రభుత్వమిది
- గత ప్రభుత్వంలో మిమ్మల్ని పట్టించుకున్న నాథుడే లేడు
- మీ ఆదాయం, జీవన ప్రమాణాలు పెంచేందుకే చర్యలు
- నిర్వాసితులకు సీఎం చంద్రబాబు నాయుడు వరాలు
- సీఎంతో ముఖాముఖిలో నిర్వాసితుల ఆవేదన
- వైసీపీ ప్రభుత్వంలో ఇబ్బందులు పడ్డామని వెల్లడి



పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించాను. 9 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో గాడినపడిన పోలవరం పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నాను. నిర్వాసితులతో సమావేశమై.. సమస్యలు, అవసరాలు తెలుసుకున్నాను. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్క రోజులో రూ.830కోట్లు పరిహారంగా చెల్లించడంపై ముంపు గ్రామాల ప్రజలు తరలి వచ్చి ధన్యవాదాలు తెలిపారు. 2014లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే రూ.4,311 కోట్ల పరిహారం చెల్లించిన విషయాన్ని నిర్వాసితులు ఈ సందర్భంగా ప్రస్తావించారు. 2027నాటికి పోలవరం పూర్తి చేయడానికి ముందే.... నిర్వాసితులందరికీ పరిహారం అందజేస్తామని వారికి ప్రభుత్వం నుంచి భరోసా ఇచ్చాను.

- సీఎం చంద్రబాబు నాయుడు

2

# రంజాన్.. ఓ గొప్ప ఆచారం



- క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే పవిత్ర రంజాన్
- పేద ముస్లింలకు ఆర్థిక పరిపుష్టినిస్తా
- వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు
- ప్రభుత్వ ఇఫ్తార్‌లో సీఎం చంద్రబాబు నాయుడు
- మత పెద్దలతో కలసి ప్రత్యేక ప్రార్థనలు చేసిన సీఎం

5




## అహంభావి చర్యే పెనుశాపమైంది!

- గత ప్రభుత్వ కక్షకు పోలవరం ప్రాజెక్టుకు నష్టం వాటిల్లింది
- పోలవరం నా సెంటిమెంట్...
- 2019 తర్వాత ప్రాజెక్టు దుస్థితి చూసి తీవ్రంగా బాధపడ్డాను
- రివర్స్ టెండర్లవల్ల ప్రాజెక్టుపై అదనపు భారం రూ.2,782 కోట్లు
- పరిస్థితులు చక్కదిద్ది 9 నెలల్లోనే ప్రాజెక్టును గాడినపెట్టాం
- 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేస్తాం..
- ఆ స్ఫూర్తితోనే పోలవరం-బనకచర్ల అనుసంధానాన్ని చేపడతాం
- మీడియా సమావేశంలో భావోద్వేగంగా ప్రకటించిన సీఎం చంద్రబాబు
- పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనుల పరిశీలన.. అధికారులతో సమీక్ష

3

## గుండె తరలించేందుకు.. సొంత ఖర్చుతో ప్రత్యేక విమానం

# ఒక్క మెసేజ్.. మంత్రి లోకేష్ తక్షణ స్పందన

- ఒకరి అవయవ దానం..మరొకరికి ప్రాణదానం
- బ్రెయిన్ డెడ్ అయిన మహిళ గుండెతో తిరుపతిలో మరొకరికి ప్రాణదానం
- గుంటూరు నుంచి గుండె తరలించేందుకు గ్రీన్ ఛానల్ ఏర్పాటు
- మంత్రి లోకేష్‌కి కృతజ్ఞతలు తెలియజేసిన రమేష్ హాస్పిటల్స్, అవయవ దాత, స్వీకర్త కుటుంబాలు

6







## మహిళలకు అవకాశాలు ఇస్తే అద్భుతాలే




- నారా భువనేశ్వరి ఉద్ఘాటన
- మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదు
- వారు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి
- వారి ఆర్థిక స్వావలంబన కోసమే సీఎం చంద్రబాబు డ్వాక్రా తెచ్చారు
- కుప్పంలో ఎలిప్ ఆధ్వర్యంలో మహిళలకు శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించిన భువనేశ్వరి

8



## ఏపీ ప్రజలకు ఐదేళ్ల తర్వాత మళ్లీ స్వాతంత్ర్యం

- ఎన్డీఏ పాలనలో అందరికీ మంచే జరుగుతుంది
- సీఎం చంద్రబాబు చెప్పారంటే చేసి చూపిస్తారు
- మహిళలు ఆర్థికంగా బలంగా ఉండాలన్నదే ఆయన ఆశయం
- 2వ రోజు కుప్పం పర్యటనలో నారా భువనేశ్వరి

7



# నీళ్లొదిలేలోపే నిధులు పారిస్తా

- 2026 డిసెంబర్ నాటికి పునరావాసం పూర్తి చేస్తా
- ఇది మీ ప్రభుత్వం.. ధైర్యంగా ఉండండి
- అర్హులెవరికీ అన్యాయం జరగకుండా చూసే బాధ్యత నాది
- 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తిచేస్తా
- రూ.829 కోట్లు నిర్వాసితుల అకౌంట్లో వేసిన ఘనత ఎన్డీయేదే
- మాయ మాటలు కాదు.. చెప్పింది చేసి చూపించే ప్రభుత్వమిది
- గత ప్రభుత్వంలో మిమ్మల్ని పట్టించుకున్న నాథుడే లేడు
- మీ ఆదాయం, జీవన ప్రమాణాలు పెంచేందుకే చర్యలు
- నిర్వాసితులకు సీఎం చంద్రబాబు నాయుడు వరాలు
- సీఎంతో ముఖాముఖిలో నిర్వాసితుల ఆవేదన
- వైసీపీ ప్రభుత్వంలో ఇబ్బందులు పడ్డామని వెల్లడి

పోలవరం (చైతన్య రథం): 'పోలవరం ప్రాజెక్టు ఏపీకి జీవనాడి. ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. 2027నాటికి పునరావాసం పూర్తి చేయాలని సంకల్పంతో ముందుకెళ్తున్నాం. వీలైతే పోలవరం ప్రాజెక్టునుంచి నీళ్లు వదలకముందే నిర్వాసితులందరికీ పునరావాసం పూర్తి చేస్తాం. 2027 డిసెంబర్ నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి, 2026 డిసెంబర్‌కే పునరావాసం కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని అధికారులను కోరుతున్నా. అందుకు అవసరమైన సిబ్బందిని ఇస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం నిర్వాసితులకు వరాలు కురిపించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులపై సీఎం చంద్రబాబు గురువారం ఏరియల్ వ్యూ నిర్వహించారు. అనంతరం నిర్వాసితులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు.

### ఖర్చుచేసే ప్రతిపైసా నిర్వాసితులకే చెందాలి

'2014లో మేము అధికారంలోకి రాకముందు నిర్వాసితులకు చాలా తక్కువ పరిహారం ఇచ్చారు. 2014లో ఎనీయే ప్రభుత్వం వచ్చాక రూ.4,311 కోట్ల పరిహారం చెల్లించాం. కానీ 2019లో వచ్చిన ప్రభుత్వం ఆ ఐదేళ్లలో ఒక్కసారీ మీ గురించి ఆలోచించడంకానీ, పట్టించుకోవడంకానీ చేయలేదు. కనీసం మీ సమస్యల గురించి ఆలోచించిన దాఖలా కూడా లేదు. పోలవరం పూర్తవ్వాలంటే తెలంగాణలోని 7 ముంపు మండలాలు ఏపీలో విలీనం చేయాలని అప్పట్లో ప్రధాని మోదీని ఒప్పించాం. వీలైనంత వరకు మీకు న్యాయం చేసి ఆదుకోవాలని ముందుకెళ్లాం. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్వాసితుల అకౌంట్లో రూ.829 కోట్లు జమ చేశాం. 2014-19 మధ్య మా ప్రభుత్వం ఇచ్చే పరిహారం సరిపోదని ప్రతిపక్షంలో ఉన్న జగన్ రూ.10 లక్షలు పరిహారం ఇస్తానన్నాడు... ఇచ్చాడా.? ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో ఒక్కపైసా బాధితులకు ఇచ్చింది లేదు. కనీసం వరదలు వచ్చినప్పుడు కూడా మిమ్మల్ని పట్టించుకోలేదు. మళ్లీ రానున్న రోజుల్లో అది చేస్తాం... ఇది చేస్తామని చెప్పి మీ వద్దకు వస్తారు. గత పాలకులు పోలవరం ప్రాజెక్టుకు ఏగతి పట్టించారో చూశాం. 2019లో మా ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చి ఉండుంటే 2020కి ప్రాజెక్టు పూర్తయ్యేది. ఆలస్యం చేయడంవల్ల ఖర్చు భారీగా పెరిగింది. రూ.400 కోట్లతో డయాఫ్రం వాల్ కడితే వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంవల్ల కొట్టుకుపోయింది. ఇప్పుడు మళ్లీ రూ.990 కోట్లతో కొత్త డయాఫ్రంవాల్ నిర్మిస్తున్నాం. ప్రజాధనాన్ని విచ్చలవిడిగా వృథా చేశారు. ఖర్చుపెట్టే ప్రతిపైసా మీకే చెందాలి. ప్రజల సొమ్మును ప్రజల కోసమే ఖర్చు చేయాలి తప్ప దుర్వినియోగం చేయకూడదు' అని చంద్రబాబు ఉద్వేగంతో మాట్లాడారు.

### గత పాలకులు పోలవరం నిధులు మళ్లించారు

నేను సోమవారాన్ని పోలవరంగా మార్చుకుని పనిచేశాను. 33సార్లు ప్రాజెక్టును సందర్శించాను. దళారులు, మోసగాళ్లకు అవకాశం లేకుండా చేస్తాం. కొందరి పేర్లు తొలగించారని బాధితులు చెబుతున్నారు. విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం. అర్హులైన ప్రతి ఒక్కరికీ పరిహారం చెల్లిస్తాం. ఏ ఒక్కరికీ అన్యాయం జరగనివ్వం. పోలవరానికి కేంద్రం ఇచ్చిన నిధులను గత పాలకులు ఇతర అవసరాలకు మళ్లించారు. ప్రాజెక్టు సకాలంలో పూర్తయివుంటే మీరు ఈ పాటికే స్థిరపడేవారు. పోలవరం హైడల్ ప్రాజెక్టు పూర్తైవుంటే రూ.2,500 కోట్ల ఆదాయం వచ్చేది. దాన్నీ ఆలస్యం చేయడంతో అదనపు భారం పడి ఖర్చు కూడా పెరిగిందని చంద్రబాబు వివరించారు.

> పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించాను. 9 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో గాడినపడిన పోలవరం పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నాను. నిర్వాసితులతో సమావేశమై.. సమస్యలు, అవసరాలు తెలుసుకున్నాను. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్క రోజులో రూ.830కోట్లు పరిహారంగా చెల్లించడంపై ముంపు గ్రామాల ప్రజలు తరలి వచ్చి ధన్యవాదాలు తెలిపారు. 2014లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే రూ.4,311 కోట్ల పరిహారం చెల్లించిన విషయాన్ని నిర్వాసితులు ఈ సందర్భంగా ప్రస్తావించారు. 2027నాటికి పోలవరం పూర్తి చేయడానికి ముందే... నిర్వాసితులందరికీ పరిహారం అందజేస్తామని వారికి ప్రభుత్వం నుంచి భరోసా ఇచ్చాను.
>
> \- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

### మా ప్రభుత్వంలో మాయమాటలు చెప్పేవారు లేరు

పునరావాసం కల్పించిన తర్వాత మీ ఆదాయ మార్గాలు, జీవన ప్రమాణాలు పెరగడానికి చర్యలు తీసుకుంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు. మీరు బ్రహ్మాండంగా ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించారు. మీరు ధైర్యంగా ఉండండి. ఇది మీ ప్రభుత్వం... మనందరి ప్రభుత్వం. మంచిని మంచిగా చెప్తే మరింత మంచి జరుగుతుంది. మంచి చేసిన వారికి సహకరించకపోతే తప్పే అవుతుంది. ఈ ప్రభుత్వంలో దళారులు, దొంగలు, మోసగాళ్లు, మాయమాటలు చెప్పేవారు అస్సలు లేరు. చేసే పని మాత్రమే చెప్పి చేసి చూపిస్తాం. ప్రాజెక్టు కోసం గిరిజనులు ఎక్కువ త్యాగం చేశారు. ఇళ్లు నిర్మించుకునే గిరిజనులకు రూ.75 వేలు అదనంగా మన కూటమి ప్రభుత్వం అందిస్తోంది' అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.





# అహంభావి చర్యే పెనుశాపమైంది!

- గత ప్రభుత్వ కక్షకు పోలవరం ప్రాజెక్టుకు నష్టం వాటిల్లింది
- పోలవరం నా సెంటిమెంట్...
- 2019 తర్వాత ప్రాజెక్టు దుస్థితి చూసి తీవ్రంగా బాధపడ్డాను
- రివర్స్ టెండర్లవల్ల ప్రాజెక్టుపై అదనపు భారం రూ.2,782 కోట్లు
- పరిస్థితులు చక్కదిద్ది 9 నెలల్లోనే ప్రాజెక్టును గాడినపెట్టాం
- 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేస్తాం..
- ఆ స్ఫూర్తితోనే పోలవరం-బనకచర్ల అనుసంధానాన్ని చేపడతాం
- మీడియా సమావేశంలో భావోద్వేగంగా ప్రకటించిన సీఎం చంద్రబాబు
- పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనుల పరిశీలన.. అధికారులతో సమీక్ష



పోలవరం (చైతన్య రథం): పోలవరం ప్రాజెక్టు విషయంలో గత ప్రభుత్వం క్షమించరాని తప్పులు చేసింది. కక్ష, అహంభావంతో ఇష్టానుసారంగా వ్యవహరించింది. ప్రాజెక్టు విషయంలో తొందరపడొద్దని పోలవరం ప్రాజెక్టు అథారిటీ, కేంద్రం చెప్పినా వినకుండా వారికి నచ్చినట్టు ప్రవర్తించారు. రివర్స్ టెండరింగ్ పేరిట రాజకీయాలు చేశారు. దీనివల్ల జీవనాడి పోలవరంపై రూ.2,782 కోట్లు అదనపు భారం పడింది. కాంట్రాక్టర్లను మార్చారు. 6 నెలలపాటు ప్రాజెక్టును పట్టించుకోలేదు. ప్రాజెక్టు దుస్థితి చూసి రాష్ట్రంలో బాధపడిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది నేనే. పోలవరం ప్రాజెక్టు నా సెంటిమెంట్' అని ముఖ్యమంత్రి చంద్రబాబు భావోద్వేగంతో పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను గురువారం సీఎం పరిశీలించారు. అనంతరం అక్కడే అధికారులతో సమీక్ష నిర్వహించి, మీడియాకు వివరాలు వెల్లడించారు.

### 9 నెలల్లోనే 3సార్లు పర్యటించా.. పరిశీలించా

'ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక 3వసారి పోలవరం ప్రాజెక్టు పరిశీలనకు వచ్చాను. 9 నెలల్లోనే ప్రాజెక్టును గాడినపెట్టాం. సులభంగా పూర్తవ్వాల్సిన ప్రాజెక్టును నాశనం చేశారు. 2019లో మేం మళ్లీ అధికారంలోకి వచ్చి ఉండుంటే 2020 ఆగస్టునాటికి ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేసేవాళ్లం. పోలవరం ఏపీకి జీవనాడి. ఇది పూర్తైతే 7.2 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు, 23.5 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణతోపాటు 28.5 లక్షలమంది ప్రజలకు తాగునీరు అందించొచ్చు. 960 మెగావాట్ల విద్యుదుత్పత్తి, విశాఖపట్నంలోని ప్రజలు, పరిశ్రమలకు 23 టీఎంసీ జలాలు అందించవచ్చు. ఈ ఏడాది 4 వేల టీఎంసీ జలాలు సముద్రంలో కలిసింది. ఈ నీళ్లలో కనీసం నాలుగైదు వందల టీఎంసీ వినియోగించుకున్నా రాష్ట్రంలో కరువనేది లేకుండా చేయవచ్చు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.

### ప్రాజెక్టు పూర్తికి రాష్ట్రమే శ్రద్ధ తీసుకోవాలని నీతి ఆయోగ్ తెలిపింది

ఏపీ విభజన చట్టంలో పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా చేర్చారు. ఆ సమయంలో ముంపునకు గురయ్యే ఏడు మండలాలు తెలంగాణలో ఉన్నాయి. దీనివల్ల ప్రాజెక్టు ముందుకు సాగదని కేంద్రానికి తెలిపి, ఆ 7మండలాలు ఏపీలో కలపాలని అడగడం వల్ల పార్లమెంట్ సమావేశాలకంటే ముందుగానే కేబినెట్‌లో ఆమోదించి ఆర్డినెన్స్ ఇచ్చారు. కేంద్ర ప్రాజెక్టులు పూర్తైన చరిత్ర ఆశాజనకంగా లేదని, ప్రాజెక్టును పూర్తి చేయాలంటే రాష్ట్రమే శ్రద్ధ తీసు కుంటే బాగుంటుందని నీతి ఆయోగ్ చెప్పింది. ఎట్టి పరిస్థితుల్లో ప్రాజెక్టును పూర్తిచేయాలన్న సంకల్పంతో పనులు చేపట్టి 2019నాటికి 73శాతం పూర్తి చేశాం. ఒకేరోజున 32,215 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ వేసి గిన్నీస్ రికార్డ్ సాధించాం. 414రోజుల్లో 1,397మీటర్ల డయాఫ్రం వాల్ నిర్మించాం. నేరుగా 28సార్లు సంద ర్శించా, 82సార్లు వర్చువల్‌గా పోలవరాన్ని సమీక్షించానని చంద్రబాబు ఉద్ఘాటించారు.

### 2026 ఫిబ్రవరి 26కి ఈసీఆర్‌ఎఫ్ గ్యాప్-1 పూర్తి

2019లో ప్రభుత్వం మారడంతో ప్రాజెక్టు పరిస్థితి ఏమైందో అంతా చూశారు. డయాఫ్రం వాల్‌ను దెబ్బతీశారు. కాఫర్ డ్యాం సకాలంలో పూర్తి చేసి ఉంటే డయాఫ్రం వాల్ దెబ్బతినేది కాదు. మళ్లీ మేం అధికారంలోకి రాగానే ప్రాజెక్టు పరిస్థితిపై అధ్యయనానికి విదేశీ నిపుణులను తీసుకురావాల్సి వచ్చింది. కొత్త డయాఫ్రం వాల్ నిర్మించాలని సూచించారు. మళ్లీ రూ.990 కోట్లతో కొత్త డయాఫ్రం వాల్ నిర్మించాల్సి వచ్చింది. అంతకుముందు ఖర్చు పెట్టిన రూ.440 కోట్లు వృథా అయ్యాయి. డయాఫ్రం వాల్‌ను ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి చేస్తాం. ఈసీఆర్‌ఎఫ్ గ్యాప్–1ను 2026 ఫిబ్రవరి 26కు పూర్తి చేస్తాం. ఎడమ కాలువ 2026 జూన్‌కు పూర్తవుతుంది. ఈసీఆర్‌ఎఫ్ గ్యాప్–2 మాత్రం 2027 డిసెంబర్‌కు గడువుపెట్టారు. టెక్నికల్ సమస్యలు ఉంటే తప్ప 2027 ఏప్రిల్ లేదా జూన్‌కు పూర్తి చేయాలని ఆదేశించాను. ఫేజ్–1ఏ, ఫేజ్–2 1ఏ, 1బీ పూర్తికి భూసేకరణ ఇంకా చేయాల్సి ఉంది. దాదాపు 26 పునరావాస కాలనీలు పూర్తయ్యాయి. మరో 49 పూర్తి కావాల్సిఉంది. ఇప్పటివరకు 14,329 మందిని పునరావాసాలకు తరలించాం. మరో 6,578 మందిని తరలించాల్సి ఉంది. ఇవన్నీ పూర్తి చేయాలంటే మరో రూ.500 కోట్లు అదనంగా ఖర్చు చేయాల్సి ఉంది. రూ.972 కోట్లు ఖర్చు చేసి ఈ ఏడాది నవంబర్‌కు ఫేజ్–1ఏలో ఉండే అందరికీ పునరావాసం కల్పిస్తాం. జూలై 2026కు ఫేజ్–1బి కింద 6 మండలాల్లో 48 పునరావాసాలు పూర్తి చేస్తాం. ఫేజ్–1ఏ, ఫేజ్–2 1ఏ, 1బీకి కలిసి రూ.6,270 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంది. ఫేజ్–1లో 41.15 మీటర్ల వరకు ప్రాజెక్టు నిర్మాణం ఉంటుంది. వాస్తవానికి ప్రాజెక్టు ఎత్తు 45.74 మీటర్లు. 2019కి ముందు ఈ ఫేజ్1, ఫేజ్2 ప్రస్తావన లేదు. ఇది కూడా గత పాలకుల తప్పే. కానీ మళ్లీ వెనక్కి వెళ్తే ప్రాజెక్టు ఉనికికే ప్రమాదం. అందుకే మొదట ఫేజ్1 పూర్తి చేసి తర్వాత ఫేజ్–2 మొదలుపెడతామని సీఎం చంద్రబాబు వివరించారు.

### పునరావాస ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటు

భూసేకరణ, పునరావాసానికి కూడా అదనంగా ఖర్చు అవుతోంది. ఒక అహంబావి తప్పులను రాష్ట్రం ఏవిధంగా భరించాల్సి వస్తుందనడానికి ఇదొక ఉదాహరణ. సాగునీరు వచ్చినప్పుడు రైతులు ఆనందంగా ఉంటారు. కానీ ప్రాజెక్టు కోసం తరాలుగా ఉంటున్న ప్రజలు కూడా వారి భూములు, ఆవాసాలు కోల్పోవాల్సి ఉంటుంది. వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అదనంగా ఇంకా ఏమీ చేయగలుగుతామో ఆలోచించి, వారి జీవితాల్లో మరింత మార్పులు తీసుకురావాల్సి ఉంది. పునరావాస ప్రాంతాల్లో పరిశ్రమలు పెట్టే అంశాన్నీ పరిశీలిస్తాం. ఎంఎస్‌ఎంఈలు పెట్టుకుంటే ప్రభుత్వ తరఫున ప్రోత్సహిస్తామని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

### ప్రాజెక్టును నేనే పూర్తి చేస్తున్నందుకు సంతోషంగా ఉంది

కొన్ని సమయాల్లో కొంతమందికి అద్భుత అవకాశాలు వస్తాయి. ఉన్న ప్రతి అవకాశాన్నీ వినియోగించుకుని రాష్ట్ర రూపురేఖలు మార్చాలని ఎంతో ప్రయత్నించాను. కానీ 2019లో అది సాకారమయ్యే నాటికి పరిస్థితి మారింది. పరిశ్రమ పెట్టిన వ్యక్తి నష్టాలతో కూలిపోతే ఏవిధంగా బాధపడతారో నేనూ అలాగే బాధపడ్డాను. మళ్లీ భగవంతుడి ఆశీర్వాదంతో అవకాశం లభించింది. కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. కేంద్రం నుంచి అవసరమైన నిధులు వచ్చాయి. ప్రాజెక్టును నేను పూర్తి చేస్తున్నందుకు సంతోషం కలుగుతోంది. పోలవరం నిర్మాణాన్ని ఆదర్శంగా తీసుకుని పోలవరం– బనకచర్ల అనుసంధానం చేపట్టి పూర్తి చేస్తాం. ఈ రెండూ చేయగలిగితే జీవితానికి పరమార్థం ఉంటుంది. ప్రధాని నరేంద్రమోదీ సహకారంతో నేను, నా మిత్రుడు పవన్ కళ్యాణ్ ఈ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం' అని సీఎం చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు.







చైతన్యరథం


Polavaram Irrigation Project
పోలవరం నిర్వాసితులకు కూటమి ప్రభుత్వం వచ్చిన
వెంటనే మొదటి విడతగా రూ. 828.55 కోట్లు అందించి
గౌ॥ ముఖ్యమంత్రి వర్యులు
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి
ధన్యవాదములు
నిర్వాసితులు, పోలవర



# రంజాన్.. ఓ గొప్ప ఆచారం

- క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే పవిత్ర రంజాన్
- పేద ముస్లింలకు ఆర్థిక పరిపుష్టినిస్తా
- వక్ఫ్ బోర్డు ఆస్తుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు
- ప్రభుత్వ ఇఫ్తార్‌లో సీఎం చంద్రబాబు నాయుడు
- మత పెద్దలతో కలసి ప్రత్యేక ప్రార్థనలు చేసిన సీఎం



రంజాన్ మాసం సందర్భంగా విజయవాడలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నాను. రాష్ట్రానికి, ప్రజలకు అంతా మంచి జరగాలని ముస్లిం సోదరులతో కలిసి అల్లాను ప్రార్థించాను. ముస్లిం మైనారిటీ వర్గానికి నాడు, నేడు, రేపు... ఎప్పుడూ అండగా ఉంటానని తెలియజేశాను. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులతో గడపడం నాకు ఎంతో సంతృప్తిని ఇచ్చింది.

- సీఎం చంద్రబాబు నాయుడు



విజయవాడ (చైతన్య రథం): విజయవాడ ఏ ప్లస్ కన్వెన్షన్‌లో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముస్లింలను ఉద్దేశించి సీఎం ప్రసంగించారు. 'పేదరికంలో ఉన్న ముస్లిం కుటుంబాలను ఆర్థికంగా పైకి తీసుకొస్తాం. ముస్లింలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుంది. వక్ఫ్ బోర్డు ఆస్తులకు రక్షణ కల్పిస్తాం. ముస్లిం సోదరులతో ఇఫ్తార్ విందులో పాల్గొనడం సంతోషంగా ఉంది. 40 ఏళ్లుగా ఇఫ్తార్ విందులో పాల్గొంటున్నా. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయిక పవిత్ర రంజాన్ మాసం. రంజాన్ మాసమంతా కఠోర దీక్షతో ఉండే ముస్లిం సోదరులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. ఇదొక పవిత్రమైన ఆచారం. సమాజ శ్రేయస్సు కోసం ముస్లిం సోదరులు దువా చేస్తున్నారు. ఆర్థికంగా బాగున్నవారు పేదలకు సాయం చేయడమే ఖురాన్ నేర్పించిన మంచి గుణం' అని అన్నారు.



## ముస్లింలతో టీడీపీకి బలమైన అనుబంధం

'ముస్లింలతో టీడీపీకి బలమైన అనుబంధముంది. ఉమ్మడి రాష్ట్రంలో ముస్లింలకు మేలు జరిగింది టీడీపీ హయాంలోనే. మొట్టమొదటిసారి ఫైనాన్స్ కార్పొరేషన్‌ను ఎన్టీఆర్ ఏర్పాటు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలోనే ఉర్దూను రెండో భాషగా చేశాం. హైదరాబాద్ నుంచి మక్కాకు వెళ్లేందుకు హజ్ భవనం నిర్మించాం. వక్ఫ్ బోర్డు ఆస్తుల రక్షణకు టీడీపీ కృషి చేసింది. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లో, విభజన తర్వాత కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. కడపలో హజ్‌హౌస్ నిర్మించాం. విజయవాడలో నిర్మించతలపెడితే గత ప్రభుత్వం నిలిపేసింది. 2014-2019 మధ్య రూ.163 కోట్లతో 32,722 మంది మైనార్టీ వధువులకు దుల్హన్ సాయం అందించాం. పండుగ నాడు పేద ముస్లింలు పస్తులుండకూడదని రంజాన్ తోఫా అందించా'మని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు.

## మేనిఫెస్టోలో చెప్పినట్లుగా ఇమామ్, మౌజన్‌లకు గౌరవవేతనం

మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్లుగానే ఇమామ్‌లకు రూ.10 వేలు, మౌజన్‌లకు రూ.5 వేలకు గౌరవ వేతనం పెంచామన్నారు. మొన్నటి బడ్జెట్‌లో ముస్లిం మైనారిటీలకు రూ.5,434 కోట్లు కేటాయించాం. గత బడ్జెట్‌కంటే రూ.13 వందల కోట్లు అదనంగా కేటాయించాం. మత సామరస్యాన్ని కాపాడటమే కాకుండా అన్ని విధాలా ముస్లింలను పైకి తీసుకొస్తాం. జకాత్ స్ఫూర్తితో మీరు సంపాదించిన దాంట్లో కొంత పేదలకు ఖర్చు చేసేందుకు ముందుకు రండి. పేదరిక నిర్మూలనకు పీ4 కార్యక్రమాన్ని ఈ మాసంలోనే ప్రవేశపెడుతున్నాం. అగ్రభాగాన ఉన్న 10 శాతంమంది అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలకు సహకారం అందిస్తారు. ఇప్పటికీ పేదలు మూడు పూట్లా సరైన తిండి, చదువులేక ఆర్థిక అసమాతనలకు గురవుతున్నారు. నేను పేదల పక్షం ఉండాలనేది నా జీవితాశయంగా పెట్టుకున్నా. అందుకే పీ4 విధానంతో పేదరికం నుంచి పైకి తెచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం' అని సీఎం చంద్రబాబు అన్నారు.









# ఒక్క మెసేజ్.. మంత్రి లోకేష్ తక్షణ స్పందన!

## ఒకరి అవయవ దానం.. మరొకరికి ప్రాణదానం

- గుండె తరలించేందుకు సొంత ఖర్చుతో ప్రత్యేక విమానం, గ్రీన్ ఛానల్ ఏర్పాటు
- బ్రెయిన్ డెడ్ అయిన మహిళ అవయవదానంతో తిరుపతిలో మరొకరికి ప్రాణదానం
- సకాలంలో స్పందించిన మంత్రి లోకేష్‌కి కృతజ్ఞతలు తెలియజేసిన రమేష్ హాస్పిటల్స్, అవయవ దాత, స్వీకర్త కుటుంబాలు





అమరావతి (చైతన్యరథం): ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ మరోసారి మానవత్వం చాటుకున్నారు. మంత్రి లోకేష్ సకాలంలో స్పందించటంతో.. ఒకరి అవయవ దానం, మరొకరికి ప్రాణదానం చేయనుంది. సొంత ఖర్చులతో గుండె తరలింపునకు ప్రత్యేక విమానం ఏర్పాటు చేయడమే కాకుండా, గ్రీన్ ఛానల్‌కు మార్గం సుగమం చేసిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌కు ఆయా కుటుంబ సభ్యులు, రమేష్ హాస్పటల్ వైద్యులు కృతజ్ఞతలు తెలిపారు.

గుంటూరు రమేష్ హాస్పిటల్స్‌లో తీవ్ర అనారోగ్యంతో చేరిన చెరుకూరి సుష్మ బ్రెయిన్ డెడ్ అయ్యారు. జీవచ్ఛవంలా మారిన తమ ఇంటి వెలుగు సుష్మ మరణం సజీవం చేయడానికి కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నారు. ఆమె అవయవ దానానికి అంగీకరించారు. వెంటనే రమేష్ హాస్పిటల్స్ గుంటూరు వైద్యులు.. ఆగమేఘాలపై అవయవాలు తరలించి మరికొందరికి ప్రాణదానం చేసే అవకాశం కల్పించాలంటూ మంత్రి నారా లోకేష్‌కు ఒక మెసేజ్ పంపారు. క్షణాల్లో స్పందించిన మంత్రి గుండె తరలింపునకు అవసరమైన ప్రత్యేక విమానం ఏర్పాటు చేశారు. గుంటూరు నుంచి గన్నవరం విమానాశ్రయానికి గుండెను చేర్చేందుకు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేశారు. గుంటూరు, గన్నవరం మధ్య ఎలాంటి ఇబ్బంది లేకుండా పోలీసులు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేశారు. అక్కడి నుండి ప్రత్యేక విమానంలో రేణిగుంట విమానాశ్రయానికి తరలించారు. రేణిగుంట నుండి తిరుపతి ఆస్పత్రికి గుండె చేరేవరకు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసేలా సంబంధిత యంత్రాంగంతో మంత్రి లోకేష్ మాట్లాడారు. అసాధ్యం అనుకున్న పని... మంత్రి నారా లోకేష్ సొంత ఖర్చుతో ప్రత్యేక విమానం ఏర్పాటు చేయడంతో సుసాధ్యం కావడంతో గుండె మార్పిడి విజయవంతం చేసేందుకు వైద్యులు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేసుకున్నారు.

ఈ సందర్భంగా మృతురాలి భర్త చెరుకూరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. నీ భార్య చెరుకూరి సుష్మ ఆకస్మాత్తుగా అనారోగ్యం బారిన పడ్డారు. కళ్ళు తిరిగి పడిపోవడంతో ఒక కాలు, చెయ్యి పనిచేయకుండా పోయాయి. వెంటనే రమేష్ హాస్పిటల్స్ కు తీసుకురావడంతో వైద్యులు చికిత్స అందించారు. రమేష్ హాస్పటల్ వైద్యులు అత్యుత్తమ వైద్యం అందించినప్పటికీ నా భార్య కోమాలోకి వెళ్లారు. బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు మాకు తెలిపారు, అవయవ దానం వల్ల ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపే అవకాశం ఉందని సూచించారు. మా పిల్లలతో చర్చించి అవయవ దానం చేయాలని నిర్ణయించుకున్నాం. హాస్పటల్ యాజమాన్యం, మంత్రి నారా లోకేష్ సహకారంతో తిరుపతిలో ఉన్న వారికి గుండె అందించడం సంతోషంగా ఉంది. అవయవ దానం వల్ల మా ఆవిడ కలకాలం జీవించే ఉంటుందన్నారు.

సోషల్ మీడియాలో తన దృష్టికి వచ్చిన సమస్యలపై మంత్రి లోకేష్ వేగంగా స్పందిస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సాయం చేస్తున్నారు. లోకేష్ సేవాగుణంపై ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.



### స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్‌కు

# రూ.50 లక్షల విరాళం

**- మంత్రి నారా లోకేష్‌కు చెక్ అందజేసిన పరమేసు బయోటెక్ లిమిటెడ్ ఎండీ**

అమరావతి (చైతన్యరథం): కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద పశ్చిమ గోదావరి జిల్లా దేవరపల్లికి చెందిన పరమేసు బయోటెక్ లిమిటెడ్ సంస్థ.. స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్‌కు రూ.50 లక్షల విరాళం అందజేసింది. ఈ మేరకు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద స్వరూప్ అదవానీ ఉండవల్లిలోని నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను గురువారం కలిసి చెక్ అందజేశారు. ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు, విద్యా ప్రమాణాలు మెరుగుపర్చేందుకు స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్‌కు విరాళం అందజేసిన పరమేసు బయోటెక్ లిమిటెడ్ ప్రతినిధులను ఈ సందర్భంగా మంత్రి లోకేష్ అభినందించారు.



**కుప్పంలో ఇండియన్ బ్యాంక్ బ్రాంచిని నారా భువనేశ్వరి గురువారం ప్రారంభించారు. మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు సీఎం చంద్రబాబు డ్వాక్రాను స్థాపించారని, మహిళల ఆర్థిక అభివృద్ధి కోసమే ప్రత్యేకంగా ఇండియన్ బ్యాంక్ బ్రాంచ్‌ను ప్రారంభించామని భువనేశ్వరి తెలిపారు.**










# ఏపీ ప్రజలకు ఐదేళ్ల తర్వాత

# మళ్లీ స్వాతంత్ర్యం



- ఎన్డీఏ పాలనలో అందరికీ మంచే జరుగుతుంది
- సీఎం చంద్రబాబు చెప్పారంటే చేసి చూపిస్తారు
- మహిళలు ఆర్థికంగా బలంగా ఉండాలన్నదే ఆయన ఆశయం
- 2వ రోజు కుప్పం పర్యటనలో నారా భువనేశ్వరి



కుప్పం (చైతన్యరథం): ఏపీ ప్రజలకు మళ్లీ ఐదేళ్ల తర్వాత స్వాతంత్ర్యం లభించిందని, కూటమి ప్రభుత్వంలో ప్రజలందరికీ మేలు జరుగుతుందని సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. చంద్రబాబు పాలనా సామర్థ్యం గురించి రాష్ట్ర ప్రజలకు తాను ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. పారిశ్రామికవేత్తలు ఏపీలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నారంటే అందుకు చంద్రబాబుపై ఉన్న నమ్మకమే కారణమన్నారు. 2వ రోజు కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా గురువారం మోడల్ కాలనీ, కృష్ణదాసపల్లి, జరుగు గ్రామాల్లో నారా భువనేశ్వరి పర్యటించారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహిళలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమాల్లో భువనేశ్వరి పాల్గొన్నారు. మహిళలు తమపై తాము నమ్మకం పెట్టుకుని ధైర్యంగా ముందడుగు వేయాలని ఉద్బోధించారు.

## అందరికీ సంక్షేమం

ఎన్నికల్లో గెలుపు కోసం కొందరు సాధ్యం కాని హామీలు ఇస్తారు. కానీ చంద్రబాబు చెప్పారంటే చేతల్లో చేసి చూపిస్తారు. ప్రజలు కాస్త ఓపిక పట్టాలి. సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయి. ఒక పరిశ్రమ తీసుకురావాలంటే అంత ఆషామాషీ కాదు. 2019లో చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఉంటే ఈపాటికి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఏపీ నిలిచేది. పోలవరం పూర్తయ్యేది. రాష్ట్రాన్ని చంద్రబాబు కచ్చితంగా నిలబెడతారు. రాష్ట్రమంతటా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ముఖ్యంగా కుప్పం నియోజకవర్గంలో ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీరు, సోలార్ ప్యానల్స్ ఏర్పాటు సహా అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ఇక్కడ నీటి సమస్య తీర్చేందుకు వీలైనంత త్వరగా హంద్రీనీవా పూర్తిచేసి అందరికీ నీరు అందిస్తారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో ఏం చేసిందో ప్రజలు, పారిశ్రామివేత్తలకు తెలుసు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గంజాయిపై ఉక్కుపాదం మోపారని భువనేశ్వరి స్పష్టం చేశారు.

## డ్వాక్రాతో మహిళల జీవితాల్లో వెలుగులు

ఇక్కడికి వచ్చిన మహిళలందరికీ ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు. మహిళలు ఒకసారి చెబితే చాలు చక్కగా వింటారు. మహిళల్లో నాయకత్వ లక్షణాలు ఉండబట్టే కుటుంబాన్ని తీర్చిదిద్దుతున్నారు. మహిళల కోసం సీఎం చంద్రబాబు అనేక పథకాలు అమలు చేశారు. మహిళలు అన్ని రంగాల్లో మగవారిని మించి విజయాలు సాధించాలని చంద్రబాబు కోరుకుంటూ ఉంటారు. మహిళలు డబ్బు కోసం ఇబ్బంది పడకూడదని, వారు ఆర్థికంగా బలంగా ఉండాలనే ఉద్దేశంతోనే డ్వాక్రా సంఘాలు స్థాపించారు. ఒకప్పుడు వంద, రెండు వందల కోసం ఇతరులపై ఆధారపడిన స్త్రీలు నేడు బ్యాంకు లావాదేవీలు స్వయంగా చూసుకునే స్థాయికి చేరారంటే అది చంద్రబాబు తీసుకొచ్చిన డ్వాక్రాతోనే సాధ్యమైంది. మగవాళ్లతో సమానంగా ఉద్యోగాలు చేస్తూనే మహిళలు ఇంటి బాధ్యతలు విజయవంతంగా నిర్వర్తిస్తున్నారు. పిల్లల చదువులు చూసుకుంటున్నారు. వ్యాపారంలోకి రాకముందు నేను ఇంటి నుంచి బయటకు రావాలంటేనే సిగ్గుపడేదాన్ని. నేను ఏమైనా చేయగలను అనే ధైర్యం బిజినెస్ లోకి అడుగుపెట్టాకే వచ్చింది. మీ గౌరవం కోసం మీరు పనిచేయండి. మహిళలు తమ సంపాదనను ముందుగా వారి అవసరాలకు వినియోగించుకోవాలని నారా భువనేశ్వరి సూచించారు.







# మహిళలకు అవకాశాలు ఇస్తే అద్భుతాలే

- నారా భువనేశ్వరి ఉద్ఘాటన
- మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదు
- వారు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి
- వారి ఆర్థిక స్వావలంబన కోసమే సీఎం చంద్రబాబు డ్వాక్రా తెచ్చారు
- కుప్పంలో ఎలీప్ ఆధ్వర్యంలో మహిళలకు శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించిన భువనేశ్వరి






కుప్పం (చైతన్యరథం): మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, మహిళలకు అవకాశాలు ఇవ్వాలేకానీ అద్భుతాలు సృష్టిస్తారని సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. మహిళలు వారి కాళ్లపై వారు నిలబడి ఆర్థికంగా బలోపేతం కావడం కోసమే సీఎం చంద్రబాబు గతంలో డ్వాక్రా సంఘాలు స్థాపించారని, మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని చెప్పారు.

చిత్తూరు జిల్లా కుప్పంలో ఎలీప్ ఆధ్వర్యంలో మహిళలకు 6 రోజులపాటు నిర్వహించే శిక్షణా తరగతులను నారా భువనేశ్వరి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి మాట్లాడారు.

## ఎలీప్ నా మనసు దోచుకుంది

మహిళల్లో ఉన్న ప్రతిభను వెలికితీసి, వారికి సరైన శిక్షణ అందించడం ద్వారా పారిశ్రామికవేత్తలుగా తయారుచేయడంలో ఎలీప్ చేస్తున్న కృషి నా మనసును దోచుకుంది. రమాదేవి ఆమె టీం సభ్యులందరూ ఎలీప్ ద్వారా అనేకమంది మహిళలను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దారు. అందుకోసం వారు హైదరాబాద్ లో ఇన్నాళ్లు చేసిన కృషి అమోఘం. అందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని భువనేశ్వరి అన్నారు.

## మహిళలు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలి

చంద్రబాబు హైదరాబాద్‌లో ఎలీప్ ఏర్పాటు చేశారు. ఎలీప్ నా కళ్ల ముందు పుట్టి ఎదిగింది. మహిళా పారిశ్రామిక వేత్తల కోసం కుప్పంలోనూ ఎలీప్ ఏర్పాటు కాబోతోంది. ఎలీప్ ఏర్పాటు విషయంపై ఐఏఎస్ అధికారి వికాస్‌తో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నాను. దీని ద్వారా మహిళలు పారిశ్రామికవేత్తలుగా తయారై మరో పదిమందికి ఉద్యోగాలు కల్పించే స్థాయికి చేరుకుంటారు. స్త్రీలు శక్తిమంతులు.

మగవారిని మించి పనిచేయగలరు. నేను ఇది చేయలేను అనే భయం లేకుండా ముందడుగు వేయాలి. అప్పుడే అద్భుతాలు సాధించగలరు. సాధారణ గృహిణిగా ఉన్న నాకు చంద్రబాబు హెరిటేజ్ సంస్థ బాధ్యతలు అప్పగించారు. అన్నీ స్వయంగా నేర్చుకున్నాను. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా మేము కూడా మహిళల ఆర్థిక స్వావలంబనకు పాటుబడుతున్నాం. వారి స్వయం ఉపాధికి చేయూత అందిస్తున్నాము. కుప్పం పరిధిలో పెద్ద పరిశ్రమలతో పాటు చిన్న తరహా పరిశ్రమలు కూడా రాబోతున్నాయి. వాటిలో పని చేయడం ద్వారా మహిళలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని నారా భువనేశ్వరి అన్నారు.








# పల్లెపల్లెలో 'నిఘా' నేత్రాలు

- హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి
- ప్రతి గ్రామంలోనూ సీసీ కెమెరాల ఏర్పాటు
- టెక్నాలజీ సాయంతో నేరాలకు అడ్డుకట్ట
- జగ్గయ్యపేటలో సీసీ కెమెరాలను ప్రారంభించిన హోంమంత్రి



జగ్గయ్యపేట (చైతన్యరథం): అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి ఆటలు ఇకమీదట సాగనివ్వబోమని, టెక్నాలజీ ద్వారా వారికి అడ్డుకట్ట వేస్తామని హోం మంత్రి వంగపూడి అనిత స్పష్టం చేశారు. విజయనగరంలో ఇటీవల డ్రోన్లు ఎగరేసి పేకాటరాయుళ్లను పట్టుకున్నామని వెల్లడించారు. ఇన్విజిబుల్ పోలిసింగ్‌కు ఈ ఘటన నిదర్శనంగా హోంమంత్రి పేర్కొన్నారు. ఎన్టీఆర్‌జిల్లా జగ్గయ్యపేటలో సీసీ కెమెరాల ఏర్పాటు పైలట్ ప్రాజెక్ట్‌ను హోం మంత్రి అనిత గురువారం ప్రారంభించారు. కొత్తగా 509 సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణలో జగ్గయ్యపేట సర్కిల్ నమూనాగా నిలుస్తుందన్నారు. త్వరలోనే తన సొంత నియోజకవర్గమైన పాయకరావుపేటలోనూ ఈ ప్రాజెక్టును అమలు చేస్తామని హోంమంత్రి తెలిపారు. ఈ విషయంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య చొరవను హోం మంత్రి అభినందించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేస్తోన్న సీపీ రాజశేఖర్ బాబు నేతృత్వంలోని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని మంత్రి ప్రశంసించారు. జగ్గయ్యపేటలోని 71 గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన దాతలకు ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రజలకు రక్షణ కల్పిస్తామని మంత్రి చెప్పారు.

## ప్రతి ఇంటికి సీసీ కెమెరా అనివార్యం

గత వైసీపీ ప్రభుత్వంలో పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేశారని హోంమంత్రి అనిత విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి సీసీ కెమెరాలు, డ్రోన్‌లతో నేరస్థులు ఎక్కడికక్కడ చెల్లాచెదురవుతున్నారన్నారు. కొన్ని రోజుల కిందటే ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో 1000 సీసీ కెమెరాలు, 28 డ్రోన్‌లు ఏర్పాటు చేశామన్నారు. టీవీ, ఫ్రిడ్జి, ఏసీలతో పాటు ప్రతి ఇంట్లో సీసీ కెమెరా కూడా కచ్చితంగా ఉండాలన్నారు. మద్యం, డ్రగ్స్, గంజాయి, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామని తెలిపారు. శక్తి యాప్, శక్తి టీంలు మహిళలను రక్షిస్తాయన్నారు. పోక్సో యాక్ట్‌తో పాటు తప్పు చేస్తే శిక్షపడే చట్టాలకు ప్రచారం కల్పిస్తామన్నారు. నేర నియంత్రణలో ప్రతి పౌరుడు బాధ్యత వహించాలని మంత్రి అనిత పిలుపు ఇచ్చారు.

## స్టాటిస్టిక్స్ ఆఫ్ షేమ్' పుస్తకావిష్కరణ

హెల్మెట్ లేదని పోలీసులు పట్టుకుంటే నేరుగా ఎమ్మెల్యేలకు ఫోన్ చేసే పరిస్థితి వాహనదారులకు మంచిది కాదని హోంమంత్రి హితవు పలికారు. ఫోన్‌కి స్క్రీన్ గార్డు వేయిస్తారు..విలువైన ప్రాణాన్ని రక్షించే హెల్మెట్ పెట్టుకోరా అంటూ ఆమె సూటిగా ప్రశ్నించారు. హెల్మెట్ వాడని వారిపై జరిమానాలు కేంద్ర ప్రభుత్వం నిర్ణయమన్నారు. హెల్మెట్ వినియోగిస్తే జరిమానా కట్టనవసరం లేదు. ప్రమాదం బారిన పడాల్సిన అవకాశం ఉండదన్నారు. హెల్మెట్ వినియోగం మన ప్రాణాల్ని రక్షించడానికేనని యువత అర్థం చేసుకోవాలన్నారు. పోక్సో చట్టానికి సంబంధించిన 'స్టాటిస్టిక్స్ ఆఫ్ షేమ్' పుస్తకాన్ని హోంమంత్రి ఆవిష్కరించారు. పుస్తకం కోసం కృషి చేసిన పోలీసు ఉన్నతాధికారులకు హోంమంత్రి ప్రశంసా పత్రాలను అందజేశారు. పోక్సో కేసుల్లో బాధితులు, నిందితులంతా నిరక్షరాస్యులే ఉన్నారన్నారు.

ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, డీసీపీలు గౌతమి, సరిత, ఉదయరాణి, సురక్ష కమిటీ కన్వీనర్ నర్సయ్య, ఇతర పోలీస్ ఉన్నతాధికారులు, జగ్గయ్యపేట ప్రజలు పాల్గొన్నారు.

చైతన్యరథం

# 2047 నాటికి మురికివాడల రహిత రాష్ట్రంగా ఏపీ



- విజన్-2047 పదిసూత్రాల అమలుతో అన్ని రంగాల్లో ముందజ ఖాయం
- సీఎం చంద్రబాబు విజన్‌కు అనుగుణంగా ప్రణాళికలు
- అర్బన్ డెవలప్‌మెంట్‌కు కేంద్ర బడ్జెట్‌లో నిధుల కేటాయింపు హర్షణీయం
- వర్క్‌షాప్‌లో పురపాలక, పట్టణాభివృద్ధిశాఖల మంత్రి నారాయణ

విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రాన్ని 2047 నాటికి మురికివాడల రహితంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. స్వర్ణాంధ్ర- 2047పై ఒక రోజు వర్క్‌షాపును విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ కళాశాలలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ విజన్ 2047లో పది సూత్రాల అమలుతో మన రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో మొదటి స్థానంలో నిలపాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. 2047 నాటికి దేశవందేళ్ల స్వాతంత్ర్య వేడుకలు జరుపుకుంటుందని, ఆ సమయానికి మన రాష్ట్రాన్ని సమగ్రమైన, సమతుల్య మైన అభివృద్ధికి నమూనాగా రూపొందిస్తామన్నారు. వికసిత్ భారత్ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని సీఎం చంద్రబాబు విజన్ -2047ను రూపొందించారని పేర్కొన్నారు. విజన్ -2047లో కీలక అంశంగా అమరావతి కూడా ఉందన్నారు. అమరావతిని కేవలం మౌలిక వసతుల ప్రాజెక్ట్‌గా మాత్రమే కాకుండా నాణ్యమైన జీవన ప్రమాణాలు కలిగి ఉండేలా డిజైన్ చేశామని చెప్పారు. పట్టణాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అందించే నిధులతో రాష్ట్రంలో పట్టణాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. పట్టణాల అభివృద్ధికి ప్లానర్లు, ఆర్కిటెక్ట్‌లు తమ వంతు సహకారం అందించాలని కోరారు.

20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ వ్యూహాత్మక పెట్టుబడులు, సహకారం ద్వారా స్థిరమైన పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల వృద్ధి, సాధ్యపడుతుందన్నారు. దేశంలో ఏపీని ప్రముఖ రాష్ట్రంగా తీర్చిదిద్దటానికి ఒక రోడ్ మ్యాప్‌ను రూపొందిస్తున్నామన్నారు. ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి పనికి ఒక ప్రణాళిక అవసరమని, ఒక్క రోజులో అద్భుతాలు జరగవన్నారు. మన రాష్ట్రాన్ని దేశంలోనే ప్రత్యేకంగా తీర్చిదిద్దటానికి పక్కా ప్రణాళిక అవసరమని, ఆ దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. నిత్యకృషి ఉత్తమ ఫలితాలను ఇస్తుందని తెలిపారు. మన దేశంలో ప్రణాళికాబద్ధంగా నిర్మించిన నగరాలు లేవన్నారు. ఇప్పటికీ వరదల సమయంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటున్నామని, కాని అమరావతిని ఒక చక్కటి ప్లాన్డ్ సిటీగా రూపొందిస్తున్నామన్నారు. క్లీన్, గ్రీన్ సిటీగా అమరావతి నిలవనుందన్నారు.

అనంతరం నీతి అయోగ్, ఆర్థిక సలహా విభాగాలకు చెందిన నిపుణులు.. ప్రజా విధానం, పట్టణ పాలన, పట్టణ ప్రణాళిక, తదితర అంశాలపై తమ విలువైన సూచనలు, సలహాలను అందించారు. కార్యక్రమంలో టీసీపీవో చీఫ్ ప్లానర్ ఎన్. ధీరేన్, డాక్టర్ అమోఘ్ కుమార్ గుప్తా, డాక్టర్ రమేష్ శ్రీకొండ, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్ విద్యార్థి దుర్మరణం బాధాకరం

- రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత విచారం
- వార్డెన్ సస్పెన్షన్‌కు ఆదేశం



అమరావతి (చైతన్యరథం): గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు బీసీ హాస్టల్ విద్యార్థి కిశోర్ చెరువులో పడి దుర్మరణం పాలవ్వడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విద్యార్థి మృతి విచారకరమని ఆవేదన వ్యక్తంచేస్తు, విద్యార్థులపై పర్యవేక్షణ లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన హాస్టల్ వార్డెన్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గంగలకుంట గ్రామానికి చెందిన బి.కిశోర్ గుంటూరుకు చెందిన వట్టిచెరుకూరు బీసీ హాస్టల్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్నాడన్నారు. ప్రమాదవశాత్తు గురువారం ఉదయం చెరువులో పడి కిశోర్ దుర్మరణం పాలవ్వడం బాధాకరమన్నారు. దుర్ఘటన జరిగిన వెంటనే మృతుడి తల్లిదండ్రులకు సమాచారమందించామన్నారు. హాస్టల్ విద్యార్థుల కదలికలపై దృష్టి పెట్టకుండా నిర్లక్ష్యం వహించిన వార్డెన్ శారదా రాణిని సస్పెండ్ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. చేతికందికొచ్చిన కొడుకు మృతి చెందడం బాధాకరమని, మృతుడి తల్లిదండ్రుల కడుపుకోత వర్ణానీతమని ఆవేదన వ్యక్తంచేశారు. విద్యార్థి తల్లిదండ్రులకు మంత్రి సవిత తన ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. దుర్ఘటనకు గల కారణాలపై విచారణకు ఆదేశించామన్నారు.

**కంటికి రెప్పలా కాపాడుకోండి...**

హాస్టల్ విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకోవాలని వార్డెన్లకు, ఇతర సిబ్బందికి మంత్రి సవిత స్పష్టం చేశారు. ప్రభుత్వంపైనా, అధికారులపైనా నమ్మకంతో తమ పిల్లలను హాస్టళ్లలో చేర్పుతున్నారన్నారు. తల్లిదండ్రులు కంటనీరు పెట్టకుండా, గర్వపడేలా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత హాస్టల్ సిబ్బందిపై ఉందన్నారు. వట్టిచెరుకూరు వంటి ఘటనలు చోటుచేసుకోడం క్షమించరాని నేరమన్నారు. మరోసారి ఇటువంటి ఘటనలు పునరావృతం కానివ్వొద్దని స్పష్టంచేశారు. హాస్టల్ నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆ ప్రకటనలో మంత్రి సవిత స్పష్టంచేశారు.

## వంశీ బెయిల్ పిటిషన్ కొట్టివేత



విజయవాడ (చైతన్యరథం): వైసీపీ నాయకుడు, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి సెషన్స్ కోర్టు బిగ్ షాక్ ఇచ్చింది. వంశీ బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో బెయిల్ కోరుతూ విజయవాడ 12 అదనపు డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టులో వంశీ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను పరిశీలించిన న్యాయస్థానం.. దానిని డిస్మిస్ చేస్తున్నట్లు ప్రకటించింది. గన్నవరంలో టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వల్లభనేని వంశీ ఏ 71గా ఉన్నారు. ఇక సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులోనూ వంశీ ముద్దాయిగా ఉన్నారు. ఈ కేసుల్లో వంశీ ప్రస్తుత& రిమాండ్ ఖైదీగా ఉన్నారు. బెయిల్ కోరుతూ కోర్టులను ఆశ్రయిస్తున్నప్పటికీ.. ప్రతిసారి ఎదురుదెబ్బే తగులుతుంది.

## మే 1 నాటికి నాటుసారా రహిత జిల్లాగా కృష్ణా

- మంత్రి కొల్లు రవీంద్ర ఉద్ఘాటన
- నవోదయం 2.0 వాల్‌పోస్టర్లు ఆవిష్కరణ
- జెండా ఊపి ప్రచార రథం ప్రారంభించిన మంత్రి




మచిలీపట్నం (చైతన్యరథం): వచ్చే మే 1వ తేదీ నాటికి కృష్ణాజిల్లాను నాటుసారా రహిత జిల్లాగా తీర్చిదిద్దుతామని గనులు, భూగర్భ వనరులు, ఎక్సయిజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మచిలీపట్నంలోని కృష్ణా జిల్లా కలెక్టరేట్‌లో గురువారం ఏర్పాటు చేసిన నవోదయం కార్యక్రమంలో మంత్రి రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని సారా రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా 2016లో తొలిసారి నవోదయం కార్యక్రమం ప్రారంభించామన్నారు. అప్పటి 13జిల్లాల రాష్ట్రంలో 11 జిల్లాలను సారా రహితంగా చేశాం. అయితే గత పాలకులు ఐదేళ్ల సారా ఏరులై పారేలా చేశారు. రాష్ట్రంలో నాణ్యమైన మద్యం అందుబాటులో లేకపోవడం, పొరుగు రాష్ట్రాల నుండి ఎక్కువగా మద్యం అక్రమంగా దిగుమతి కావడం వలన భారీగా ఆదాయం కూడా కోల్పోయాం. మరో వైపు సెబ్ పేరుతో ఎక్సైజ్ వ్యవస్థను ప్రభుత్వం నాశనం చేసింది. ఫలితంగా నిఘా కొరవడింది. రాష్ట్రంలో జరిగిన మద్యం కుంభకోణం ఢిల్లీ లిక్కర్ స్కాం కన్నా పెద్దదని మొన్నటి వరకు వైసీపీలో ఉన్న వారే బయట పెట్టారు. కిళ్ళీ షాపుల్లో కూడా డిజిటల్ చెల్లింపులు ఉన్న సమయంలో మన రాష్ట్రంలో కేవలం నగదు అమ్మకాలు మాత్రమే జరిపి భారీ దోపిడీకి పాల్పడ్డారు. నాణ్యమైన బ్రాండ్లు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు సారాకు అలవాటు పడ్డారు. కల్తీ సారా కారణంగా జంగారెడ్డి గూడెంలో 42మంది ప్రాణాలు వదిలారు. నాటు సారా తయారీలో యూరియా, బ్యాటరీ పౌడర్ లాంటివి కలుపుతున్నారు. ఇవి తాగితే ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపిస్తాయి. ఈ దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడం ద్వారా మాత్రమే ప్రజల ప్రాణాలు కాపాడగలం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎక్సైజ్ వ్యవస్థను ప్రక్షాళన చేసింది. నెల రోజుల్లో నాటు సారా రహిత జిల్లాగా కృష్ణా జిల్లాను మార్చి చూపిద్దాం. సారా అమ్మకాలపై దాడులు చేయడంతో పాటుగా, వ్యాపారులకు పునరావాసం కల్పిద్దాం. పేదలకు అవసరమైన స్వయం ఉపాధి కల్పించి నాటు సారా లేకుండా చేద్దాం. డీ అడిక్షన్ కేంద్రాల ఏర్పాటు ద్వారా బాధితులకు భరోసా కల్పిద్దామని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. అనంతరం నవోదయం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలు, వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ, అధికారులతో కలిసి మంత్రి రవీంద్ర ఆవిష్కరించారు. నవోదయం 2.0 కార్యక్రమం ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు.

## పరిశుభ్ర పల్లెసీమలే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- మంత్రి డోలా ఉద్ఘాటన
- స్వచ్ఛాంధ్ర కార్యక్రమం గ్రామ పంచాయితీలకు ట్రాక్టర్లు పంపిణీ చేసిన మంత్రి




కొండపి (చైతన్యరథం): పల్లె సీమలు పరిశుభ్రంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కింద గ్రామ పంచాయితీలకు ట్రాక్టర్లను పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గంలోని 6 మండలాల పరిధిలోని 18 గ్రామ పంచాయతీలకు మంజూరు చేసిన ట్రాక్టర్లను గురువారం కొండపి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ప్రారంభించి సంబంధిత గ్రామ పంచాయతీలకు మంత్రి డోలా అందచేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పల్లె సీమలు పరిశుభ్రంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. అందులో భాగంగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కింద 2 వేల జనాభా కలిగిన గ్రామ పంచాయితీలకు ట్రాక్టర్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా తొలి విడతలో రాష్ట్రంలో 55.44 కోట్ల రూపాయలతో 903 ట్రాక్టర్లను కొనుగోలు చేసినట్లు మంత్రి తెలిపారు. ఇందులో ప్రకాశం జిల్లాకు 120 ట్రాక్టర్లను రూ.7,36,80,000తో కేటాయించగా, కొండపి నియోజక వర్గానికి రూ.1.10 కోట్ల రూపాయలతో 18 ట్రాక్టర్లను కొనుగోలు చేసి నియోజక వర్గ పరిధిలోని ఆరు మండలాలలోని 18 గ్రామ పంచాయతీలకు కేటాయించామన్నారు. వైసీపీ ప్రభుత్వం ఇలాంటి మంచి పనులు ఎందుకు చేయలేదని మంత్రి డోలా ప్రశ్నించారు.

ప్రభుత్వ నిధుల్ని దుర్వినియోగం చేయడం తప్ప ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెలా 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. పెద్ద పంచాయతీలకు డ్రెయిన్ క్లీనర్లను కూడా మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. పేదరికం లేని సమాజాన్ని తీసుకురావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఉగాది నాడు పీ 4 కార్యక్రమాన్ని ప్రారంభిచనున్నట్లు మంత్రి డోలా తెలిపారు.

# ఆర్టీసీని అభివృద్ధి పథంలో నడిపించుకోవాలి



- ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపు
- మచిలీపట్నం డిపోలో డిస్పెన్సరీ భవనం
- ఒంగోలుకు బస్సు సర్వీసుల ప్రారంభం

మచిలీపట్నం(చైతన్యరథం): ఎంతో గొప్ప చరిత్ర కలిగిన ఆర్టీసీని కాపాడుకుం టూ, అభివృద్ధి పథంలో నడిపించుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఆర్టీసీ డిపోలో జిల్లా డిస్పెన్సరీ నూతన భవనాన్ని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావుతో కలిసి మంత్రి గురువారం ప్రారంభించారు. అనంతరం డిస్పె న్సరీలో ఏర్పాటు చేసిన సదుపాయాలను అధికారులతో కలిసి పరిశీలించారు. మచిలీ పట్నం నుంచి రేపల్లె, బాపట్ల, చీరాల మీదుగా ఒంగోలు బస్సు సర్వీసులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టీసీ సిబ్బంది కోసం నూతన డిస్పెన్స రీ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఆర్టీసీ చైర్మన్‌గా తొలి అధికారిక సమావేశంలోనే ఇలాంటి గొప్ప కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని కొనియాడా రు. ప్రైవేటు ట్రావెల్స్ రవాణా రంగాన్ని చాలెంజ్‌గా మార్చిన నేపథ్యంలో ఆర్టీసీ కూడా అదేస్థాయిలో ముందుకు నడిపి ఆదాయాన్ని పెంచాలని సూచించారు. ఇప్పటికే కార్గోను ప్రారంభించడం ద్వారా ఆదాయం పెరిగిందని తెలిపారు. ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెట్టే ఆలోచనలో ప్రభుత్వం ఉందని, విద్యుత్ వాహనాల వినియోగం పెంచడం ద్వారా ఖర్చులు తగ్గించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రభుత్వానికి భారం అయినప్పటికీ అమలు చేసి చూపిస్తామని తెలిపా రు. ఆర్టీసీ కార్మికుల కోసం డిస్పెన్సరీ ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఉద్యోగులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని కోరుతున్నా. అవసరమైతే స్వేచ్ఛ ట్రస్ట్ ద్వారా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తానని తెలిపారు. కార్మికులకు అండగా కూటమి ప్రభుత్వం ఉం టుందని, ఎలాంటి సమస్య ఉన్నా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కోరారు.

# యాదవుల సంక్షేమం టీడీపీతోనే సాధ్యం

- తనను నియమించిన చంద్రబాబుకు కృతజ్ఞతలు
- ఏప్రిల్ 2న ప్రమాణాన్ని విజయవంతం చేయాలి
- కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్



మంగళగిరి (చైతన్యరథం): రాష్ట్రంలో టీడీపీ ఒక్కటే యాదవుల సంక్షేమం, అభ్యున్నతికి కృషి చేస్తుందని యాదవ కార్పొరేషన్ చైర్మన్ జీ.నరసింహయాదవ్ తెలిపారు. అందుకే ఏ ఎన్నికలు వచ్చినా యాదవులంతా టీడీపీకి అండగా ఉండాలని కోరారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కార్పొ రేషన్ చైర్మన్‌తో పాటు డైరెక్టర్లు మాట్లాడారు. నరసింహయాదవ్ మాట్లాడుతూ పార్టీ పదవులతో పాటు ఏ రంగంలో చూసినా యాదవులకు, బీసీలకు పెద్దపీట వేసింది ఎన్టీ ఆర్, చంద్రబాబులేనని పేర్కొన్నారు.

టీడీపీకి మరో పేరు ఏదైనా ఉందంటే అది బీసీ, యాదవుల పార్టీ అని చెప్పుకునేలా ఉండాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ పార్టీ ఒక్కటే యాదవుల సంక్షేమం, వారి అభ్యున్నతికి కృషి చేస్తుందని.. అందుకే ఏ ఎన్నికలు వచ్చినా యాదవులంతా ఒక్కటై టీడీపీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. యాదవ కార్పొ రేషన్ చైర్మన్‌గా నియమించిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఇచ్చిన అవ కాశాన్ని యాదవుల సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఏప్రిల్ 2న విజయ వాడ నడిబొడ్డున ఉన్న తుమ్మలపల్లి కళాక్షేత్రంలో తన ప్రమాణ స్వీకారం జరుగుతుం దని, యాదవ ప్రముఖులు, మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరుకానున్నారని చెప్పారు. యాద వ సోదరులు, బీసీలందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. గత పాలనలో అవినీతికి అడ్డే లేదు.. ఉత్తుత్తి చైర్మన్‌లను పెట్టుకుని ఉత్తుత్తి కార్పొరేషన్‌లతో ప్రజలను మభ్యపెట్టి దోచుకున్నారని ధ్వజమెత్తారు. కానీ నేడు బడ్జెట్‌లో కుల సంఘాలకు కార్పొరే షన్‌ల ద్వారా నిధులు కేటాయిస్తున్నారని గుర్తుచేశారు. రాష్ట్రంలోని యాదవుల సమస్యల పై మంత్రి నారా లోకేష్ దృష్టి సారించారని, యాదవుల సమస్యల పరిష్కారానికి సంఘ నాయకులతో మాట్లాడి సరైన నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చీఫ్ సెక్రటరీ, రాష్ట్ర పార్టీ అధ్యక్ష పదవి, తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ చైర్మన్ పదవులే కాక అనేక కొలువుల్లో యాదవులను ఉన్నత స్థానాల్లో కూర్చోబెట్టిన పార్టీ టీడీపీ అన్నారు. ఇటీవల బీద రవిచంద్రకు ఎమ్మెల్సీ కూడా ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు.

# జీవో 70తో లెదర్ పరిశ్రమకు మేలు

**- ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు**



అమరావతి(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు 6-3-2025న జీవో 70ను విడుదల చేయడం పట్ల లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ జీవో నెంబర్ ప్రకారం రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ సంస్థలు, కార్పొ రేషన్లు, మున్సిపాలిటీలు, జిల్లా పరిషత్‌లు, మండల పరిషత్‌లు, పంచాయతీలకు కావా ల్సిన లెదర్ ఉత్పత్తులను ముఖ్యంగా పాదరక్షలు, బెల్టులు, అన్ని రకాల లెదర్ సంబంధిత ఉపకరణాలను లిడ్ క్యాప్ నుండే కొనుగోలు చేయాలని ఈ జీవో సూచిస్తుంది. ప్రభు త్వం ఇచ్చిన ఈ జీవో వల్ల లెదర్ పరిశ్రమకు బాగా ఉపయోగపడుతుంది. పరిశ్రమ కార్మికులకు జీవనోపాధి మెరుగుపడుతుంది. లిడ్ క్యాప్ ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఈ జీవో ఉపకరిస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు లిడ్ క్యాప్‌ను, లెదర్ పరిశ్రమను బలోపేతం చేయడానికి ఇచ్చిన ఈ జీవోపై కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజ యానంద్, సోషల్ వెల్ఫేర్ సెక్రటరీ ఎం.ఎం.నాయక్, లిడ్ క్యాప్ ఎండీ ప్రసన్న వెంకటేశ్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. లిడ్ క్యాప్‌కు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సంస్థ పురోగ తికి నిరంతరం పనిచేస్తామని చైర్మన్ తెలిపారు.

# పీ 4 ప్రారంభానికి పటిష్ట ఏర్పాట్లు

- జిల్లాల నుంచి కలెక్టర్లు, ఎస్పీలు పర్యవేక్షించాలి
- రొటీన్‌గా కాదు ప్రత్యేక కార్యక్రమంగా చూడాలి
- 11,500 మంది హాజరయ్యేలా బస్సులు
- ప్రతి జిల్లాకు నోడల్ అధికారి, లైజన్ అధికారి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశం

అమరావతి(చైతన్యరథం): ఉగాది రోజున ఈనెల 30న ఆదివారం మధ్యాహ్నం సచివాలయం ప్రాంగణంలో పీ-4 విధానాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రస్థాయిలో లాంచనంగా ప్రారంభించనున్నారని, అందుకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. గురువారం సచివాలయం నుంచి ఆయన జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు. పీ 4 (ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజలు, భాగస్వామ్యం)తో సమాజం లోని పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని తెలిపా రు. ఉన్నత స్థితిలో ఉన్న 10 శాతం మంది అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలను దత్తత తీసుకుని వారికి అండగా నిలిచి పేదరికం నుంచి పైకి తీసుకురావాలనే ఆశయంతో పీ 4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే ఈ పీ4 విధానంపై ప్రభుత్వం ప్రజల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించడం జరుగు తుందన్నారు. 30న సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు ఈ కార్య క్రమం జరగనుందన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చే వారిని ఆదివారం మధ్యాహ్నం 3 గంటల లోపు వేదిక వద్దకు తీసుకువచ్చేలా కలెక్టర్లు తగిన తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి అమరావతి ప్రధాన వేదిక వద్ద ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమం కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి స్వయం సహాయక సంఘాలు, విద్యార్థులు, రైతులు, ఉపాధి కూలీలను



ఆహ్వానించి ప్రత్యేక బస్సుల ద్వారా వారిని అమరావతి పీ4 ప్రారం భోత్సవ వేదిక వద్దకు తీసుకురావాల్సి ఉంటుందని చెప్పారు. సుమారు 11,500 మంది..వారిలో సుమారు 3 వేల మంది మహిళలు ఉండేలా చూడాలని తెలిపారు. అమరావతి సమీప జిల్లాలైన ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల నుంచి సుమా రు 7 వేల మంది, పల్నాడు, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల నుంచి కనీసం 500 మంది చొప్పున పాల్గొనేలా చూడాలని సూచించారు. మిగిలిన జిల్లాల నుంచి 300 మంది చొప్పున, దూరప్రాంత జిల్లాలైన మన్యం, అల్లూరి సీతారామరాజు, చిత్తూరు, అన్నమయ్య, కర్నూల్, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల నుంచి 50 మంది వంతున తీసుకురావాలని చెప్పారు. ఇందుకు అవసరమైన ఆర్టీసు బస్సులను ఆయా జిల్లాల నుం చి అందుబాటులో ఉంచడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమానికి తీసుకు వచ్చే వారిని సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చేందుకు వీలుగా ట్రాఫిక్, భద్రత తదితర అంశాలపై కలెక్టర్లు, ఎస్పీలు తగిన ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. ప్రజలను తరలించే ప్రక్రియను రాష్ట్రస్థాయి నుంచి ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ఐజీ హరినారాయణ, మరో ముగ్గురు ఉన్నతాధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. ప్రతి జిల్లాకు ఒక నోడల్ అధికారిని, ప్రతి బస్సుకు ఒక లైజన్ అధికారిని నియమించాలని సూచించారు. రొటీన్ విధానంలో కాకుండా ఒక ప్రత్యేక ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ఆయా వర్గాల ప్రజలను తీసుకురావాలని, ఉగాది పర్వదినాన్ని కోల్పోతున్నామనే భావన వారిలో కలగకుండా తగిన వసతులు కల్పించాలని స్పష్టం చేశారు. అమరావతికి సమీప జిల్లాల నుంచి తరలించే వారిని అదేరోజు ఉదయం బయలుదేరే విధంగా చూసుకుని వారికి అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజన ఏర్పాట్లు, దూరప్రాంత జిల్లాలకు చెందిన వారు ఒకరోజు ముందే బయలుదేరాల్సి ఉన్నందున రెండురోజులకు తగిన వసతి ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్టాంప్స్, రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ హరినారాయణ, ప్రణాళికా శాఖ సంయుక్త కార్యదర్శి అనంతశంకర్ పాల్గొనగా వర్చువల్‌గా ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్‌కుమార్, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, సీఎం కార్యదర్శి ప్రద్యుమ్న, అన్ని జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాలా చట్టం రద్దుపై త్వరలోనే విధివిధానాలు

- నారెడ్కో ప్రతినిధులతో మంత్రి అనగాని సత్యప్రసాద్
- మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ప్రతినిధులు



అమరావతి (చైతన్యరథం): నాలా చట్టం రద్దుపై త్వరలోనే విధివిధానాలను విడుదల చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. అభివృద్ధికి ఆటంకంగా ఉన్న నాలా చట్టాన్ని రద్దు చేయాలని సీఎం చంద్రబాబు.. కలెక్టర్ల సదస్సులో ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రియాల్టీ సంస్థ అయిన నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (నారెడ్కో) ప్రతినిధులు గురువారం అమరావతిలోని సచివాలయంలో మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. నాలా చట్టం రద్దు వెనుక మంత్రి అనగాని సత్యప్రసాద్ కృషి ఎంతో ఉందని వారు చెప్పారు. మంత్రి సత్యప్రసాద్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించారు.

ఈ సందర్భంగా వారితో మంత్రి అనగాని మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడూ డైనమిక్ నిర్ణయాలు తీసుకుంటారని, నాలా చట్టం రద్దు నిర్ణయం కూడా అందులో భాగమేనని చెప్పారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్‌లో భాగంగా ఈ సమస్య తన దృష్టికి వచ్చిన వెంటనే సీఎం వద్దకు తీసుకెళ్లి త్వరగా నిర్ణయం తీసుకోగలిగామని చెప్పారు. నాలా చట్టం రద్దుపై విధివిధానాలు కూడా అతి త్వరలోనే వస్తాయని చెప్పారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్, పారిశ్రామిక రంగాల ప్రగతికి నాలా చట్టం రద్దు ఎంతో దోహదపడుతుందని మంత్రి అనగాని అన్నారు. నాలా రద్దు చేయాలన్న నిర్ణయం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోందని నారెడ్కో ప్రతినిధులు తెలిపారు. నాలా అనుమతులు తెచ్చుకునేందుకు ఏడాది పాటు సమయం పట్టడంతోపాటు ఫీజులు కూడా అధికంగా ఉంటున్నాయని చెప్పారు. నాలా రద్దుకు ప్రత్యేక కృషి చేసిన మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి అనగానిని కలిసిన వారిలో నారెడ్కో సంస్థ ప్రతినిధులు గద్దె చక్రధర్, కిరణ్ పరుచూరి, దుర్గాప్రసాద్, సీతారామయ్య, జగన్, నాగవంశీ, పాపారావు ఉన్నారు.

# సూర్యలంక బీచ్‌కు మహర్దశ




- స్వదేశీ దర్శన్ స్కీమ్ 2.0 కింద నిధులు
- రూ.97.52 కోట్ల విడుదలకు కేంద్రం ఆమోదం
- బీచ్ రూపురేఖలు మారుస్తామన్న మంత్రి దుర్గేష్
- అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో సౌకర్యాలు
- నిధులు మంజూరు చేసిన కేంద్రానికి కృతజ్ఞతలు

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలోని బాపట్ల జిల్లాలో ఉన్న సూర్యలంక బీచ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం స్వదేశీ దర్శన్ స్కీమ్ 2.0 కింద రూ.97.52 కోట్ల నిధుల విడుదలకు ఆమోదం లభించిందని మంత్రి కందుల దుర్గేష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. త్వరలోనే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో సూర్యలంక బీచ్ రూపు రేఖ లు మారుస్తామని స్పష్టం చేశారు. త్వరలోనే సూర్యలంక ప్రాజెక్టు పట్టాలెక్కనుందని, సరికొత్త హంగులతో పర్యాటకులకు దర్శనమివ్వబోతుందని వెల్లడించారు. ప్రధానంగా సూర్యలంక బీచ్‌లో మౌలిక వసతుల కల్పన, బీచ్‌ను పరిశుభ్రంగా ఉంచే అంశంపై దృష్టిసారించి అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించే విధంగా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని వివరించారు. నిధుల వినియోగం విషయానికి వస్తే రూ.15.43 కోట్ల తో సూర్యలంక బీచ్‌లో పర్యాటకులకు ఆహ్లాదకరమైన అనుభూతి కల్పన, రూ.4.37 కోట్లతో షాపింగ్ స్ట్రీట్ అభివృద్ధి, రూ.7.76 కోట్లతో స్థిరమైన పర్యాటకాభివృద్ధి, పర్యా టకుల వాహనాలకు పార్కింగ్ సౌకర్యం, రూ.11.69 కోట్లతో కెనాల్ ఎక్స్‌పీరియన్స్ డెవలప్‌మెంట్, రూ.19.36 కోట్లతో సూర్యలంక ఎక్స్‌పీరియన్స్ జోన్, రూ.18 కోట్లతో ఇతర మౌలిక వసతులు కల్పించనున్నట్లు చెప్పారు. ఆ తర్వాత బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ కోసం కృషి చేస్తామన్నారు. ఇప్పటికే సూర్యలంక బీచ్ అభివృద్ధి కోసం, పర్యాటకుల స్వర్గధామంగా తీర్చిదిద్దడానికి అవసరమైన ప్రణాళికలతో కూడిన ప్రతిపాదనలు కేంద్రా నికి పంపించిన విషయాన్ని గుర్తుచేశారు. ఇటీవల న్యూఢిల్లీ వెళ్లినప్పుడు కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కలిసి సూర్యలంక బీచ్‌కు నిధులు ఇవ్వాలని కోరగా సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం నిధుల విడుదలకు ఆమోదం తెలిపినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ శాస్కి స్కీమ్ కింద అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులకు రూ.172.34 కోట్లు విడుదల అయ్యాయి. మంత్రి చొరవతో కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా రాష్ట్ర పర్యాటక రంగానికి ఇప్పటి వరకు రూ. 269.86 కోట్లు విడుదలయ్యాయి.

# కుమార్తె హత్య కేసులో పోలీసుల నిర్లక్ష్యం

- పది నెలలైనా చర్యలు లేవని ఓ తల్లి ఆవేదన
- న్యాయం చేయాలని ప్రజావినతుల్లో గోడు
- టీడీపీ కార్యకర్తపై సీఐ తప్పుడు కేసు
- వైసీపీ నాయకులను వదిలేశాడని ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించిన పిల్లి మాణిక్యరావు, మన్నవ





మంగళగిరి(చైతన్యరథం): పల్నాడు జిల్లా వినుకొండ మండలం ఏనుపాలెంలో తన కుమార్తెపై సామూహిక అత్యాచారం చేసి చంపి కాలువలో పడేశారని.. దీనిపై పోలీసు లకు ఫిర్యాదు చేసి పది నెలలు అయినా నిందితులను పట్టుకోలేదని కాకినాడ జిల్లా జగన్నాథపురం గ్రామానికి చెందిన పి.మంగమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. త్వరగా పోలీసులు విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం జరిగిన ప్రజావినతుల్లో వినతిపత్రం అందజేసింది. లీడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ అర్జీలు స్వీకరించారు.

టీడీపీ కార్యకర్త ఇంటి మీదకు వైసీపీ నాయకులు రాడ్లు, బ్యాట్‌లతో దాడికి వస్తుండగా తాను వీడియో తీసి పోలీసులకు ఇచ్చినందుకు తననే నిందితుడిగా చేర్చి అస లు గొడవకు కారకులైన వైసీపీ నేతలను గుత్తి సీఐ వెంకట్రామిరెడ్డి నాడు వది లేశాడని అనంతపురం జిల్లా గుంతకల్ మండలం తొండపాడు గ్రామానికి చెందిన సి. సత్యనా రాయణ ఫిర్యాదు చేశాడు. సీఐపై చర్యలు తీసుకుని తన మీదపెట్టిన అక్రమ కేసును తొలగించాలని కోరారు.

2016-2017లో ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద తమ గ్రామంలో అంగన్వాడీ భవనం నిర్మించానని.. దానికి ఇప్పటికీ బిల్లు రాలేదని కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెంకు చెందిన దుర్గాప్రసాద్‌రావు తెలిపారు. దయచేసి తనకు రావాల్సిన బిల్లు వెంటనే వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

తమ గ్రామంలో వరద కాల్వను ఆక్రమించుకోవడం వల్ల వరదల సమయంలో పక్కనే ఉన్న పలు కాలనీలు ముంపునకు గురవుతున్నాయని కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం చిల్లంకి గ్రామానికి చెందిన నాగేంద్రకుమార్ తెలిపాడు. అంతేకాకుండా తమ పొలం కూడా పూర్తిగా ముంపునకు గురి అవుతుందని చెప్పారు. దయచేసి కాల్వపై ఆక్ర మణలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు.

మజ్జారి రామకృష్ణ అనే వ్యక్తి వద్ద పొలం కొనుగోలు కోసం కోటి 45 లక్షలు చెల్లించానని, ఇంట్లో తలెత్తిన సమస్యల కారణంగా మిగిలిన డబ్బులు కట్టలేకపోయామని కడప జిల్లా కడప టౌన్‌కు చెందిన పడదుర్తి రామమోహన్ ఆచారి తెలిపాడు. కట్టిన డబ్బులకు ఎంత భూమి వస్తే అంత రిజిస్ట్రేషన్ చేయమని కోరగా అంగీ కరించ కపోగా.. తిరిగి తమపైన దాడి చేసి బలవంతంగా సంతకాలు పెట్టించుకొని ఆ పొలంలో అక్రమ లేఅవుట్‌లు వేసి విక్రయించారని ఫిర్యాదు చేశాడు. దీనిపై విచారించి తమకు న్యాయం జరిగేలా చూడాలని అర్జీ ఇచ్చాడు.

తమ బిడ్డలు విదేశాల్లో చదువుల కోసం వెళ్లారని.. వారి చదువులకు విదేశీ విద్య పథకం కింద సాయాన్ని అందించి ఆదుకోవాలని తోట రమాదేవి, శ్రీనివాసరావు తది తరులు విజ్ఞప్తి చేశారు.

తనను మోసం చేసి పెళ్లి చేసుకోవడమే కాకుండా పెళ్లి అయిన పదిరోజులకే తనను పుట్టింట్లో వదిలేసి భర్త, అతని కుటుంబసభ్యులు అసలు పట్టించుకోవడం లేదని కృష్ణా జిల్లా పెనమలూరుకు చెందిన ఓ వివాహిత ఫిర్యాదు చేసింది. వారిపై చర్యలు తీసుకుని తనకు న్యాయం జరిగేలా చూడాలని వేడుకుంది.







# సభ్యత్వ కార్డులు పంపిణీ చేసిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి



సాలూరు (చైతన్యరథం): నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి, కార్యకర్తలకు మరింత ఉత్సాహాన్ని అందించేందుకు 40,000 మంది సభ్యత్వాల నమోదు విజయవంతంగా పూర్తియిన సందర్భంగా, సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు మంత్రి గుమ్మడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమం పార్టీ బలోపేతానికి కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆశిస్తున్నాను అని అన్నారు. సభ్యత్వ పెంపును మాత్రమే కాకుండా, సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తను పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనేలా ప్రోత్సహించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామని, గ్రామస్థాయి నుంచి మండల, జిల్లా స్థాయికి ప్రతి కార్యకర్త అభివృద్ధి చెందేలా పార్టీ ప్రణాళికలను అమలు చేయబోతుందన్నారు. పార్టీకి ఇంకా ఎక్కువ మంది ప్రజలను ఆకర్షించేందుకు ప్రత్యేక చైతన్య కార్యక్రమాలు చేపట్టడంతో పాటుగా... పార్టీలో చేరిన కొత్త సభ్యులకు పార్టీ విధానాలు, ప్రభుత్వ పథకాలు, ప్రజా సమస్యలపై అవగాహన కల్పించేందుకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి, స్థానిక స్థాయిలో పరిష్కారం కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజలకు చేరువ కావడం, సభ్యత్వాన్ని ఉపయోగించి పార్టీకి మరింత ప్రోత్సాహాన్ని అందించడమే లక్ష్యమని గుమ్మడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆర్.పి. బంజుదేవ్, రాష్ట్ర కార్యదర్శి మూకీ సూర్యనారాయణ, సాలూరు టౌన్ పార్టీ అధ్యక్షుడు నిమ్మడి తిరుపతిరావు, సాలూరు మండల పార్టీ అధ్యక్షుడు ఆముదాల పరమేష్, మక్కువ మండల పార్టీ అధ్యక్షుడు గుల్ల వేణుగోపాల్‌నాయుడు, పాచిపెంట మండలం ప్రధాన కార్యదర్శి గూడెపు యుగంధర్ పాల్గొన్నారు.

# మాడు పగిలే ఎండలు... విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరికలు



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. ఈ క్రమంలో గురువారం (మార్చి 27) 424 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు వీచే అవకాశం ఉందని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. 47 మండలాల్లో తీవ్ర వడగాలులు.. 199 మండలాల్లో ఓ మోస్తారు వడగాలు ప్రభావం చూపే అవకాశం ఉంది. శ్రీకాకుళం జిల్లాలోని 13 మండలాలు, విజయనగరం జిల్లాలో 14, పార్వతీపురం మన్యం జిల్లాలో 11, అనకాపల్లి జిల్లాలో 2, కాకినాడ జిల్లాలో 4, తూర్పుగోదావరిలో 2, ఎన్టీటఆర్ జిల్లాలోని 1 చొప్పున మండలాల్లో నేడు తీవ్ర వడగాడ్పులు వీచే ప్రమాదం ఉంది. అలాగే మరో 199 మండలాల్లో సాధారణ స్థాయిలో వడగాడ్పులు వీస్తాయని తెలిపింది. మోస్తారు వడగాల్పులు (199) వీచే అవకాశం ఉన్న మండలాలు ఇవే.. శ్రీకాకుళం జిల్లా -10, విజయనగరం జిల్లా-13, పార్వతీపురంమన్యం జిల్లా-4, అల్లూరి సీతారామరాజు జిల్లా-10, విశాఖ-3, అనకాపల్లి-15, కాకినాడ-15, కోనసీమ-10, తూర్పుగోదావరి-17, పశ్చిమగోదావరి-5, ఏలూరు-18, కృష్ణా -12, ఎన్టీఆర్-7, గుంటూరు-17, బాపట్ల-8, పల్నాడు-26, ప్రకాశం-9 మండలాల్లో వడగాల్పులు మోస్తారుగా వీచనున్నాయి. శుక్రవారం 79 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 186 మండలాల్లో వడగాల్పులు వీచేందుకు అవకాశం ఉంది.

నిన్న ఏపీలో నమోదైన ఉష్ణోగ్రతలు ఇలా..

మరో వైపు బుధవారం రాష్ట్రంలోని పలుచోట్ల 40 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వైఎస్సార్ జిల్లా సిద్ధవటంలో 40.8, కర్నూలు జిల్లా కమ్మరచేడులో 40.7, చిత్తూరు జిల్లా నింద్రలో 40.1, తిరుపతి జిల్లా మంగనెల్లూరులో 40 చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ ఎండి రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. పలుచోట్ల అకాల వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కూర్మనాథ్ సూచించారు.

**తెలంగాణలో వాతావరణం ఎలా ఉండనుందంటే..**

దక్షిణ ఛత్తీస్ ఘడ్ నుండి మధ్య మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక, తమిళనాడు మీదుగా గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతున్న ద్రోణి ప్రభావంతో రాగల రెండు రోజులలో మూడు డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఆదిలాబాద్, కొమరం భీమ్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు వాతావారణ కేంద్రం ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. మరోవైపు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వడగాలుల తీవ్రత పెరిగే అవకాశం ఉంది. ఈ రోజు గరిష్టంగా నిజామాబాద్ లో 40.1 కనిష్టంగా నల్లగొండ,హనుమకొండ లలో 36 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. నిన్న బుధవారం తెలంగాణ లోని ఆదిలాబాద్, నిజామాబాద్, భద్రాచలం, మెదక్, మహబూబ్ నగర్, ఖమ్మం లలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదయ్యాయి. ఆదిలాబాద్..39.3, నిజామాబాద్..39, భద్రాచలం..38.4, మెదక్..37.6, మహబూబ్ నగర్..37.5, ఖమ్మం..37, హనుమకొండ..36.5, రామగుండం..36, హైదరాబాద్..35.6, నల్లగొండ..35, డిగ్రీల పగలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## ఏడాదికి మూడు సార్లుగా సీఏ పరీక్షలు

చార్టెర్డ్ అకౌంటెంట్ పరీక్షలకు సంబంధించి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఛార్టెర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది. 2025 నుంచి సీఏ ఫైనల్ పరీక్షల్ని సైతం ఏడాదికి మూడుసార్లు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. గతేడాది మార్చిలో ఐసీఏఐ సీఏ ఇంటర్, ఫౌండేషన్ కోర్సు పరీక్షలను ఏడాదికి మూడుసార్లు పెట్టనున్నట్లు తెలిపింది. అయితే తాజాగా సీఐ ఫైనల్ పరీక్షలను సైతం అదే తరహాలో నిర్వహించనున్నట్లు ప్రకటించింది.



## సమిష్టి కృషితో జి.మాడుగుల ఎంపీపీ పదవి టీడీపీ కైవసం

● రాష్ట్ర జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ హర్షం వ్యక్తం




అరకు (చైతన్యరథం): అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండల ఎంపీపీ ఎన్నికలో టీడీపీ కూటమి ప్రభుత్వం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ ఎంపీపీ అభ్యర్థి లంభోరి అప్పలరాజుకు బి.ఫామ్ అందించడంతో పాటు విప్ జారీచేయడం జరిగింది. ఈ సందర్భంగా పాడేరు టీడీపీ ఇన్‌ఛార్జ్ గిడ్డి ఈశ్వరి పాల్గొని ఎంపీపీగా ఎన్నికైన లంభోరి అప్పలరాజుకు పూలమాల వేసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి, మండల అధ్యక్షులు కొండబాబు, టీడీపీ నాయకుడు కిల్లు రమేష్ నాయుడు, రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు, రాష్ట్ర ట్రైకార్ డైరెక్టర్ కూడ కృష్ణారావు, మాజీ ఎంపీపీ బొర్రా విజయరాణి, రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సోమేలి చిట్టిబాబు, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామ, మాజీ సర్పంచ్ కూడ వెంకటరావు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ త్రినాధ్ టీడీపీ నాయకులు కిడారి భీమ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా నూకాంబిక జాతర

అనకాపల్లి (చైతన్యరథం): నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతరను ప్రభుత్వం రాష్ట్రస్థాయి పండుగగా ప్రకటించడంతో అధికారులు ఆ మేరకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. నెల రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, చేతివృత్తుల స్టాళ్లు వంటివి ఏర్పాటు చేయడానికి ఆలయం వద్ద తగినంత స్థలం లేకపోవడంతో ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించాలని నిర్ణయించారు. మరో రెండు రోజుల్లో కొత్త అమావాస్య జాతర ప్రారంభం కానుండడంతో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సూచనల మేరకు ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాట్లు మొదలుపెట్టారు. స్టేడియం ప్రవేశ మార్గం వద్ద రాజగోపురం సెట్టింగ్ వేశారు. పెవిలియన్ భవనం వద్ద భారీ స్టేజీని ఏర్పాటు చేస్తున్నారు.

# ప్రతి ఒక్కరికీ ప్లాట్ వచ్చేందుకు కృషి : గౌతు శిరీష



పలాస (చైతన్యరథం): ప్రతి ఒక్కరికీ ప్లాట్ వచ్చేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పలాస మండలం బొడ్డపాడులో ఎంఐజీ లే అవుట్-1లో 240 చదరపు గజాల ప్లాట్లకు కాశీబుగ్గలో ఓ కల్యాణ మండపంలో డ్రా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ లేఅవుట్‌లో పాట్‌రాని వారికి లేఅవుట్-2లో అవకాశం కల్పి స్తారని, ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. మరో 10 రోజుల్లో లేఅవుట్-2లో డ్రా తీస్తార న్నారు. లబ్ధిదారులకు ఫోన్ ద్వారా సమాచారం అందిస్తారన్నారు. మధ్యా హ్నం 200, 150 చదరపు గజాల ప్లాట్లను డ్రా తీశారు. డ్రాలో ఎంపి కైన వారికి త్వరలో సమా చారం అందించి మిగిలిన ప్రక్రియ చేపడతామని సుడా అధికారులు పేర్కొ న్నారు. కార్యక్ర మంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, సుడా పీవో అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు. జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

నిరుద్యోగులు సమయాన్ని వృథా చేయకుండా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. వెలుగు కార్యాలయంలో ఫ్యూజన్ ఫైనాన్స్, బ్లూస్టార్, యూనీఛార్మ్ కంపెనీల ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. జాబ్‌మేళాల్లో అర్హులైన వారు ఉద్యో గం సాధించడం ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించవచ్చన్నారు. జాబ్‌మేళాకు 72మంది అభ్యర్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఐడీఎంఎ ఎస్.రమణమూర్తి, డీపీ ట్రైనర్ కె.కవిత, జేసీవో ఎల్. నాగేశ్వరరావు, పలాస మండల టీడీపీ అధ్యక్షుడు కుత్తుమ లక్ష్మణకుమార్, కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్, ఏపీఎం కె.జాంభవతి పాల్గొన్నారు.

# టీడీపీ గూటికి 500 కుటుంబాలు... ఆహ్వానించిన ఎమ్మెల్యే విజయచంద్ర



సీతానగరం (చైతన్యరథం): సీతానగరం మండలంలోని నిడగల్లు గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు గాజపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 500 కుటుంబాలు బుధవారం రాత్రి టీడీపీలో చేరాయి. ఉప ఎంపీపీ టి.సూర్యనారాయణ, సర్పంచి ఆరుద్రమ్మ, ఉపాధ్యక్షుడు బి.సింహాచలం, మాజీ సర్పంచి వెంకటనాయుడు తదితరులు పార్వతీపురం ఎమ్మెల్యే విజయచంద్ర కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు గ్రామస్థులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి. సంక్షేమ కార్యక్రమాలు నచ్చి కుటుంబాలు తరలి రావడం ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి అందరూ కలసి నడవాల్సిన అవసరం ఉందని చెప్పారు. టీడీపీ మండలాధ్యక్షుడు సత్యంనాయుడు, కార్యదర్శి వేణుగోపాల్ నాయుడు, సీనియర్ నాయకుడు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయిక రంజాన్



చాగల్లు మండలం చాగల్లు గ్రామంలో ముస్లిం సంఘం ఆధ్వర్యములో ముస్లిం పవిత్ర మాసమేన రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు గురువారం రాత్రి ఏర్పాటు చేసారు. ముఖ్య అతిథిగా కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయిక పవిత్ర రంజాన్ మాసం అని అన్నారు. పేద ముస్లింలను ఆర్థికంగా పైకి తీసుకొస్తాం అని చెప్పుకొచ్చారు. వక్ఫ్ బోర్డు ఆస్తులను సంరక్షిస్తామన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయిక పవిత్ర రంజాన్ మాసం. రంజాన్ మాసమంతా కఠోర దీక్షతో ఉండే ముస్లిం సోదరులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. ఇదొక పవిత్రమైన ఆచారం. సమాజ శ్రేయస్సు కోసం ముస్లిం సోదరులు దువా చేస్తున్నారు. ఆర్థికంగా బాగున్నవారు పేదలకు సాయం చేయడమే ఖురాన్ నేర్పించిన మంచి గుణం' అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఆళ్ళ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజల దాహార్తి తీర్చడమే లక్ష్యం



రాజోలు (చైతన్యరథం): రాజోలు నియోజకవర్గ ప్రజల దాహార్తిని తీర్చడమే నా లక్ష్యమని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. శివకోడు, రాజోలు, పొదలాడ, బి.సావరం, కడలిలో జలజీవన్ మిషన్ నిధులు రూ.2 కోట్ల 71లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన ఆరు వాటర్ ట్యాంకులను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడిమూలలో 33/11కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఇటీవల శంకుస్థాపన చేశామని తెలిపారు. గుడిమెళ్లంక సబ్‌స్టేషన్ త్వరగా మంజూరు చేయాలని అదనంగా శంకరగుప్తంలో కూడా సబ్‌స్టేషన్ మంజూరు చేయాలని ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. రాజోలు నియోజకవర్గానికి 250కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేయాలని, కాలిపోయిన 50ట్రాన్స్‌ఫార్మర్లను రీప్లేస్ చేయాలని అధికారులను కోరామన్నారు.రాజోలులో 33/11సబ్‌స్టేషన్‌లో ఐదు ఎంవీఏ పీటీఆర్‌ను 8ఎంవీఏపీటీఆర్‌గా ఇంప్రూవ్ చేయాలని కోరామని తెలిపారు. రూ.1650 కోట్లతో ధవళేశ్వరం గోదావరి నుంచి నేరుగా పైపులైను ద్వారా నీరు సరఫరా చేసి సురక్షిత మంచినీరు అందించే పథకం త్వరలోనే మంజూరు కాబోతుందని, దీని ద్వారా మంచినీరు సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్టు చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, ఎంపీపీ కేతా శ్రీను, చాగంటి స్వామి, సూరిశెట్టి శ్రీనివాస్, గుబ్బల ఫణికుమార్, సర్పంచ్‌లు రేవు జ్యోతి, నక్కా రామారావు, కడలి సత్యనారాయణ, కడియం రమాదేవి, చొప్పల గుణనాథ్, సీనియర్ టీడీపీ నాయకుడు కసుకుర్తి త్రినాథస్వామి, కాండ్రేగుల కుసులుడు, కాండ్రేగుల సత్యనారాయణ, కాండ్రేగుల స్వామి, కృష్ణ, మానుకొండ దుర్గాప్రసాద్, ఆర్‌డబ్ల్యుఎస్ డీఈఈ వీఎస్ రాజన్, తహశీల్దార్ ప్రసాద్, ఈవోపీఆర్డీ రెహ్మాన్ పాల్గొన్నారు.

# విగ్రహాలను అవమానపర్చింది వైసీపీ కార్యకర్తే

గోపాలపురం (చైతన్యరథం): నియోజకవర్గం నల్లజర్ల మండలంలోని గాంధీకాలనీలో ఉన్న అంబేడ్కర్, ముసళ్లగుంటలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలను అవమానపర్చిన ఘటనలో పుల్లలపాడుకు చెందిన వైసీపీ కార్యకర్త, బుడుపుల బాజ్జీని బుధవారం అరెస్టు చేసినట్టు సీ.ఐ.వై.రాంబాబు తెలిపారు. ఈ నెల 21న గుర్తుతెలియని వ్యక్తులు విగ్రహాలను అవమానపర్చిన సంఘటనపై నల్లజర్ల పోలీస్ స్టేషన్లో కేసు నమోదైన విషయం తెలిసిందే. కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్ ప్రత్యక్ష పర్యవేక్షణలో బాజ్జీని పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. తాను వైసీపీ పార్టీ కార్యకర్తగా పనిచేస్తున్నానని. ఏదైనా చేసి త్వరగా గుర్తింపు పొందాలనే ఉద్దేశంతో 21న అర్ధరాత్రి మద్యం తాగి విగ్రహాలను అవమానపరిచానని బాజ్జీ ఒప్పుకున్నట్టు సీఐ రాంబాబు తెలిపారు. బెయిల్‌పై బయటకు వచ్చి.. నిందితుడిపై నల్లజర్ల పోలీస్ స్టేషన్లో హత్యాయత్నం, ఆయుధంతో దాడి, బెదిరించడం కేసులు నమోదై ఉన్నాయని, బెయిల్పై బయట తిరుగుతున్నాడని సీఐ చెప్పారు. 2024 మే 7న నల్లజర్లలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజుతో పాటు కూటమి శ్రేణులు ప్రచారం చేస్తుండగా వారిపై దాడి చేసిన ఘటనలో స్థానిక టీడీపీ నాయకుడు ఆలపాటి రామకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాజ్జీపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. 2024లో బాజ్జీ స్వగ్రామమైన పుల్లలపాడులో ఒకరిపై దాడి చేసిన ఘటనలో కొట్లాట కేసు నమోదైంది.



# గన్నవరం ఉప ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థుల హవా

● ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు



గన్నవరం (చైతన్యరథం): నియోజకవర్గంలో వివిధ కారణాలతో ఖాళీగా ఉన్న ఉప సర్పంచ్ పదవులకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో గురువారం ఉప ఎన్నికలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ఉప ఎన్నికల్లో విజయవాడ రూరల్ మండలం, రామవరప్పాడు గ్రామ పంచాయితీ ఉపసర్పంచ్ పదవికి ఏకగ్రీవంగా ఎన్నికైన అద్దేపల్లి సాంబశివ నాగరాజు, ఉంగుటూరు మండలం, పెద్ద అవుటపల్లి గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్ పదవికి ఏకగ్రీవంగా ఎన్నికైన మరీదు ఉషారాణిలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావును ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి తమకు మద్దతుగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన నాయకులు ఉప సర్పంచ్ పదవులకు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆయా గ్రామాల టీడీపీ కమిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సైతం యార్లగడ్డ వెంకట్రావును కలిసి వారికి మద్దతుగా నిలిచినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ఎన్నికలు జరిగిన విధానాన్ని యార్లగడ్డకు వివరించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు స్పందిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి రాజీ పడకుండా కృషి చేయాలని సూచిస్తూ ఏకగ్రీవంగా ఎన్నికైన అద్దేపల్లి సాంబశివ నాగరాజును మరియు మరీదు ఉషారాణిలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూతన ఉప సర్పంచ్ లతో పాటు విజయవాడ రూరల్ మండలం, రామవరప్పాడు గ్రామ టిడిపి నాయకులు మరియు ఉంగుటూరు మండలం, పెద్ద అవుటపల్లి గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని యార్లగడ్డ వెంకట్రావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# 2021 నాటికి భారతలో రెండు మిలియన్లకు పైగా అక్రమ వలసదారులు

● బ్యూరో ఆఫ్ మిస్సింగ్ ఇండివిడ్యువల్స్ ప్రైవేట్ బిల్లును ప్రతిపాదించిన ఎంపీ మహేష్ కుమార్



దిల్లీ/ ఏలూరు (చైతన్యరథం): వలసలు మరియు విదేశీయుల బిల్లు 2025 చర్చలో పాల్గొనే అవకాశాన్ని ఇచ్చినందుకు ఎంపీ మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. మన దేశ భద్రతను బలోపేతం చేయడంతో పాటు, వసుధైవ కుటుంబం స్ఫూర్తిని కొనసాగించేందుకు తీసుకున్న పురోగామి నిర్ణయానికి ఎంపీ మహేష్ కుమార్ సంపూర్ణ మద్దతు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తరపున ఈ బిల్లును తెచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, హోం మంత్రి అమిత్ షాకి ఎంపీ మహేష్ కుమార్ అభినందనలు తెలిపారు. భారతదేశం ఎప్పుడూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న మత, జాతి, లింగ భేదాలకతీతంగా ప్రజలను స్వాగతించింది. ఒక దేశంలోకి ప్రవేశించి అక్కడ సమాజంలో భాగమవ్వాలంటే సరైన నియమాలు, ప్రక్రియలు ఉండాలి. అక్రమ వలసలు దేశానికి పెద్ద సమస్యగా మారింది. అంచనాల ప్రకారం గత దశాబ్దంలో భారతదేశంలో అక్రమ వలసదారుల సంఖ్య వార్షికంగా 10–15% పెరిగింది. 2021 నాటికి 2 మిలియన్లకు పైగా అక్రమ వలసదారులు ఉన్నారని నివేదికలు చెబుతున్నాయి, ముఖ్యంగా పొరుగు దేశాల నుండి ఎక్కువ మంది వచ్చారు. ఇది మన వనరులు, మౌలిక సదుపాయాలు, భద్రతా వ్యవస్థపై భారాన్ని పెంచుతుందని ఎంపీ మహేష్ కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

**ప్రపంచ విద్యా కేంద్రంగా భారత్**

నలందా విశ్వవిద్యాలయం కాలం నుంచే భారత్ ప్రపంచ విద్యా కేంద్రంగా ఉంది. వైద్యశాస్త్రం, ఇంజనీరింగ్, న్యాయశాస్త్రం, తత్వశాస్త్రం, భారతీయ సంస్కృతి, చరిత్ర మొదలైన అంశాలపై ప్రపంచం నలుమూలల నుండి విద్యార్థులు వచ్చి ఇక్కడ అభ్యసించారు. గత 10 ఏళ్లలో విదేశీ విద్యార్థుల సంఖ్య 45% పెరిగింది. ప్రతి ఏడాదికి 160 దేశాల నుండి 50,000 మందికి పైగా విద్యార్థులు భారతదేశంలో చేరుతున్నారు. ఈ పరిస్థితిలో విద్యార్థుల సమాచారాన్ని భద్రంగా ఉంచడానికి తగిన ఏర్పాట్లు చేయాలని ఎంపీ మహేష్ కుమార్ సూచన చేశారు.

**కోవిడ్ అనంతరం గణనీయంగా పెరిగిన వైద్య రంగం అభివృద్ధి**

గత ఐదేళ్లలో ఆరోగ్య, పర్యాటక రంగం 18 శాతం వృద్ధి రేటుతో అభివృద్ధి చెందింది. కోవిడ్ తర్వాత భారతదేశ వైద్య రంగం గణనీయంగా అభివృద్ధి చెందింది. 2023 నుంచి ఇప్పటి వరకు 7 లక్షలకు పైగా ఆరోగ్య పర్యాటకులు భారత్‌కు వచ్చారు, వీరి ద్వారా 9 బిలియన్ డాలర్ల ఆదాయం వచ్చినట్లు అంచనా. ఈ రంగం మరింత అభివృద్ధి చెందుతున్న కొద్దీ ఆరోగ్య పర్యాటకుల సమాచారాన్ని సమర్థవంతంగా, భద్రంగా నిర్వహించాల్సిన అవసరం ఉంది. వ్యక్తిగత గోప్యతను పరిరక్షించే విధంగా డేటా భద్రతా చట్టాలను అమలు చేయాలని ఎంపీ మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ బిల్లులో వలసల పర్యవేక్షణ విభాగం ఏర్పాటు గురించి ప్రస్తావించబడింది. ఇది దేశంలోకి వచ్చే విదేశీయులపై పర్యవేక్షణ చేయడమే కాకుండా, విదేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న భారతీయులను రక్షించే విధంగా కూడా పనిచేయాలి. ఆంధ్రప్రదేశ్‌లో చిన్నపిల్లలు, మహిళలు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తులు అదృశ్యం అవుతున్న ఘటనలు పెరుగుతున్నాయి. వారి కుటుంబాలకు తీవ్ర వేదన కలుగుతోంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా ఈ విషయంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు "బ్యూరో ఆఫ్ మిస్సింగ్ ఇండివిడ్యువల్స్" అనే ప్రైవేట్ మెంబర్ బిల్లును ఎంపీ మహేష్ కుమార్ ప్రతిపాదించారు. ఇందులో, తప్పిపోయిన వ్యక్తుల కోసం డేటాబేస్‌ను ఏర్పాటు చేసి, రాష్ట్రాల మధ్య దర్యాప్తును మెరుగుపరిచే చర్యలు తీసుకోవాలి. కాబట్టి ఇమిగ్రేషన్ బ్యూరోలో ఇటువంటి అంశాన్ని చేర్చాలని ఎంపీ మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# ప్రజల సమస్యల పరిష్కరించాలి : బండారు



కొత్తపేట (చైతన్యరథం): కొత్తపేట నూతన ఉప సర్పంచ్‌గా ఎన్నికైన విళ్ల మారుతీని ఎమ్మెల్యే సత్యానందరావు అభినందించారు. కొత్తపేట గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్‌గా నూతనంగా ఎన్నికైన విళ్ల మారుతీ ప్రసాద్‌ను స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభినందించారు. పాలక మండలి సభ్యులంతా కలిసికట్టుగా పని చేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. అభివృద్ధి కూడా గ్రామంలో పూర్తి స్థాయిలో జరిగేలా కృషి చేయాలని ఎమ్మెల్యే సత్యానందరావు సూచించారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయలక్ష్మి భాస్కరరావు, బండారు బుల్లితాత, మిదే ఆదినారాయణ, ధరణాల రామకృష్ణ, బీర ఇస్సాక్, వాసంశెట్టి సత్యనారాయణ, పంచాయతీ పాలకవర్గం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూర్యలంక బీచ్‌కు శుభవార్త

**● బీచ్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్**

**● కేంద్ర పర్యాటక శాఖ నుంచి రూ.97.5 2 కోట్లు మంజూరు... ప్రాజెక్టుకు కృషి చేసిన కేంద్రమంత్రి పెమ్మసాని**





గుంటూరు (చైతన్యరథం): "సూర్యలంక బీచ్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. స్వదేశ్ దర్శన్ 2.0 పథకం కింద రూ.97.52 కోట్లను మంజూరు చేయించుకోవడం చాలా ఆనందంగా ఉంది." అని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ గురువారం స్వయంగా ప్రకటించారు. కాగా అన్ని ప్రాజెక్టుల వలే ఈ ప్రాజెక్టుకు కూడా అయ్యే పూర్తి ఖర్చును కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఈ ప్రాజెక్టు పనితీరును పెమ్మసాని వ్యక్తిగతంగా ఢిల్లీలోని తన కార్యాలయం నుంచి పరిశీలించారు.

జనవరి నుంచి ప్రారంభమైన ఈ ప్రాజెక్టు పరిశీలనలో భాగంగా ఫిబ్రవరిలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్‌కి తొలిసారి లేఖ రాసిన పెమ్మసాని పలుమార్లు ఆయనను వ్యక్తిగతంగా కలిసి, సమగ్ర వివరాలను, స్థానిక సమస్యలను తెలియజేశారు. ఫలితంగా సూర్యలంక బీచ్ అభివృద్ధికి లేఖ రాసింది మొదలు కేవలం 45 రోజుల్లోనే రూ.97.52 కోట్లను బాపట్ల జిల్లాకు సేకరించి పెట్టడంలో పెమ్మసాని చంద్రశేఖర్ కీరోల్ పోషించారు.

**రూ.600 కోట్ల బడ్జెట్‌తో స్వదేశ్ దర్శన్ 2.0 పథకం**

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వదేశ్ దర్శన్ 2.0 పథకం తొలుత రూ.600 కోట్ల బడ్జెట్‌తో దేశ వ్యాప్తంగా కేవలం 6 ప్రాజెక్టులను చేపట్టింది. అయితే పర్యాటక అభివృద్ధిలో సూర్యలంకకు స్థానం కల్పించేందుకుగాను పెమ్మసాని తీవ్రంగా కృషి చేశారు. ఆ పథక నిర్వహణలో కొద్దిపాటి సాంకేతిక సర్దుబాట్ల బాధ్యతను ఆయన దగ్గరుండి చేపట్టారు. సర్దుబాటలో భాగంగా 6 ప్రాజెక్టులను కాస్తా 14 ప్రాజెక్టులుగా రూపొందించిన పెమ్మసాని బడ్జెట్‌ను కూడా రూ.600 నుంచి రూ.1,000 కోట్లకు పెంచారు. పెంచిన ప్రాజెక్టు పనుల్లో సూర్యలంక బీచ్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్టును కూడా జత చేయడంలో పెమ్మసాని కేంద్రంలో చక్రం తిప్పారనే చెప్పాలి. సూర్యలంక బీచ్ ప్రాముఖ్యత పర్యాటకంగా పెరగనున్న అభివృద్ధి, తదితర వివరాలను సవివరంగా డిపిఆర్ ద్వారా కేంద్ర పర్యాటక శాఖకు పెమ్మసాని పలుమార్లు వివరించారు. కాగా సంతృప్తిని వ్యక్తం చేసిన కేంద్రం నిధులను విడుదల చేస్తూ గురువారం నాడు ఆమోదం తెలిపింది.

**పెరగనున్న సూర్యలంక ఖ్యాతి**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి సుమారు 80 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ బీచ్‌కు ఏపీ నుంచే గాక తెలంగాణ నుంచి కూడా పర్యాటకులు విరివిగా వెళుతుంటారు. ఇక వేసవికాలం, కార్తీక మాసాల్లో అయితే పర్యాటకుల సంఖ్య లక్షల్లో ఉంటుంది. అలాగే రానున్న రోజుల్లో ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతి రూపుదిద్దుకోనున్న నేపథ్యంలో సూర్యలంక బీచ్‌కు మరింత ప్రాముఖ్యత పెరగనుందంటూ పలు పలు విధాలుగా తెలియజేసిన పెమ్మసాని వివరణకు కేంద్ర పర్యాటక శాఖ సుముఖత వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో నిధుల విడుదలకు సహకరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్‌కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి, అలాగే డిపిఆర్ సిద్ధం చేయించిన రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌కి, పర్యాటక శాఖ కార్పొరేషన్ ఎండి అమ్రాపాలికి, ఆ శాఖ అధికారులకు పెమ్మసాని ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఏలూరు కాలువ ఆధునీకరణ పనులు వెంటనే చేపట్టాలి

**●సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు "ఆళ్ళ"**



విజయవాడ (చైతన్యరథం): ఏలూరు కాలువ ఆధునీకరణ పనులు వెంటనే చేపట్టాలని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు డిమాండ్ చేశారు. కృష్ణా తూర్పు డెల్టా పరిధిలోని కృష్ణా తూర్పు డివిజన్ నూతన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.ఆంజనేయప్రసాద్ ఇటీవల బాధ్యతలు చేపట్టటం జరిగింది. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం విజయవాడ జల వనరుల శాఖ సర్కిల్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. ఆంజనేయప్రసాద్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. నూతన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.ఆంజనేయప్రసాద్ సమావేశమై ఏలూరు కాలువ పరిధిలో ఆయకట్టుదారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఏలూరు కాలువ పరిధిలోని గుర్రపుడెక్కను ఈ వేసవి కాలంలోనే తొలగించాలని, ఎనికేపాడు దగ్గర బుడమేరు అండర్ టన్నెలు వెడల్పు చేసి అధిక వర్షాల సమయంలో ఏలూరు కాలువ కట్టలు తెగకుండా బలోపేతం చేయాలని, కాలువ నీటి నిర్వహణా సామర్థ్యాన్ని పూర్తి డిశ్చార్జి కెపాసిటీతో పెంచాలని, అట్లాగే చివరి ప్రాంతంలో వున్న పెరికీడు-1, పెరికీడు- 2 డ్రైన్లను పూడిక తీయటానికి చర్యలు తీసుకోవాలని ఆయకట్టు పరిధిలోని నాన్- నోటిఫైడ్ డ్రైన్ లు కూడా ఉపాధి హామీ పథకం క్రింద పూడిక తీయటానికి చర్యలు తీసుకోవాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఆయన దీనిపై స్పందిస్తూ ఈ విషయాన్ని జలవనరుల శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి ఆయకట్టుదారులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు లింగం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లా దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి : భాష్యం ప్రవీణ్, కొమ్మాలపాటి

అమరావతి మండలం లేమల్లె గ్రామంలో రంజాన్ మాసం సందర్భంగా లేమల్లె గ్రామ మైనార్టీ సోదరులు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్‌తో కలిసి, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ పాల్గొన్నారు. కఠినమైన ఉపవాస దీక్షలను చేపట్టిన మైనార్టీలకు ఇఫ్తార్ విందు ఇవ్వడం ఆనందంగా ఉందని నేతలు పేర్కొన్నారు. ఉపవాసదీక్ష విరమణ అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అల్లా దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వారు కోరుకున్నారు. అనంతరం మైనార్టీ సోదరులకు ప్రత్యేక రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.



## పేదల పాలిట సంజీవని ముఖ్యమంత్రి సహాయనిధి

**● రూ.42 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన గళ్ళా మాధవి**



గుంటూరు (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.42,12,977ను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి గురువారం పంపిణీ చేశారు. పేదలపాలిట ముఖ్యమంత్రి సహాయనిధి సంజీవని అని కొనియాడారు. గురువారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి సిఫార్సుతో వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి నిధి ద్వారా పెద్ద మొత్తంలో మంజూరైన చెక్కులను లబ్దిదారులకు అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల పక్షపాతి అని, పేదలకు ఆపన్న హస్తం అందించటంలో ఎప్పుడు ముందుంటారని, పేదలను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లక్షలాది రూపాయలను అందించి ఇంటి పెద్ద కొడుకుగా చరిత్రలో నిలిచిపోతారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు. అడిగిన వెంటనే అతితక్కువ సమయంలో తమను పెద్ద మనస్సుతో ఆదుకున్న ఎమ్మెల్యే గళ్ళా మాధవికి లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## అసంపూర్తి ఇళ్ల నిర్మాణంపై దృష్టిపెట్టండి : ప్రత్తిపాటి

**● ప్రభుత్వ సాయం వివరించి ఇళ్లు పూర్తయ్యేలా చర్యలు చేపట్టండి**



చిలకలూరిపేట (చైతన్యరథం): 2014-19, 2019-24లో నియోజకవర్గవ్యాప్తంగా మంజూరైన ఇళ్లు, మధ్యలో నిలిచిపోయిన వాటిపై అధికార యంత్రాంగం దృష్టిపెట్టాలని, అసంపూర్తి ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడి, కూటమి ప్రభుత్వ సహాయ నిర్ణయాలు వివరించి ఇళ్ల నిర్మాణం జరిగేలా చూడాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. గురువారం ఆయన తన నివాసంలో గృహనిర్మాణ అధికారులతో నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశానికి పీడీ ఎస్.వేణుగోపాల్, ఈఈ బీ.శివలింగం, మండలాల ఏఈలు కూటమినేతలు హాజరయ్యారు. సమావేశంలో ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద 2014-19, 2019-24మధ్య వివిధ విభాగాల కింద మంజూరైన ఇళ్లు, అసంపూర్తిగా నిలిచిన, పూర్తైన ఇళ్ల వివరాలు, లబ్ధిదారుల సమాచారంపై మాజీమంత్రి అధికారుల్ని ఆరాతీశారు. 2014-19 మధ్య వివిధదశల్లో 1820 ఇళ్లు నిలిచిపోయాయని, 2019-24 మధ్య దాదాపు 2652 ఇళ్లు ఆగిపోయాయని అధికారులు చెప్పగా, తక్షణమే వాటి పున: నిర్మాణంపై దృష్టిపెట్టాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. అవసరమైతే లబ్ధిదారులతో మాట్లాడి ప్రభుత్వం అందించే చేయూత గురించి తెలియచేసి, ఇళ్లు పూర్తయ్యేలా చూడాలన్నారు. 2014-19 మధ్య ఆగిపోయిన ఇళ్లకు రూ.1,61,000, 2019-24 మధ్య నిలిచిపోయిన ఇళ్లకు రూ.1,80,000లు కూటమిప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధమైన విషయం లబ్ధిదారులకు తెలియచేయాలన్నారు. అందులో అదనంగా బీసీ, ఎస్సీ లబ్ధిదారులకు రూ.50వేలు, ఎస్టీలకు రూ.70వేలు ఇవ్వనున్న విషయం తెలియచేయాలని, ప్రభుత్వ సాయం అందుతుందనే నమ్మకం కలిగితే లబ్ధిదారులు ఇంటి నిర్మాణంపై దృష్టి పెడతారని ప్రత్తిపాటి తెలిపారు.

**పీఎంఏవై తొలిదశ ఇళ్ల నిర్మాణం, రెండోదశ లబ్ధిదారుల ఎంపిక త్వరగా పూర్తిచేయండి..**

పీఎంఏవై తొలిదశ ఇళ్ల నిర్మాణ సమస్యల్ని కూడా వెంటనే పరిష్కరించాలని ప్రత్తిపాటి అధికారులకు చెప్పారు. రెండోదశ లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని, అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఇల్లు మంజూరుచేయాలని మాజీమంత్రి స్పష్టంచేశారు. ఇళ్ల నిర్మాణ ప్రక్రియను సులభతరం దిశగా ప్రభుత్వం అనేక నిర్ణయాలు తీసుకుంటోందని, పట్టణప్రాంతాల్లో 100 గజాల్లోపు నిర్మాణాలకు ప్లాన్ అప్రూవల్ నుంచి మినహాయింపు ఇచ్చిందన్నారు. అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా చంద్రబాబు ప్రభుత్వం గ్రామాల్లోని పేదలకు 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లోని పేదలకు 2 సెంట్ల స్థలం ఇవ్వాలని నిర్ణయించిందని, దీనిపై అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలని పుల్లారావు తెలిపారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉండే పేద కుటుంబాలకు ఉచితంగానే ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధమైందని, అవసరమైతే భవిష్యత్‌లో ఇంటినిర్మాణం కూడా చేస్తుందని ఎమ్మెల్యే చెప్పారు. ఈ సమావేశంలో కూటమి పార్టీల నేతలు పాల్గొన్నారు.

# కనిగిరి కరువు ప్రాంతానికి కొత్త ఊపిరి

- రూ.139కోట్ల పెట్టుబడితో కనిగిరిలో రిలయన్స్ సీబీజీ ప్లాంట్
- ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పర్యవేక్షణలో ఏప్రిల్ 2న శంఖుస్థాపన



కనిగిరి (చైతన్యరథం): కరువు ప్రాంతంగా గుర్తింపు పొందిన కినిగిరికి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కొత్త ఊపిరి అందిస్తున్నారు. రూ. 139 కోట్ల పెట్టుబడితో రిలయన్స్ సీబీజీ ప్లాంట్ ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఏప్రిల్ 2న ఆయన పర్యవేక్షణలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ... ఇన్నాళ్లు కరువు కాటకాలతో వర్షాధారమే దిక్కుగా వున్న ఈ ప్రాంత ప్రజలకు ఈ ప్లాంట్ ఏర్పాటు ద్వారా అనేక ప్రయోజనాలు కలిగే అవకాశం ఏర్పడింది. రిలయన్స్ సంస్థ తమ ప్లాంట్ ఇక్కడ ఏర్పాటులో భాగంగా అందుకు అవసరమైన ముడిసరుకు స్థానిక భూముల నుంచే సేకరించే అవకాశం ఉంది. ఇక్కడ విరివిగా విశాలంగా సాగుకు అనుకూలం లేని భూములు అధిక సంఖ్యలో వున్నాయి. ఇక్కడ భూముల్లో వీరు అవసరమైన ముడిసరుకు (గడ్డి - బయో గ్యాస్ ప్లాంట్‌లో) పెంచుతారు. ఇందుకు కోసం ప్రభుత్వ మరియు ప్రైవేట్ భూమిని వినియోగిస్తారు. ఇందుకోసం రైతులకు కౌలు చెల్లించేలా ప్రభుత్వం వీరితో ఒప్పందం కుదుర్చుకుంది. వ్యర్థాలను మళ్లి అదే భూమిలో ఉంచడం ద్వారా భూములను సారవంతంగా ఉండేలా చూస్తారు. ఇక్కడ వున్న భూమి లభ్యత ప్లాంట్ పూర్తి స్థాయిలో నడిచేందుకు దోహదం చేస్తాయి. రిలయన్స్ లాంటి పెద్ద సంస్థ ఇక్కడ ప్లాంట్ ఏర్పాటు చేయడం, అందులో అంబానీ కుమారుడు అనంత్ అంబానీ ప్లాంట్ శంఖుస్థాపన కోసం తరలిరావడం సంతోషంగా ఉందన్నారు. ఇక్కడ నిష్క్‌లో పరిశ్రమ ఏర్పాటు మరియు ఇతర సోలార్ లేదా ఎనర్జీ రిలేటెడ్ ప్లాంట్స్ ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుంది. ప్రస్తుతం ప్రభుత్వం ప్లాంట్ ఏర్పాటు కోసం 475 ఎకరాలు కేటాయించింది. ఇందులో ప్లాంట్ 139 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తున్నారు. తరువాత మరింత విస్తరణ జరిగే అవకాశాలు వున్నాయి. అంతే కాకుండా రిలయన్స్ తన ఇతర పారిశ్రామిక అవసరాలు కనిగిరి ప్రాంతాన్ని కూడా ఒక వ్యూహాత్మక ప్రాంతంగా ఎంచుకునే అవకాశాలు లేకపోలేదు. 15 వేల మంది శంఖుస్థాపన కార్యక్రమానికి హాజరు అవుతారని అంచనా వేస్తున్నామని, మంత్రులు, రిలయన్స్ ప్రతినిధులు, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ ప్లాంట్ ఏర్పాటుతో కనిగిరి భవిష్యత్తులో వలసలు, కరువు కాటకాలు లేని అభివృద్ధి చెందే నియోజకవర్గంగా మారబోతోందని ఉగ్రనరసింహారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎన్నికల హామీల అమలు దిశగా కూటమి ప్రభుత్వం

- రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.ధారునాయక్



అమరావతి (చైతన్యరథం): “సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే కూటమి ప్రభుత్వానికి మూడు స్తంభాలని రాష్ట్ర ఎస్టీసెల్ అధ్యక్షుడు ఎం.ధారునాయక్ వ్యాఖ్యానించారు. విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని గాడిన పెట్టాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందన్నారు. జగన్ తన ఐదేళ్ల పాలనలో రూ.9.74 లక్షల కోట్ల మేర అప్పులు చేసి పోయారని, వాటికి వడ్డీలు కట్టాల్సిన పరిస్థితి కూటమి ప్రభుత్వం పడిందని ధారునాయక్ మండిపడ్డారు. గత ప్రభుత్వం విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని వెనక్కి తీసుకెళ్లిందని, జరిగిన నష్టాన్ని అధిగమించి రాష్ట్రం అభివృద్ధి చెందేలా, ప్రజలకు సంక్షేమం అందించేలా కూటమి ప్రభుత్వం పాలన కొనసాగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో భాగంగా ఏప్రిల్ తొలివారంలో మెగాడీఎస్సీ 16,347 పోస్టులను నోటిఫికేషన్ విడుదల చేయబోతుందన్నారు. పాఠశాలలు ప్రారంభించే సమయానికి నియమాకాలు కూటమి ప్రభుత్వం పూర్తి చేయనుందని, గతంలో రాష్ట్రంలో 15 లక్షల టీచర్ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనన్నారు. రూ.861 కోట్లతో 20,000 కిలోమీటర్ల మేర గుంతలు పూడ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని, మే నెలలో తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ.15 వేలతో పాటుగా... అన్నదాత సుఖీభవ కింద మూడు విడతలలో రూ.5వేలు చొప్పున అందిస్తామన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలను ఆర్థికంగా ఉన్నత స్థితికి తీసుకొచ్చేందుకు వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూర్ అనే నినాదాన్ని కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. గిరిజనుల సంక్షేమంలో భాగంగా అరకు కాఫీని ప్రోత్సహించి ఐదేళ్లలో లక్ష ఎకరాల్లో సాగు చేపట్టిందని, సంక్షేమం, అభివృద్ధి అంటేనే కూటమి ప్రభుత్వమని ఎం. ధారునాయక్ వెల్లడించారు.

# తిరుమల క్షేత్రంలో బయటపడిన సేంద్రియ ఉత్పత్తుల బండారం



తిరుమల (చైతన్యరథం): కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వరుడు.. ఆపద మొక్కుల స్వామి. అందుకే క్షణం పాటు వెంకన్న దర్శనం దొరికితే చాలు అన్నది భక్తుల ఆశ. అందుకే ఎన్నో వ్యయ ప్రయాసలు లెక్క చేయక శ్రీవారి దర్శనం కోసం పరితపిస్తారు. శ్రీవారి నిత్య నైవేద్యాలు, ప్రసాదాల పరమ పవిత్రంగా భావిస్తుంటారు. అలాంటి ప్రసాదాల కోసం సరఫరా చేసిన సేంద్రియ ఉత్పత్తుల బండారం బయట పడింది. ఆర్గానిక్ సరుకుల వ్యవహారంలో డొంక కదిలింది. నిబంధనలకు విరుద్ధంగా దాతలకు ప్రయోజనాలు చేకూర్చినట్లు తేలడంతో టీటీడీ చర్యలు చేపట్టింది. ఇప్పటికే ఆర్గానిక్ ప్రసాదాల తయారీని నిలిపి వేసిన టీటీడీ అంతులేని ప్రయోజనాలను పొందిన దాతలకు చెక్ పెట్టింది. తిరుమల శ్రీవెంకటేశ్వరుడు అలంకార ప్రియుడే కాదు. మంచి భోజన ప్రియుడు కూడా. అందుకే వెంకన్నకు రోజు వివిధ రకాల నిత్య నైవేద్యాలు ప్రసాదాలు శ్రీవారి వంటశాలలో తయారవుతాయి. ఎంతో రుచి సువాసన భక్తులను నోరూరించేలా ఉంటాయి. అయితే అలాంటి ప్రసాదాల తయారీ లో గత ప్రభుత్వం అపచారం జరిగిందన్న కూటమి ప్రభుత్వం సేంద్రియ ఉత్పత్తుల సరఫరాలో జరిగిన లాలూచీని బయటపెట్టింది.

శ్రీ వెంకటేశ్వర నిత్య నైవేద్యాలకు ఆర్గానిక్ సరుకులను వాడాలని తీర్మానించిన గత ప్రభుత్వం, ఇందులో భాగంగానే అప్పట్లో రైతుల నుంచి సేంద్రియ ఉత్పత్తులను సేకరించింది. ఈ మేరకు నిర్ణయించి అమలు చేసింది. 2021లో ప్రకృతి వ్యవసాయం చేసే రైతులను ప్రోత్సహించి, సేంద్రియ ఉత్పత్తులతో వెంకన్న నిత్య నైవేద్యాలు తయారు చేసేందుకు టీటీడీ ఉపక్రమించింది. ఈ మేరకు తయారు చేసిన ప్రసాదాలు రుచిగా లేవన్న ఆరోపణలు అప్పట్లో వచ్చినా టీటీడీ పెద్దగా పట్టించుకోకుండానే ఆర్గానిక్ ఉత్పత్తులతోనే ప్రసాదాల తయారీ కొనసాగించింది. అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్గానిక్ ఉత్పత్తులతో తయారు చేస్తున్న ప్రసాదాలను నిలిపి వేసింది. ఈ వ్యవహారంపై టీటీడీ పాలక మండలి కూడా దృష్టి పెట్టింది. ఎవరి ప్రయోజనాల కోసం సేంద్రియ ఉత్పత్తులను ప్రసాదాల తయారీ కోసం వినియోగించారు. సరఫరా చేసిన వాళ్లకు, దాతలుగా ఆర్గానిక్ సరుకులు ఇచ్చిన వారికి సమకూర్చిన ప్రయోజనాలపై ఆరా తీసింది.

ఈ మేరకు గతేడాది అక్టోబర్ లో జరిగిన పాలక మండలిలోనే ఈ వ్యవహారం చర్చకు వచ్చింది. నాసిరకం సరుకులకు చెక్ పెట్టి ప్రసాదాల తయారీలో నాణ్యత పెంచిన టీటీడీ ఆర్గానిక్ ఉత్పత్తుల వ్యవహారంపై విజిలెన్స్ విచారణ నిర్వహించింది. గత ప్రభుత్వ హయంలో టీటీడీకి ఆర్గానిక్ సరుకులు సరఫరా చేసిన వారి వివరాలను సేకరించింది. పొందిన ప్రయోజనాలపై దృష్టి పెట్టిన విజిలెన్స్, ప్రకృతి వ్యవసాయం చేసి ఉత్పత్తులను టీటీడీకి సరఫరా చేసిన రైతులను ఆరా తీసింది. దీంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అమలాపురం కు చెందిన శ్రీనివాస సేవా ట్రస్ట్ పేరుతో ఓ స్వచ్ఛంద సంస్థ నిర్వాకం వెలుగు చూసింది. నిమ్మకాయల సత్యనారాయణ అనే వ్యక్తి సేంద్రియ ఉత్పత్తులను సరఫరా చేయడం ద్వారా అంతులేని ప్రయోజనాలు పొందినట్లు గుర్తించిన విజిలెన్స్ ఈ మేరకు లోతుగా దర్యాప్తు నిర్వహించింది. ప్రకృతి వ్యవసాయం చేసి టీటీడీకి సేంద్రియ ఉత్పత్తులను సరఫరా చేసిన రైతులు 85 మంది వరకు ఉన్నారని, వాళ్లను దాతలుగా గుర్తించి డొనేషన్ పాసు పుస్తకాలు జారీ చేసినట్లు గుర్తించింది. శ్రీవారికి రూ.10 లక్షలు డొనేషన్ చేసే దాతలకు ఇచ్చే ప్రివిలైజను కల్పించిన టీటీడీ ఈ మేరకు డొనేషన్ పాస్ పుస్తకాలులను జారీ చేసినట్లు విజిలెన్స్ గుర్తించింది. ఏడాదిలో మూడుసార్లు శ్రీవారిని వీఐపీ బ్రేక్ దర్శనం చేసుకునేందుకు ఛాన్స్ ఉన్న డొనేషన్ పాస్ పుస్తకాన్ని పొందిన సత్యనారాయణ ఈ వ్యవహారంలో కింగ్ పిన్‌గా గుర్తించింది. ప్రకృతి వ్యవసాయం చేసి సేంద్రియ ఉత్పత్తులను టీటీడీకి సరఫరా చేశామన్న రైతుల వద్దకే వెళ్లి వివరాలు సేకరించింది. ఇందులో చాలామంది రైతులు అలాంటి ఉత్పత్తులు సాగు చేయలేదని, కొందరు రైతులే కాదని తేలింది. దీంతో అవాక్కైనా టీటీడీ మూడు రోజుల క్రితం జరిగిన బోర్డు సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంది. టీటీడీకి సేంద్రియ సరుకుల పేరుతో నాసిరకం సరుకులు సరఫరా చేసినట్లుగా భావించింది.

# దర్శిలో మరో ఉన్నత విద్యామణిహారం... ఐటీ విద్య శాఖ మంత్రి నారా లోకేష్ హామీ



దర్శి (చైతన్యరథం) నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, యువ నాయకులు కడియాల లలిత్ సాగర్ లు గురువారం ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని తన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గంలోని అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాలపై లక్ష్మీ దంపతులు సుదీర్ఘంగా యువనేతతో చర్చించారు. నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ అంశాలపై ఆయనతో మాట్లాడారు. ఈ సందర్భంగా వెనుకబడిన దొనకొండ ప్రాంతంలో సోలార్ పార్క్‌ను ఏర్పాటు చేసేందుకు మన ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటన చేయడం పట్ల డాక్టర్ లక్ష్మీ దంపతులు లోకేష్ గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. దర్శి ప్రజల ఆకాంక్షల కనుగుణంగా మన కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాలకు మీరు అందిస్తున్న సహకారానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపేందుకు వచ్చినట్లు వారు పేర్కొన్నారు. ముఖ్యంగా దర్శి పట్టణంలో కురిచేడు రోడ్ లోని మోడల్ స్కూల్ పక్కన ఉన్న ఆరు ఎకరాలలో ప్రతిపాదనలో ఉన్న డిగ్రీ కాలేజీ, స్కూలు భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని కోరడం జరిగింది. ఈ మేరకు 17 కోట్ల అంచనాల ప్రతిపాదనను లోకేష్‌కి అందజేయడం జరిగింది అని లక్ష్మి వివరించారు. దీనిపై మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించినట్లు త్వరలో డిగ్రీ కాలేజీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు లక్ష్మీ తెలిపారు. అదే విధంగా అన్నా క్యాంటీన్ పునర్దరణ, ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ పనులు ముందుకు తీసుకువెళ్లడం, ఖాళీగా ఉన్న విద్యా శాఖలోని పోస్టుల భర్తీ, వివిధ పాఠశాలల భవనాల నిర్మాణం, నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై లోకేష్‌తో సుదీర్ఘంగా చర్చించినట్లు లక్ష్మీ వివరించారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి ఎద్దడికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మన కూటమి ప్రభుత్వంలో ప్రజలకు మేలు జరిగేందుకు నిధులు మంజూరు చేయాలని కూడా కోరినట్లు లక్ష్మి తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఇఫ్తార్ విందులో అబ్దుల్ అజీజ్



విజయవాడలోని ఏ ప్లస్ కన్వెన్షన్ హాల్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ విందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. కార్యక్రమంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ చంద్రబాబుకు పవిత్ర తెలుగు దివ్య ఖురాన్‌ను అందించారు. ఆయనతో కలిసి ఉపవాస విరమణ దీక్షలో పాల్గొన్న అనంతరం అందరితో కలిసి నమాజ్ చదివి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తదనంతరం ముస్లిం సోదరులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

# అభివృద్ధి ఎవరు చేశారో... నీళ్లు ఎవరు తెచ్చారో నిలదీయండి

## ●ఆత్మకూరు మండల ప్రజలకు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు



రాప్తాడు (చైతన్యరథం): ఆత్మకూరు మండలంలో ఎవరు అభివృద్ధి చేశారో..ఎవరు నీళ్లు తెచ్చారో వైసీపీ నాయకుల్ని ప్రజలు నిలదీసి అడగాలని రాప్తాడ ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆత్మకూరు మండలం తలుపూరులో నూతన రోడ్డును ఆమె ప్రారంభించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు గ్రామస్థులు, టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతపురం-కళ్యాణదుర్గం రోడ్డులో ఉన్న సెయింట్ యాన్స్ స్కూల్ నుంచి తలుపూరు గ్రామం వరకు 1.20కోట్ల నిధులతో నిర్మించిన బిటి, సీసీ రోడ్డును ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రచార సమయంలో రోడ్డు కావాలని అడిగిన విషయాన్ని గుర్తు చేశారు. రోడ్డు కచ్చితంగా వేయిస్తామని.. రోడ్డు వేశాకే గ్రామానికి వస్తానని చెప్పానని..ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు వేయించినట్టు చెప్పారు. పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లక్ష రూపాయల నిధులతో హై మాస్ లైట్స్ కూడా ఏర్పాటు చేసినట్టు వివరించారు. గ్రామాల్లో ఇటీవల వైసీపీ నాయకులు ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని.. ఇలాంటి వారిని గట్టిగా నిలదీయాల్సిన అవసరం ఉందన్నారు. అధికారంలో ఉండగా ఎలాంటి అభివృద్ధి చేయలేదని.. ఇప్పుడు నాయకులు ఇలా మాట్లాడటం ఏంటని ఆమె గట్టిగా నిలదీయాలన్నారు. గ్రామాల్లో కక్షలు సృష్టించే వారుంటారని అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

మనం చేసిన అభివృద్ధి గురించి చూపించాలన్నారు. మరోవైపు సంక్షేమ పథకాలు రాలేదన్న ఆలోచన మందిలో ఉందని.. ఎవరూ అపోహలు పెట్టుకోవద్దని కచ్చితంగా ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతిహామీని ఈ ప్రభుత్వం నెరవేరుస్తుందని స్పష్టం చేశారు. మరోవైపు ఈ ప్రాంతంలో ఎయిర్ పోర్టు వస్తుందని.. మీ భూములు తీసుకుంటారన్న ప్రచారం చేస్తున్నారన్నారు. కానీ ఇప్పటి వరకు ప్రభుత్వం అలాంటి ఆలోచన చేయలేదన్నారు. కలెక్టర్ల సమావేశంలో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు దీనికి గురించి ఎక్కడా చెప్పలేదన్నారు. మీరు ఎవరో చెప్పే పుకార్లు నమ్మవద్దని.. దీనిపై త్వరలోనే కలెక్టర్‌ను కలిసి స్పష్టత ఇస్తామని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# తప్పుడు రాతలు రాస్తే... కేసులు పెడతాం : భూమా అఖిల ప్రియ



కర్నూలు (చైతన్యరథం): వైసీపీ నాయకులు, ఎమ్మెల్యేలు చికెన్ సెంటర్ల నుంచి కేజీకి రూ.10 వసూలు చేస్తున్నారని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆరోపించారు. పేపర్లో వచ్చే ధరకే చికెన్ ఇప్పిస్తామని గతంలో ప్రెస్మీట్లో చెప్పానని, దాని కోసం పోరాటం చేస్తుంటే.. కమీషన్ తీసుకుంటున్నానంటూ సాక్షి పేపర్‌లో నీచంగా రాస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు కర్నూలులోని వారి కార్యాలయం ఎదుట కోళ్లతో వినూత్న నిరసన తెలిపారు. ఎలాంటి ఆధారాలు లేకుండా పూర్తి అవాస్తవాలు రాసి.. ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. "ఒకవేళ వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండి.. వారిపై వ్యతిరేకంగా వార్తలు రాస్తే.. మీడియా ఆఫీస్ కు వచ్చి ధ్వంసం చేసేవాళ్లు. కానీ, మా ప్రభుత్వంలో నిరసన తెలపాలంటే దీనికన్నా వేరే మార్గం దొరకలేదు. అందుకే వారి కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగాం. మేం అధికారంలోకి రాకముందు నంద్యాలతో కేజీ చికెన్ ధర రూ.250 నుంచి రూ.280 ఉండేది. కానీ, టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆళ్లగడ్డలో చికెన్ ధర రూ.150 నుంచి రూ.170 ఉంది. మేం అవినీతి చేసి ఉంటే ఇంకా రేటు పెరగాలి తప్ప.. ఎందుకు తగ్గుతుంది? తప్పుడు రాతలు రాస్తే కేసులు పెడుతున్నాం. కోర్టులకెళ్తున్నాం. అందుకే కక్షపూరితంగా మాపై నీచపు రాతలు రాస్తున్నారు" అని అఖిల మండిపడ్డారు.

ఆడుదాం ఆంధ్రా పేరుతో అవినీతి

గత వైసీపీ ప్రభుత్వంలో ఆడుదాం ఆంధ్రా పేరుతో భారీగా అవినీతి జరిగిందని కొద్దిరోజుల క్రితం భూమా అఖిల ప్రియ అన్నారు. వైసీపీ హయాంలో 120 కోట్ల రూపాయలతో క్రీడలు నిర్వహించామని గొప్పలు చెప్పుకున్నారని, క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం అందించలేదని మండిపడ్డారు. పబ్లిసిటీ కోసం ఏకంగా 35 కోట్ల రూపాయలు ఖర్చు చేశారన్నారు. ఆటల్లో గెలుపొందిన వారికి ఇంకా నగదు ప్రోత్సాహకాలు ఇవ్వలేదని పేర్కొన్నారు. కోట్లు ఖర్చు చేశామని చెబుతున్నారే గానీ, వాటి వివరాలు ఇవ్వడం లేదని అన్నారు. విశాఖ పట్టణంలో నిర్వహించిన ముగింపు వేడుకల్లో కూడా పెద్ద ఎత్తున నిధుల దుర్వినియోగం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృత్తంగా తీసుకెళ్లాలి

తిరుపతి (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ఇవ్వడం జరుగుతుందని, వాటిని ప్రజల్లోకి విస్తృత తీసుకువెళ్లి ప్రచారం కల్పించడంలో టీఎన్టీయూసీ ముఖ్య భూమిక పోషించాలని టీఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు పిలుపునిచ్చారు. పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని, రాబోయే రోజుల్లో అందరికి మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. గురువారం చిత్తూరు పార్లమెంట్ పరిధిలో నిర్వహించిన టీఎన్టీయూసీ కమిటీ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావుతో కలిసి పాల్గొన్నారు. టీఎన్టీయూసీని రాష్ట్ర వ్యాప్తంగా బలోపేతం చేయడానికి మీ అందరి సహకారం కావాలని కోరారు. ఆటో, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ లకు జిల్లా, నగర, మండల కమిటీలను త్వరగా ఏర్పాటు చేయాలని, స్థానికంగా ఉన్న ప్రతి పరిశ్రమలో మన యూనియన్ ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలి రఘు రామరాజు పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజక కార్పోరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర, టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిందూజా, రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మీపతి నాయుడు మలిఖార్జునరావు, అధికార ప్రతినిధి సుబ్రమణ్యం, కార్యదర్శి, దేవళ్ళ శ్రీను, తులసిరామ్, బాల సుబ్రమణ్యం జిల్లా కమిటీ నాయకులు నియోజక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### తిరుపతి ఆటో డ్రైవర్‌పై దాడిని ఖండిస్తున్నాం

తిరుపతి జిల్లాలోని రేణిగుంట రైల్వేస్టేషన్ వద్ద ఆటో డ్రైవర్‌పై గురువారం దాడి జరిగింది. శ్రీవారి భక్తురాలు ఆటోలోనే ఉండగా డ్రైవర్‌పై కొంతమంది వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. రైల్వే స్టేషన్ పార్కింగ్ కాంట్రాక్టర్‌కు సంబంధించిన అనుచరులు ఈ దాష్టికానికి పాల్పడినట్లు సమాచారం. రూ.30ల పార్కింగ్ ఫీజు కట్టాల్సిందే అంటూ ఆటోని అడ్డుకొని కాంట్రాక్టర్ అనుచరులు బీభత్సం సృష్టించారు. ఈ దాడి జరగడంతో ఆటోలో ఉన్న మహిళా ప్రయాణికురాలు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. ఘటనపై టీఎన్టీయూసీ నేతలు స్పందించారు. దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఈ దాడిని ఖండిస్తున్నామని అన్నారు.

# 50డివిజన్లు, 4పంచాయతీల్లో.. టీడీపీ జెండా ఎగరాలి

## ●పార్టీ శ్రేణులకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపు



అనంతపురం (చైతన్యరథం): అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని 50డివిజన్లు, నాలుగు పంచాయతీల్లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున టీడీపీ జెండా ఎగరాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. మార్చి 29న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఉన్న నేపథ్యంలో విదేశాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి..అర్బన్ లోని టీడీపీ ముఖ్య నేతలతో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కావడంతో ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. 50డివిజన్లు, నాలుగు పంచాయతీల టిడిపి నాయకులు ఈ బాధ్యతను తీసుకోవాలని సూచించారు. ప్రతి చోట టీడీపీ జెండా ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమాలలో పార్టీలోని కార్యకర్త దగ్గర నుంచి ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. దేశ రాజకీయాల్లో టీడీపీకి ఉన్నంత కార్యకర్తల బలం మరే పార్టీకి లేదని.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమాజంలో రాష్ట్రం అభివృద్ధి బాట పట్టిందన్నారు. మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరింత బలపడిందన్నారు. ఆవిర్భావ దినోత్సవం రోజున నిర్వహించే కార్యక్రమాల్లో అనంతపురం అర్బన్ నియోజవర్గం రాష్ట్రంలో హైలెట్‌గా నిలవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# కోడుమూరు ఎస్సీ హాస్టల్ ఘటన బాధాకరం

## ●ప్రభుత్వ హాస్టళ్లపై పర్యవేక్షణ పెంచాలి

## ●నల్లమాడ మండల కేంద్రంలోనిన హాస్టళ్లను తనిఖీ చేసిన మండల టీడీపీ యువ నాయకులు



నల్లమాడ (చైతన్యరథం): కర్నూలు జిల్లా కోడుమూరు ఎస్సీ హాస్టల్‌లో జరిగిన దారుణ ఘటన తమను ఎంతగానో కలచి వేసిందని పుట్టపర్తి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మంజు రెడ్డి అన్నారు. నల్లమాడ మండల కేంద్రంలో హాస్టళ్లను మంజు రెడ్డితో కలసి మండల టీడీపీ యువ నాయకులు మంగళవారం రాత్రి తనిఖీ చేశారు. ప్రభుత్వ హాస్టళ్లపై పర్యవేక్షణ పెంచాలని, విద్యార్థుల మధ్య స్నేహపూర్వక వాతావరణం పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మంజు రెడ్డి అధికారులను కోరారు. ఏడో తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థులపై సీనియర్ విద్యార్థి విచక్షణారహితంగా దాడి చేశాడని, ఇంత అమానుషంగా కొడుతుంటే హాస్టల్ నిర్వాహకులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ ఘటన వారం రోజుల కిందట జరిగినా ఎందుకు బయటకు రాలేదని ప్రశ్నించారు. ముమ్మందు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదన్న ఉద్దేశంతో హాస్టళ్లను తనికీ చేసినట్లు యువ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే తమకు తెలియజేయాలని వారి ఫోన్ నంబర్లను విద్యార్థులకు ఇచ్చారు. ఇలాగే టీడీపీ యువ నాయకులు అందరూ వారి వారి మండలలోని హాస్టళ్లను సందర్శించి అక్కడ చదువుకొంటున్న విద్యార్థులకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కె మంజు రెడ్డి, జుబేర్ ఖాన్, సర్పంచ్ కుమారుడు నితీష్ కుమార్, ఐటీడీపీ నాయకులు గడ్డం తేజ , మహేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య లేకుండా చూడాలి



కడప (చైతన్యరథం): వేసవిలో తాగు నీటి సమస్య తలెత్తకుండా చూడాలని జడ్పీ సీఈవో ఓబుళమ్మ అధి కారులను ఆదేశించారు. గండికోట ప్రాజెక్టు వద్ద సీపీడబ్ల్యూఎస్ స్కీ మ్‌ను, పంప్‌హౌస్‌ను, అందులోని మోటర్‌లను పరిశీలించారు. చిన్నచిన్న మరమ్మతులు వస్తే పంచాయతీ నిధుల నుంచి వాడుకోవాలని కార్యదర్శులకు సూ చించారు. పెద్దసమస్య వస్తే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. పైపులైన ద్వారా లీకేజీలు లేకుండా చూడాలని అధికా రులను కోరారు. పలు గ్రామాలకు నీరు అందించే సీపీడబ్లూఎస్ వాటర్ స్కీమ్ ద్వారా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు.

# అక్రమ చొరబాటుదారులపై కఠినవైఖరి

**- లోక్‌సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టీకరణ**

**- ఇమ్మిగ్రేషన్స్ అండ్ ఫారినర్స్ బిల్లు-2025కు ఆమోదం**

న్యూఢిల్లీ: దేశ భద్రతను పటిష్టం చేసేందుకే ఇమ్మిగ్రేషన్ బిల్లు తీసుకొచ్చామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ఇమ్మిగ్రేషన్స్ అండ్ ఫారినర్స్ బిల్లు-2025కు లోక్‌సభ గురువారం ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి అమిత్ షా మాట్లాడారు. విద్యా, వ్యాపార పరంగా భారత్‌లోకి విదేశీయులను ఆహ్వానిస్తామన్నారు. కానీ, దురుద్దేశంతో దేశంలోకి ప్రవేశించే వారి పట్ల కఠిన వైఖరితో ఉంటామని హెచ్చరించారు. విద్యా, వైద్యం, పర్యాటకం, వ్యాపారం చేయాలనుకునే విదేశీయులకు భారత్ రావాలనుకుంటే కేంద్ర ప్రభుత్వం ఆహ్వానం పలుకుతుంది. దేశాభివృద్ధికి సహకరించే వారికి మేము ఎల్లప్పుడు సహకరిస్తాం. కానీ, దురాలోచనతో దేశంలోకి ప్రవేశించి.. హాని కలిగించాలనుకునే వారి పట్ల మోదీ సర్కారు కఠిన వైఖరి అవలంబిస్తుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని దేశంలో అడుగు పెట్టనివ్వం. అలాంటి వారికి భారత దేశం ధర్మశాల కాదని గుర్తు పెట్టుకోవాలని అమిత్ షా హెచ్చరించారు.



భారత్ సందర్శించే ప్రతి విదేశీయుడి గురించిన మొత్తం సమాచారాన్ని సేకరించేందుకు ఈ బిల్లు ఉపకరిస్తుందని అమిత్ షా తెలిపారు. ఆక్రమంగా మయన్మార్ నుంచి దేశంలోకి వచ్చే రోహింగ్యాలు, బంగ్లాదేశీయుల సంఖ్య పెరిగిపోయిందని.. వ్యక్తిగత ప్రయోజనాలతో లోనికి రానిస్తే అది భారత్‌కు సురక్షితం కాదని హితవు పలికారు. ఇమ్మిగ్రేషన్ బిల్లు దేశ భద్రతను పటిష్టం చేయడంతో పాటు 2047 నాటికి భారత్‌ను ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుకునేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పశ్చిమ బెంగాల్‌లోని అధికార పార్టీ టీఎంసీపై అమిత్ షా తీవ్ర ఆరోపణలు చేశారు.

***మమత ప్రభుత్వం వారికి సహకరిస్తోంది...***

సీఎం మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ప్రభుత్వం అక్రమ చొరబాట్లపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. చొరబాట్లను నివారించేందుకు కంచె ఏర్పాటు కోసం ఆ ప్రభుత్వం భూమిని కేటాయించలేకపోయింది. వారు చొరబాటుదారులపై దయ చూపుతున్నారు. అందుకే 450 కిలోమీటర్ల సరిహద్దులో కంచె వేసే పనులు పూర్తి కాలేదు. ఆక్రమ వలసదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఆధార్ కార్డులు అందించి వివిధ ప్రాంతాల్లో వారికి సౌకర్యాలు కల్పిస్తోంది. దక్షిణ 24 పరగణాల జిల్లాలో అధిక సంఖ్యలో ఆధార్ కార్డులను గుర్తించాం. కానీ ప్రజలు చింతించాల్సిన అవసరం లేదు. వచ్చే ఏడాది బెంగాల్‌లో భాజపా ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందని ధీమా వ్యక్తం చేశారు.

## చైనాతో రాబోయే రోజుల్లోనూ సమస్యలుంటాయి

**- విదేశాంగ మంత్రి జై శంకర్**



న్యూఢిల్లీ: దశాబ్దాలుగా ఉద్రిక్తతలు కొనసాగుతున్న భారత్, చైనా సంబంధాల్లో రాబోయే కాలంలోనూ కొన్ని సమస్యలు ఉంటాయని విదేశాంగ మంత్రి ఎస్. జై శంకర్ అంచనా వేశారు. అయితే వాటిని పరిష్కరించే మార్గాలు కూడా ఉన్నాయన్నారు. 2020లో సరిహద్దుల్లోని గాల్వన్ లోయలో జరిగిన సంఘర్షణ గురించి మాట్లాడుతూ అది వాంఛనీయం కాదన్నారు. ఆసియా సొసైటీ నిర్వహించిన ఒక కార్యక్రమంలో జై శంకర్ మాట్లాడారు. 2020లో తూర్పు లద్దాక్‌లోని గాల్వన్ బోయలో భారత్, చైనా సైన్యాల మధ్య జరిగిన ఘర్షణతో రెండు దేశాల సంబంధాలు బాగా దిగజారిపోయాయి. అనాడు వాస్తవాధీన రేఖ వెంబడి యధాతథ స్థితిని మార్చడానికి డ్రాగన్ ప్రయత్నించడమే అందుకు కారణం. ఆ ఘటనలో దాదాపు 5 దశాబ్దాల తర్వాత రెండు దేశాల సరిహద్దుల్లో తొలిసారిగా ప్రాణనష్టం సంభవించింది. మనవైపు 30 నుంది సైనికులు వీరమరణం పొందారు. దాంతో దేశంలో చైనా వ్యతిరేక సెంటిమెంట్ భగ్గుమంది. దీనిని ఉద్దేశించి తాజాగా జరిగిన కార్యక్రమంలో జై శంకర్ మాట్లాడారు. అది సమస్యలను పరిష్కరించే తీరు కాదని తేల్చిచెప్పారు. 2024 అక్టోబర్ నుంచి రెండు దేశాల సంబంధాల్లో కాస్త పురోగతి కనిపించింది. 2020లో జరిగిన నష్టం నుంచి బయటకు వచ్చేందుకు దశలవారీగా ప్రయత్నాలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఆ తర్వాత ఇరువర్గాల మధ్య పలు దశల్లో మిలిటరీ, దౌత్యపరమైన చర్చలు జరిగాయి. వాటి ఫలితంగా ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ గత అక్టోబర్లో ఇరుదేశాలు కీలక గస్తీ ఒప్పందం కుదుర్చుకున్నాయని మంత్రి తెలిపారు.

ఇక.. సరిహద్దుల్లో సహకారం పునరుద్ధరణ. సమర్థ నిర్వహణ, నదుల సమాచారం ఇచ్చిపుచ్చుకోవడం. కైలాస్ మానససరోవర్ యాత్ర వంటి అంశాలపై భారత్-చైనా ఇటీవల బీజింగ్ లో తాజాగా చర్చించాయి. ఇరుదేశాల సరిహద్దు వ్యవహారాలపై సంప్రదింపులు, సమన్వయంపై వర్కింగ్ మెకానిజం ఫ్రేమ్ వర్క్(డబ్ల్యూఎంసీసీ) సమావేశంలో పలు అంశాలు ప్రస్తావనకు నచ్చాయి. ఒకవైపు చర్చలు జరుపుతూనే మరోవైపు చైనా తన కుయుక్తులను ప్రదర్శిస్తోంది. మరోసారి కవ్వింపులకు పాల్పడింది. లద్దాక్ భూభాగంలోని కొన్ని ప్రాంతాల్లో కౌంటీలను ఏర్పాటు చేస్తోంది. దీనిపై కేంద్రం స్పందించింది. చైనా రెండు కొత్త కౌంటీలను ఏర్పాటు చేస్తున్న విషయం మా దృష్టికి వచ్చింది. కౌంటీల్లోని కొన్ని భాగాలు లద్దాక్ పరిధిలోకి వస్తాయి. భారత భూభాగాలను ఆక్రమించడాన్ని మేం ఎన్నటికీ అంగీకరించబోం భారత సార్వభౌమాధికారానికి సంబంధించి మా దీర్ఘకాల, స్థిరమైన వైఖరిపై ఈ కౌంటీల ఏర్పాటు ఎలాంటి ప్రభావం చూపించదు. ఈ చర్యలు.. చైనా చేపడుతున్న బలవంతపు లక్షమణలకు చట్టబద్ధతను కల్పించలేవని కేంద్రం స్పష్టం చేసింది. సరిహద్దుల్లో మౌలిక సదుపాయాల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపింది.

## భారత్‌లో 2000 వీసా అపాయింట్‌మెంట్లు రద్దు

***- అమెరికా దౌత్యకార్యాలయం ప్రకటన***




న్యూఢిల్లీ: భారత్‌లోని అమెరికా దౌత్య కార్యాలయం.. 2000 వీసా అపాయింట్‌మెంట్లను రద్దు చేసినట్లు ప్రకటించింది. మోసపూరిత కార్యకలాపాలతో సంబంధం ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పింది. అపాయింట్‌మెంట్ వ్యవస్థలో ఓ భారీ లోపాన్ని గుర్తించినట్లు దౌత్య కార్యాలయం వెల్లడించింది. ఇవి మొత్తం 'బాట్స్' ద్వారా వచ్చినట్లు గుర్తించామని పేర్కొంది. ఈ విషయాన్ని ఎక్స్ పోస్టులో పేర్కొంది. బాట్స్ చేసిన 2,000 వీసా అపాయింట్‌మెంట్లను భారత్‌లోని కాన్సులర్ బృందం రద్దు చేస్తోంది. మా షెడ్యూలింగ్ విధానాలను ప్రభావితం చేసే ఏజెంట్స్, ఫిక్సర్లను ఏమాత్రం సహించం. ఈ అపాయింట్‌మెంట్లను రద్దు చేయడంతోపాటు.. అనుబంధ ఖాతాలకు షెడ్యూలింగ్ అధికారాలను సస్పెండ్ చేస్తున్నాం. మోసాల నిర్మూలనకు మా ప్రయత్నాలు కొనసాగుతాయి. వాటిని ఏమాత్రం సహించబోమని ఆ పోస్టులో స్పష్టం చేసింది.

అమెరికా బిజినెస్, విజిటర్స్, బీ1, బీ2, స్టూడెంట్ వీసాలకు అపాయింట్‌మెంట్ల కోసం సుదీర్ఘ సమయం వెయింటింగ్ ఉంటుందన్న విషయం తెలిసిందే. కానీ, ఏజెంట్లకు డబ్బులు చెల్లిస్తే మాత్రం కేవలం నెల రోజుల్లోనే అపాయింట్‌మెంట్లు దొరకడం పర్యాటక రంగంలో సర్వసాధారణం. ఇందుకోసం ఒక్కో వీసా దరఖాస్తుదారుడి నుంచి రూ.30,000 నుంచి రూ.35,000 వరకు ఏజెంట్లు వసూలు చేస్తారు. సాధారణంగా వీసా దరఖాస్తుదారుడు సొంతంగా అప్లికేషన్ పంపిస్తే సమీప భవిష్యత్తులో అపాయింట్ మెంట్ డేట్లు లభించవు. కానీ, ఏజెంట్లు కొన్నిరకాల ప్రత్యేకమైన బాట్స్‌ను వినియోగించి స్లాట్లను బ్లాక్ చేస్తారు. 2023లో బీ1, బీ2 అపాయింట్‌మెంట్ల గడువు 999 రోజుల మార్కును చూపించింది. దీంతో భారతీయ దరఖాస్తుదారుల కోసం ఫ్రాంక్‌ఫర్ట్, బ్యాంకాక్, ఇతర ప్రదేశాల్లో అమెరికా అపాయింట్‌మెంట్లను తెరవాల్సి వచ్చింది. మూడేళ్ల క్రితం వీసా వెయిటింగ్ సమయం చాలా ఎక్కువగా ఉన్న విషయాన్ని భారత్ ప్రభుత్వం అమెరికా దృష్టికి తీసుకెళ్లింది. దీనిని సీరియస్‌గా తీసుకున్న అమెరికా ప్రభుత్వం వెయిటింగ్ సమయాన్ని గణనీయంగా తగ్గించింది. తాజాగా ఇప్పుడు బాట్స్ వినియోగాన్ని అడ్డుకోవడంపై దృష్టి పెట్టింది.

**రూ.10 లక్షల కోట్ల వ్యయంతో..**

## నాలుగు లైన్లుగా 25 వేల కి.మీ రహదారులు

**- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి**



న్యూఢిల్లీ: దేశంలో 25 వేల కిలోమీటర్ల మేర రెండు లైన్ల జాతీయ రహదారులను నాలుగు లైన్లుగా మారుస్తామని కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. రూ.10 లక్షల కోట్ల వ్యయంతో ఈ పనులు చేపడతామని, తద్వారా రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుముఖం పడతాయన్నారు. లోక్‌సభలో గురువారం మంత్రి మాట్లాడుతూ.. రూ.6లక్షల కోట్లతో 16వేల కి.మీ జాతీయ రహదారులను ఆరు లైన్లుగా మార్చుతామన్నారు. రూ.10లక్షల కోట్లతో 25వేల కి.మీ మేర రెండు లైన్ల జాతీయ రహదారులను నాలుగు లైన్లుగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. వీటికి సంబంధించి డీపీఆర్‌లు సిద్ధమవుతున్నాయి. రెండేళ్లలో పనులు పూర్తవుతాయని భావిస్తున్నామని నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇస్తున్నామని, అవి పూర్తైన తర్వాత రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందన్నారు. మరోవైపు దేశంలో ఏటా 4.8లక్షల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని కేంద్ర మంత్రి గడ్కరీ ఇటీవల వెల్లడించారు. వీటిలో 18 నుంచి 45 ఏళ్ల వయసు కలిగిన 1.88లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. ఈ ప్రమాదాల కారణంగా దేశ జీడీపీ ఏటా 3శాతం నష్టపోతోందన్నారు. 2030 నాటికి ఈ ప్రమాదాల సంఖ్యను సగానికి తగ్గించే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

## రన్యారావు బెయిల్ పిటిషన్ తిరస్కరణ

బెంగళూరు: బంగారం స్మగ్లింగ్ కేసులో అరెస్టయిన కన్నడ నటి రన్యారావు బెయిల్ పిటిషన్‌ను బెంగళూరులోని సెషన్స్ కోర్టు తిరస్కరించింది. దీనిపై గురువారం విచారణ జరిపిన కోర్టు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. అయితే.. బెయిల్ కోసం ఆమె హైకోర్టును ఆశ్రయించే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం తమ కస్టడీలో ఉన్న రన్యారావును అధికారులు విచారిస్తున్నారు.

**గోల్డ్ డీలర్ అరెస్టు..**

రన్యారావు కేసులో మరో వ్యక్తిని అధికారులు తాజాగా అరెస్టు చేశారు. సాహిల్ జైన్ అనే వ్యక్తి గోల్డ్ డీలర్‌గా వ్యవహరించాడు. నటి ఆక్రమంగా బంగారాన్ని రవాణా చేసేందుకు ఇతడు సహకరించాడు. అంతేకాకుండా, గతంలోనూ రెండు సార్లు ఆమెకు సహాయం చేశాడని డైరెక్టరేట్ అఫ్ రెవిన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారుల దర్యాప్తులో తేలింది. అందుకు సంబంధించిన ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. కాగా.. దుబాయ్ నుంచి అక్రమంగా 14 కేజీలకు పైగా బంగారం తరలిస్తుండగా.. ఎయిర్‌పోర్టులో రన్యారావును ఇటీవల అధికారులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటివరకు ఈ కేసులో ముగ్గురిని అధికారులు అరెస్టు చేశారు. తరుణ్ రాజ్‌కు ఏ2గా.. మరో వ్యాపారి అయిన సాహిల్ జైన్ ఏ3గా కస్టడీలోకి తీసుకున్నారు.

## కాశ్మీర్‌లోయలో త్వరలో వందేభారత్ పరుగులు

**- ఏప్రిల్ 19న ప్రారంభించనున్న ప్రధాని మోదీ**

శ్రీనగర్: కాశ్మీర్ లోయలో వందేభారత్ తొలిసారి రైలు సర్వీసు అందుబాటులోకి రానుంది. ఏప్రిల్ 19న కట్రా-శ్రీనగర్ మధ్య ప్రత్యేక వందేభారత్ ఎక్స్‌ప్రెస్ సర్వీసును ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. సర్వీసు ప్రారంభించిన తర్వాత కట్రాలో జరిగే బహిరంగ సభలో ప్రధాని పాల్గొననున్నారు. జమ్మూకశ్మీర్‌లోని చీనాబ్ నదిపై నిర్మించిన ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన రైల్వే వంతెనను కూడా ప్రధాని సందర్శించనున్నారని సమాచారం. తొలుత ఈ రైలు కట్రా నుంచి శ్రీనగర్ మధ్య నడవనుందని, జమ్ము రైల్వే స్టేషన్ విస్తరణ పనులు పూర్తయిన తర్వాత జమ్ము-శ్రీనగర్ మధ్య దాని సేవలు పొడిగిస్తారని తెలుస్తోంది.

ఇదిలాఉంటే ఇంజినీరింగ్ అద్భుతమైన చీనాబ్ వంతెనపై ఇటీవల తొలిసారి వందే భారత్ రైలు పరుగులు పెట్టింది. ఈ సెమీ హైస్పీడ్ వందేభారత్ రైలు టయల్ రన్‌ను భారత రైల్వే నిర్వహించింది. కట్రాలోని శ్రీమాతా వైష్ణోదేవి రైల్వేస్టేషన్ నుంచి శ్రీనగర్ వరకు వందేభారత్ రైలు ప్రయాణించింది. ఈ మార్గమధ్యంలో చీనాబ్ నది పై నిర్మించిన వంతెన ప్రధాన ఆర్చ్‌పై రైలు పరుగులు పెడుతున్న దృశ్యాలు వీక్షకులను ఆకట్టుకుంటున్నాయి. కశ్మీర్ లోయలోని అతిశీతల వాతావరణ పరిస్థితులను తట్టుకునేలా ఈ వందే భారత్ రైలును ప్రత్యేకంగా రూపొందించారు. నీరు గడ్డ కట్టకుండా ఉంచేలా అత్యాధునిక హీటింగ్ వ్యవస్థలను ఇందులో ఏర్పాటుచేశారు.



# త్వరలో.. భారత్‌కు పుతిన్

**- ప్రధాని మోదీ ఆహ్వానం మేరకు పర్యటన**



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ త్వరలో భారత్‌లో పర్యటించనున్నారు. భారత్ పర్యటనకు రావాల్సిందిగా ప్రధాని మోదీ చేసిన ఆహ్వానాన్ని తమ దేశాధినేత పుతిన్ అంగీకరించినట్టు రష్యా విదేశాంగశాఖ మంత్రి సెర్గీ లావ్రోవ్ వెల్లడించారు. "రష్యా అండ్ ఇండియా: టువర్డ్ ఏ బైలాటరల్ అజెండా" పేరుతో రష్యన్ ఇంటర్నేషనల్ అఫైర్స్ కౌన్సిల్ నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో లావ్రోవ్ మాట్లాడుతూ.. ఈ పర్యటన కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. భారత ప్రధానిగా మూడోసారి బాధ్యతలు చేపట్టిన ప్రధాని మోదీ.. తొలి అంతర్జాతీయ పర్యటన రష్యాలో చేసిన విషయాన్ని లావ్రోవ్ గుర్తుచేశారు. ఇప్పుడు తమవంతు వచ్చిందన్నారు. అయితే, పర్యటన తేదీలను మాత్రం ఆయన వెల్లడించలేదు. ఇదిలాఉంటే, ప్రధాని మోదీ గతేడాది జులైలో రష్యాలో పర్యటించారు. ఐదేళ్ల వ్యవధి తర్వాత అక్కడ పర్యటించడం అదే తొలిసారి. అంతకుముందు 2019లో రష్యాలోని వ్లాదివోస్టోక్ నగరంలో నిర్వహించిన ఆర్థిక సదస్సులో మోదీ పాల్గొన్న సంగతి తెలిసిందే. ఇటీవల రష్యా పర్యటన సందర్భంగా భారత్‌కు రావాలని పుతిన్‌ను మోదీ ఆహ్వానించారు. అమెరికా నుంచి టారిఫ్ ముప్పు, ఉక్రెయిన్-రష్యా యుద్ధం ముగింపునకు సంప్రదింపులు జరుగుతోన్న సమయంలో పుతిన్ భారత్‌లో పర్యటించనుండటం ప్రాధాన్యం సంతరించుకుంది.

# మనిషికి పంది కాలేయం

**చైనా వైద్యరంగంలో అరుదైన ప్రయోగం**



వైద్యరంగంలో మరో అరుదైన ప్రయోగం. బ్రెయిన్ డెడ్ మనిషి శరీరంలో పంది కాలేయాన్ని అమర్చారు. ఈ మేరకు చైనా వైద్యులు ప్రకటించారు. భవిష్యత్తులో రోగుల ప్రాణాలు కాపాడేందుకు ఈ ప్రయత్నం దోహదపడుతుందని భావిస్తున్నట్టు తెలిపారు. మానవ శరీరంలోకి సరిపోయేలా జన్యు సవరణలు చేసిన ఓ పంది కాలేయాన్ని వైద్యులు సేకరించారు. బ్రెయిన్ డెడ్ అయిన మానవ శరీరంలోకి దాన్ని మార్పిడి చేశారు. గతంలోనూ అమెరికా వైద్యులు పంది మూత్రపిండాలు, గుండెను విజయవంతంగా అమర్చారు. అయితే.. ప్రపంచవ్యాప్తంగా కాలేయదాతలకు భారీగా డిమాండ్ పెరుగుతోంది. ఈ పరిణామాల దృష్ట్యా వైద్యులు మానవులకు ఈ సమస్యనుంచి ఉపశమనం కల్పించేందుకు పరిశోధనలు చేస్తున్నారు.

"జన్యు సవరణలు చేసిన పందుల అవయవాలను.. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు తాత్కాలిక ఉపశమనాన్ని కల్పించే అవకాశం ఉంటుంది. మళ్లీ మానవ కాలేయ దాత దొరికేంతవరకు ఆ రోగికి ఎలాంటి ఇబ్బందిలేకుండా ఉపయోగపడు తుంది. 10 రోజులపాటు ఆ వ్యక్తి వైద్యుల పర్యవేక్షణలో ఉంటారు. పంది కాలేయం పనితీరు.. మానవ శరీరం ప్రతిస్పందనను మా వైద్య బృందం పరిశీలిస్తుంది. ఇప్పటివరకు కాలేయం పనితీరు సక్రమంగా జరుగుతోంది" అని చైనాలోని జియాన్‌లో నాల్గవ మిలిటరీ మెడికల్ యూనివర్సిటీ వైద్యులు తాజా ప్రకటనలో పేర్కొన్నారు. కాలేయ సంబంధ వ్యాధులతో బాధపడేవారికి ఈ ప్రయోగం ఎంతో మేలు చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. గతంలో ఓ వ్యక్తికి అమెరికా వైద్యులు పంది గుండెను విజయవంతంగా అమర్చారు. సర్జరీ తర్వాత అతడు 40 రోజుల వరకూ బాగానే ఉన్నారు. అనంతరం ఆ గుండె వైఫల్యం చెందడంతో మృతి చెందారు. ఈ విషయాన్ని యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్ స్కూల్ ఆఫ్ మెడిసన్ అధికారికంగా ప్రకటించింది. తాజాగా చైనా వైద్యులు చేసిన ఈ ప్రయత్నాలు ఎంతవరకు ఫలిస్తాయనే అంశం ఆసక్తికరంగా మారింది.

# సంప్రదాయ రాయబారులకు ఆధునిక మొబైల్స్ చెక్!



ఒకప్పుడు -ఒక దేశంతో మరో దేశం చర్చలు జరపాలంటే పెద్ద తతంగం నడిచేది. ముందుగా దౌత్య రాయబారులు ఆయా దేశాల్లో పర్యటించి.. పరిస్థితిని సానుకూలపర్చి.. ఆ తరువాతగానీ దేశాధ్యక్షుడో, కీలక ప్రతినిధో ఆ దేశంలోకి అడుగుపెట్టే పరిస్థితి ఉండేది కాదు. ఇప్పుడు కాలం మారింది. అరచేతికి ఆరోవేలుగా మొబైల్ వచ్చిచేరింది. టీ బ్రేక్ టైంలోనే -అంతర్జాతీయ వ్యవహారాలను సైతం చక్కదిద్దుకునే పరిస్థితి వచ్చింది. కొన్నాళ్ల క్రితం..

ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతుంటే.. ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్‌నుంచి కాల్ వచ్చింది. కొద్దిసేపు పక్కకువెళ్లి మాట్లాడి.. పావుగంట తర్వాత ఫోన్ చేస్తానని తిరిగి విలేకర్ల వద్దకు వచ్చారు. తర్వాత జెలెన్ స్కీ మాట్లాడుతూ.. తాను రోజుకు ఒకసారైనా మేక్రాన్‌తో మాట్లాడతానని చెప్పుకున్నారు. ప్రపంచ నాయకుల మధ్య మొబైల్ ఫోన్లు కొత్త దౌత్యమార్గాలకు తలుపులు తెరిచాయనడానికి ఇదొక పెద్ద ఉదాహరణ. నేరుగా సంభాషణలు, ఆకస్మిక కాల్స్‌కు, వేగంగా చర్చలు జరిపేందుకు ఇవి ఉపయోగపడుతున్నాయని మేక్రాన్ సహాయకు డు ఒకరు వెల్లడించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు దాదాపు ప్రతిరోజూ జెలెన్‌స్కీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో సంభాషిస్తున్నట్టు చెప్పారు. బ్రిటన్ ప్రధాని స్టార్మర్ పరిస్థితీ ఇంతే. మొబైల్ ఫోన్ దౌత్యంతో భౌగోళిక రాజకీయాల్లో సంప్రదాయ రాయబారులతో పని తగ్గిపోయింది. ముఖ్యంగా ట్రంప్ శ్వేతసౌధంలో అడుగుపెట్టిన తర్వాత నుంచి నేతల మధ్య మొబైల్ ఫోన్ల సంభాషణలు పెరిగాయి. ఈ పరిణామమే సంప్రదాయ దౌత్య రాయబారాలకు చెక్ పెట్టింది.

ఒకప్పుడు టెలిఫోన్‌లో నాయకులు మాట్లాడుకోవాలంటే.. వారి సహాయకులు చాలా ముందుగానే ఏర్పాట్లు చేసేవారు. ఇప్పుడు అటువంటివి తగ్గిపోయాయి. రోజుకు ఒకసారైనా ట్రంప్ తనతో మాట్లాడతారని.. ఇటీవల మేక్రాన్ మీడియాకు వెల్లడించారు. కొన్ని సందర్భాల్లో తాను మీటింగ్‌లో ఉన్నా.. వాటిని త్వరగా ముగించి తనతో మాట్లాడాలని ఒత్తిడి చేస్తారనీ చెప్పారు. వాస్తవానికి నాయకులు మొబైల్ ఫోన్లలో మాట్లాడుకోవడం కొత్తేమీ కాదు. కానీ, ట్రంప్ నేరుగా అవతలి నేతతో మాట్లాడటానికి ఇష్టపడతారు. గతంలో బైడెన్ మాత్రం సంప్రదాయ టెలిఫోన్ కాల్స్‌కు ప్రాధాన్యమిచ్చేవారు. యుద్ధం ప్రారంభ సమయంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ కూడా వేగంగా నాయకులతో మాట్లాడేందుకు ఇదే విధానాన్ని వాడేవారు. దేశాధినేతలు మొబైల్స్ నేరుగా సంభాషించుకొని.. ఆ వివరాలను సహాయకులకు చెప్పకపోతే.. చర్చల్లో వచ్చిన అంశాలు మరుగునపడిపోవడమో.. నిర్లక్ష్యానికి గురికావడమో జరుగుతుందని దౌత్యనిపుణులు చెబుతున్నారు.

# భారత జాలరి పాక్ జైలులో ఆత్మహత్య



పాకిస్థాన్ కారాగారంలో మగ్గిపోతున్న భారత్‌కు చెందిన మత్స్యకారుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బాత్రూంలో ఉరి వేసుకొని ప్రాణాలు తీసుకున్నాడు. ఆ జైలు సూపరింటెండెంట్ ఈ విషయాన్ని వెల్లడించినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. భారత్- పాకిస్థాన్ జల సరిహద్దులపై సరిగా అవగాహన లేకుండా చేపల వేటకు వెళ్లి అక్కడి అధికారులకు చిక్కినవారు ఎంతో మంది ఉన్నారు. అదేవిధంగా భారత్‌కు చెందిన మత్స్య కారుడు గౌరవ్రామ్ ఆనందును (52) 2022లో అదుపులోకి తీసుకు న్నారు. అతడిని అరెస్టు చేసి కరాచీ జైల్లో ఉంచారు. నాటినుంచి అతడు అక్కడి కారాగారంలోనే మగ్గిపోతున్నాడు. అయితే.. మంగళవారం రాత్రి బాత్రూమ్కి వెళ్లిన మత్స్యకారుడు తాడుతో బలవన్మరణానికి పాల్పడ్డాడు.

అతడు ఎంతసేపటికి బయటకి రాకపోవడంతో అనుమానించిన జైలు అధికారి లోపలికి వెళ్లి చూడగా అప్పటికే అతడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేయడంతో విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. చట్టపరమైన ప్రక్రియ పూర్తి చేసేంతవరకు మృతదేహాన్ని కోల్డ్ స్టోరేజ్‌లో ఉంచనున్నట్టు పాక్ అధికారులు తెలిపారు. కాగా.. గత నెలలో తమ కారాగారంలో ఉన్న 22మంది మత్స్యకారులను పాక్ ప్రభుత్వం విడుదల చేసిన సంగతి తెలిసిందే. వారి శిక్షాకాలం పూర్తికావడంతో కరాచీలోని మాలిక్ కారాగారంనుంచి విడుదల చేసింది. మత్స్యకారులు సరిహద్దులను సరిగా గుర్తించకపోవడంతో ఇరువైపులా ఈ అరెస్టులు జరుగుతున్నాయి. ఇదిలాఉంటే.. జనవరి 1న ఇరుదేశాల ఖైదీల జాబితా మార్పిడి జరిగింది. పాకిస్థాన్‌లో 266మంది భారత ఖైదీలు ఉన్నారు. భారత జైళ్లలో మొత్తం 462మంది పాకిస్థానీయులు ఉన్నట్లు మన దేశ జాబితా పేర్కొంది. తాజాగా ఓ మత్స్యకారుడు జైల్లో ఆత్మహత్యకు పాల్పడడం ఆందోళన కలిగిస్తోంది.

**యూఎస్‌కు నష్టం కలిగిస్తే..**

# తాట తీస్తా

**టారిఫ్‌లు మరింత పెంచుతానంటూ ట్రంప్ హెచ్చరిక**



అమెరికా ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీసేందుకు ఐరోపా సమాఖ్య, కెనడా చేతులు కలిపితే మరింత భారీగా టారిఫ్‌లను విధిస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ప్రస్తుతం ప్రకటించిన మొత్తంకంటే చాలా ఎక్కువగా ఉంటాయని హెచ్చరించారు. అమెరికా దిగుమతి చేసుకొనే ఆటోమొబైల్స్‌పై 25శాతం సుంకాన్ని ఆయన ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక ట్రంప్ నిర్ణయంపై ఐరోపా సమాఖ్య అధ్యక్షురాలు ఉర్సులా వాన్డర్ లెయెన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఈ నిర్ణయం వ్యాపారాలకు ఏమాత్రం మంచిదికాదు. వినియోగదారుల కోణంలో దారుణమైంది" అని విమర్శించారు. మరోవైపు కెనడా ప్రధాని మార్క్ కార్నీ కూడా ట్రంప్ నిర్ణయాన్ని తప్పుపట్టారు. కెనడా కార్మికులపై ప్రత్యక్షదాడిగా పేర్కొన్నారు. దీనికి సంబంధించి ప్రతీకార చర్యలను తాము పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. మరోవైపు ఐరోపా సమాఖ్య తన ప్రతిఘటన నిర్ణయాలను ఏప్రిల్ మధ్యవరకు వాయిదా వేసింది. వీటిల్లో అమెరికా బర్బన్స్‌పై 50శాతం సుంకాల విధింపు కూడా ఉంది. ఈ నిర్ణయం అమలు చేస్తే.. తాము ఐరోపా వైన్లు, ఆల్కహాల్స్‌పై 200శాతం పన్ను విధిస్తామని ట్రంప్ హెచ్చరించారు. ఏప్రిల్ 3నుంచి ఆటోమొబైల్స్ దిగుమతులపై అదనపు సుంకాల నిర్ణయం అమల్లోకి రానుంది. దీంతో అమెరికాలోకి దిగుమతి అయ్యే కార్లు, తేలికపాటి ట్రక్కుల ధరలు పెరగనున్నాయి.

# రష్యాకు 3వేల మంది ఉ.కొరియా సేనలు



ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యాకు ఆదినుంచీ ఉత్తర కొరియా సైనిక సాయం చేయడం తెలిసిందే. తాజాగా మరో 3వేలమంది సేనలను రష్యాకు తరలించినట్టు దక్షిణ కొరియా సైన్యం గురువారం వెల్లడించింది. మరోవైపు ఉ.కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ తమ దేశంలో పర్య టించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని రష్యా విదేశాంగశాఖ సహాయ మంత్రి ఆంద్రీ రూడెంకో వెల్లడించారు. రష్యా తరపున పోరాడేందుకు ఇప్పటికే 11వేలమంది సేనలను కిమ్ సర్కారు పంపడం తెలిసిందే. వీరిలో సుమారు 4వేల మంది మరణించడమో.. గాయప డటమో జరిగిందని దక్షిణ కొరియా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ వెల్లడించారు. కేవలం సైన్యమే కాదు.. పెద్దమొత్తంలో షార్ట్ రేంజ్ బాలిస్టిక్ క్షిపణులనూ రష్యాకు ఉ.కొరియా తరలించింది. దీంతోపాటు 220కుపైగా 170 ఎంఎం, 240 ఎంఎం శతఘ్నులనూ మాస్కోకు అందజేసిందని దక్షిణ కొరియా వర్గాలు చెబుతున్నాయి. అదే సమయంలో రష్యా అత్యాధునిక స్పేస్, ఉపగ్రహ సాంకేతికతను ఉత్తర కొరియాతో పంచుకొంటోందని అమెరికావర్గాలు ఇప్పటికే వెల్లడించాయి. అలాగే, ప్యాంగ్యాంగ్ సేనలకు ఆయుధ వినియోగం, శిక్షణ కూడా మాస్కో అందజేస్తోంది.

ఇదిలావుంటే, ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ సమక్షంలో నేడు ఆత్మాహుతి డ్రోన్లను పరీక్షించారు. ఈ విషయాన్ని అక్కడి ప్రభుత్వ రంగ మీడియా సంస్థలు వెల్లడించాయి. కృత్రిమ మేధతో ఇవి పనిచేస్తా యని పేర్కొన్నాయి. తమ సేనల డ్రోన్ల సామర్థ్యాన్ని కిమ్ తనిఖీ చేసినట్టు వెల్లడించాయి. ఈ సందర్భంగా మానవరహిత విమానాలు నిర్దేశిత లక్ష్యా లను ఛేదించాయి. తమ దేశ అత్యాధునిక డ్రోన్లు శత్రువుపై నిఘా వేయడంతోపాటు.. భూమి, సముద్రంపై దాడులు చేయగలవని కేసీఎన్ఏ వార్తా సంస్థ వెల్లడించింది. ఇప్పటికే ఉత్తరకొరియా ఎయిర్‌ఫోర్స్ ఎర్లీవా ర్నింగ్ ఎయిర్ క్రాఫ్టు కూడా తయారు చేసింది. ఇది ఆ దేశ రక్షణ సామ ర్థ్యాన్ని గణనీయంగా పెంచింది. రష్యాకు చెందిన ఐఎల్-76 విమానాన్నే ఎర్లీ వార్నింగ్ వ్యవస్థ అమర్చేందుకు వాడినట్టు నిపుణులు భావిస్తున్నారు.

# సన్‌రైజర్స్‌ను చిత్తుచేసిన లక్నో

## 5 వికెట్లు తేడాతో విజయం






ఐపీఎల్ 2025లో భాగంగా తాజాగా ఉప్పల్ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచులో సన్ రైజర్స్ హైదరాబాద్‌పై లక్నోసూపర్ జెయింట్స్ విజయం సాధించింది. 5 వికెట్లు తేడాతో గెలిచింది. సన్‌రైజర్స్ జట్టు పూర్తిగా తేలిపోయింది.

190 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నో సూపర్ జెయింట్స్ 16.1 ఓవర్లలోనే ఐదు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. 193 పరుగులు చేసింది. మ్యాచ్ విజయంలో శార్దూల్ ఠాకూర్ (4/34), నికోలస్ పూరన్ (70), మిచెల్ మార్ష్(52) కీలకంగా వ్యవహరించారు.

పూరన్ 26 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్సల సాయంతో 70 పరుగులు ఆకాశమే హద్దుగా ఆడాడు. మిచెల్ మార్ష్ 31 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సల సాయంతో 52 పరుగులతో చెలరేగి ఆడాడు. వీరిద్దరు దూకుడుతో ఆడడంతో లఖ్‌నవూ దాదాపు లక్ష్యాన్ని కరిగించేసింది. చివర్లో అబ్దుల్ సమద్ (22ì) దూకుడుగా ఆడి విజయాన్ని అందించాడు. సన్ రైజర్స్ బౌలర్లలో కమిన్స్ 2 వికెట్లు తీయగా.. మహ్మద్ షమీ, జంపా, హర్షల్‌పటేల్ చెరో వికెట్ తీశారు.

**300స్కోరు అంచనాలతో దిగి..**

అంతకుముందు 300 స్కోరు అంచనాలతో బరిలోకి దిగిన సన్ రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లో 190 పరుగులకే ఆలౌట్ అయింది. శార్దూల్ ఠాకూర్ నాలుగు వికెట్లతో సన్‌రైజర్స్ పతనం శాసించాడు. ప్రిన్స్ యాదవ్, ఆవేశ్ ఖాన్, దిగ్వేశ్ రథి, రవి బిష్ణోయ్ తలో వికెట్ దక్కించుకున్నారు. ట్రావిస్ హెడ్ (47: 28 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లు) దూకుడుగా ఆడాడు. మిడిల్ ఆర్డర్‌లో వచ్చిన అనికేత్ వర్మ (36: 13 బంతుల్లో) మెరుపులు మెరిపించాడు. నితీశ్ రెడ్డి (32: 28 బంతుల్లో), హెన్రిచ్ క్లాసెన్ (26బీ 17 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) చెప్పుకోదగ్గ ప్రదర్శన చేశారు. పాట్ కమిన్స్ (18: 4 బంతుల్లో) హ్యాట్రిక్ సిక్స్‌లు బాది ఔట్ అయ్యాడు. అభిషేక్ శర్మ (6), ఇషాన్ కిషన్ (0), అభినవ్ మనోహర్ (0) విఫలమయ్యారు.

**సిక్సర్లతో అనికేత్ మెరుపు..**

క్లాసెన్ ఔట అయిన తర్వాత క్రీజోలోకి వచ్చిన అనికేత్ వరుస సిక్సర్లతో విజృంభించాడు. కాకాపోతే దూకూడుగా ఆడుతూ డేవిడ్ మిల్లర్ చేతికి పెవిలియన్ చేరాడు. 13 బంతుల్లో 276.92 స్ట్రైక్ రేట్ తో 36 పరుగులతో చేలరేగాడు. జట్టు 190/9 గౌరవప్రదమైన స్కోర్ చేసేలా చేశాడు. బిష్ణోయ్ బౌలింగ్‌లో రెండు సిక్సర్లు బాదిన అతడు.. దిగ్వేశ్ బౌలింగ్‌లోనూ వరుసగా మరో రెండు సిక్స్‌లు బాది ఆకట్టుకున్నాడు.

## చెపాక్ చెన్నైకి కోట.. సవాల్ తప్పదు..

# ఆర్సీబీకి వాట్సన్ వార్నింగ్!





ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ఈ రోజు చెపాక్ స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్ ఆర్సీబీతో తలపడనుంది. ఈ మ్యాచ్ రెండు జట్ల అభిమానుల మధ్య భారీ అంచనాలను రేకెత్తిస్తోంది. ఈ మ్యాచ్ కు సంబంధించిన అన్ని టికెట్లు అమ్ముడయ్యాయి. ఈ సీజన్‌ను ఇరు జట్లు విజయంతోనే ప్రారంభించాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కోల్‌కతా నైట్ రైడర్స్‌ను ఈడెన్ గార్డెన్స్‌లోనే ఓడించింది. సీఎస్కే జట్టు ముంబై ఇండియన్స్ జట్టును ఓడించిన సంగతి తెలిసిందే.

చెన్నై సూపర్ కింగ్స్ సొంత మైదానమైన చెపాక్ స్టేడియం వేదికగా ఆర్సీబీ తలపడనుంది. ఈ వాతావరణంలో చెన్నైని దాని సొంత గడ్డపై ఓడించడం ఆర్సీబీకి అతిపెద్ద సవాల్ అని మాజీ క్రికెటర్ షేన్ వాట్సన్ అని హెచ్చరించారు. చెన్నై జట్టుతో జాగ్రత్తగా ఉండాలని.. ఒక్క పొరపాటు చేసినా ఓటమి తప్పదని వాట్సన్ వార్నింగ్ ఇచ్చాడు. వాట్సన్‌కు గతంలో చెన్నై, ఆర్సీబీ రెండు జట్లలో ఆడిన అనుభవం ఉండడం గమనార్హం.

చెన్నై సూపర్ కింగ్ సొంత మైదానమైన చెపాక్ స్టేడియంలో ఆర్సీబీకి పెనుసవాల్ తప్పదని.. సీఎస్కే జట్టులో నాణ్యమైన బౌలర్లు ఉన్నారని వాట్సన్ చెప్పుకొచ్చాడు. చెన్నై జట్టుకు ధీటుగా సమాధానం ఇవ్వాలంటే బెంగళూరు కూడా సరైన కూర్పుతో బరిలోకి దిగాలన్నారు. ముంబైపై సీఎస్కే తరఫున ఆడిన ముగ్గురు అద్భుతంగా రాణించారన్నారు. ఆ జట్టులోని ముగ్గురు స్పిన్నర్లు అశ్విన్, జడేజా, నూర్ అహ్మద్ చెపాక్ స్టేడియంలో అసాధారణంగా రాణిస్తారని చెప్పాడు. ఈ పిచ్ పై వారిని ఎదుర్కోవడం అంత తేలికేం కాదన్నాడు. సీఎస్కే తరఫున ఆడిన తొలి మ్యాచ్ లోనే నూర్ మహ్మద్ అసాధారణ ప్రదర్శన ఇచ్చాడని.. ఇది జట్టు ఆత్మవిశ్వాసాన్ని పెంచిందన్నాడు. నూర్ అహ్మద్ తమకు వికెట్ తీసే బౌలర్ అని అర్థం చేసుకున్నందుకు షేన్ వాట్సన్ సీఎస్కేను ప్రశంసించాడు.

## 2036 ఒలింపిక్స్ కోసం..

# అహ్మదాబాద్‌లో భూముల అన్వేషణ



2036లో ఒలింపిక్స్ నిర్వహించేందుకు భారత్ సన్నాహాలను ప్రారంభించిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు ఆ ప్రపంచ క్రీడా పండగ నిర్వహణ కోసం స్థలాన్ని వెతుకుతోంది కేంద్ర క్రీడా శాఖ. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం దగ్గర్లోని సర్దార్ పటేల్ స్పోర్ట్స్ ఎన్‌క్లేవ్, ఒలింపిక్ విలేజ్‌తో పాటు ఇతర క్రీడా మైదానాల సౌకర్యాల కోసం భూమిని సేకరించేందుకు ప్రణాళికలను రచిస్తోంది.

***రేప్ కేసులో దోషిగా తేలిన బాబా ఆశ్రమం..***

ఇందుకోసం ఇప్పటికే రేప్ కేసులో దోషిగా తేలిన ఆశారాం బాపు ఆశ్రమానికి చెందిన భూమిని తీసుకోవాలని యోచిస్తున్నట్లు తెలిసింది. దీంతో పాటే భారతీయ సేవాసమాజం, సదాశివ ప్రజ్ఞామండల్ అనే మరో రెండు ఆశ్రమాల స్థలాలను కూడా పరిశీలిస్తోంది. దీనికి సంబంధించిన వివరాలను తెలియజేస్తూ జాతీయ మీడియా సంస్థలు.. కథనాలు ప్రచురించాయి. ఒకవేళ అనుకున్నట్టే ఈ ఆశ్రమాల స్థలాలను.. ఒలింపిక్స్ క్రీడల కోసం కేటాయిస్తే.. సదరు ఆశ్రమాలను మరోచోటికి తరలించాల్సి ఉంటుంది.

***మొత్తంగా ఎన్ని ఎకరాలు అంటే***

అహ్మదాబాద్ మున్సిపల్ కమిషనర్ నేతృత్వంలోని ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీ.. మాస్టర్ ప్లాన్ తో ఈ స్థలాలని సేకరించి ఏర్పాటు చేసే ప్రక్రియను ప్రారంభించనుంది. అహ్మదాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ సాయంతో ఓ అంతర్జాతీయ కన్సల్టెంట్.. ఈ ఒలింపిక్ క్రీడల ఏర్పాట్లకు సంబంధించిన మాస్టర్ ప్లాన్ తయారు చేయనుంది. ఈ మాస్టర్ ప్లాన్ లో స్టేడియం దగ్గర్లోని శివనగర్, వంజారావాస్ ప్రాంతంలోని నివాస ప్రాంతాలను కూడా ఈ క్రీడల కోసం స్థలాన్నిసేకరించనున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా దాదాపు 650 ఎకరాల భూమిని సేకరించే అవకాశం ఉన్నట్లు సమాచారం అందింది.



# టీమిండియా కోచింగ్ స్టాఫ్‌లో భారీ మార్పులు!

### - బీసీసీఐ కీలక నిర్ణయం

ఇటీవల కాలంలో భారత క్రికెట్ జట్టు ఒడిదుడుకులతో నిండి ఉంది. రాహుల్ ద్రవిడ్ పర్యవేక్షణలో టీమిండియా గత సంవత్సరం ఐసీసీ టీ20 ప్రపంచ కప్ టైటిల్ ను గెలుచుకుంది. అనంతరం గౌతమ్ గంభీర్ టీమిండియా ప్రధాన కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత భారత్ న్యూజిలాండ్ తో జరిగిన స్వదేశీ సిరీస్‌ను, ఆపై ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ సిరీస్ ను కోల్పోవలసి వచ్చింది. దీని తర్వాత టీమిండియా ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది.

***టీమిండియా కోచింగ్ స్టాఫ్‌లో మార్పులు***


గత కొన్ని నెలలుగా టీమిండియా ఒడిదుడుకుల మధ్య భారత క్రికెట్ జట్టులో మార్పుల ప్రక్రియ ప్రారంభమయ్యే సంకేతాలు ఇప్పుడు కనిపిస్తున్నాయి. టీమిండియా ఇంగ్లాండ్ పర్యటన నాటికి సహాయక స్టాఫ్‌లో భారీ మార్పులు ఉండనున్నాయని వార్తలు వినిపిస్తున్నాయి. టీమిండియాతో పాటు జంబో సపోర్టింగ్ స్టాఫ్ ను పంపేందుకు బీసీసీఐ ఆసక్తి చూపించడం లేదు. ఈ క్రమంలో సహాయక సిబ్బందిలోని కొన్ని స్థానాలు ప్రభావితమవుతాయని.. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు ఇష్టమైన కొంతమంది వ్యక్తులు తమ ఉద్యోగాలను కోల్పోయే అవకాశం ఉందని సమాచారం. ఎందుకంటే ఇప్పుడు ఈ సహాయక సిబ్బందిలో మార్పులు చేయాలని బీసీసీఐ నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. దీని కోసం మార్చి 29న గౌహతిలో ఉన్నత స్థాయి సమావేశం జరగనుంది.

మార్చి 30న గౌహతిలో రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య మ్యాచ్‌కు కేవలం ఒక రోజు ముందు.. బీసీసీఐ కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, టీం ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌ల మధ్య సమావేశం జరగనుంది. ఇందులో, కోచింగ్ సిబ్బందిలో మార్పులు, తగ్గింపుకు సంబంధించిన నిర్ణయాలను చర్చించనున్నారు. దీనితో పాటు టీమిండియా ఆటగాళ్ల కొత్త కేంద్ర ఒప్పందంపై కూడా చర్చించనున్నారు. ఇప్పటివరకు దీని గురించి మరే ఇతర బీసీసీఐ అధికారికంగా సమాచారం ఇవ్వలేదు. అంటే బీసీసీఐ కార్యదర్శి మాత్రమే ఇందులో పాల్గొననున్నారు. అయితే ఈ సమావేశం అధికారికమా లేదా అనధికారికమా అనేది రాబోయే కాలంలో తెలియనుంది.

***ఆ ఇద్దరిని..***

భారత జట్టు సహాయక సిబ్బందిలో ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, బౌలింగ్ కోచ్ మోర్నే మోర్కెల్, ఫీల్డింగ్ కోచ్ టి. దిలీప్, అసిస్టెంట్ కోచ్‌లు ర్యాన్ టెన్ డోర్ష్, అభిషేక్ నాయర్, శిక్షణ సహాయకులు రాఘవేంద్ర, దయానంద్ గరాని, ఫిజియోథెరపిస్ట్ కమలేష్ జైన్, మసాజర్ అరుణ్ కనాడే, చేతన్ కుమార్, రాజీవ్ కుమార్, జట్టు ఆపరేషన్స్ మేనేజర్ సుమిత్ మల్లాపుర్కర్, సెక్యూరిటీ మేనేజర్, అరడజను మంది ఇతరులు ఉన్నారు. ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా విజేతగా నిలవడంలో వీరందరూ కీలకపాత్రే పోషించారు. ఇదిలా ఉండగా.. రాబోయే ఇంగ్లాండ్ పర్యటనకు ప్రత్యేకం అసిస్టెంట్ కోచ్, ఫీల్డింగ్ కోచ్ అవసరం లేదని బీసీసీఐ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో అభిషేక్ నాయర్, దిలీప్ ను పక్కన పెట్టే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

చైతన్య రథం సినిమా
శుక్రవారం 28 మార్చి 2025 20




# ఫ్యాన్స్‌కు ఫీస్టిచ్చిన 'పెద్ది'

## బర్త్‌డే రోజున మాసీగా చరణ్ ఫస్ట్ లుక్

మెగా అభిమానుల ఆనందానికి అవధుల్లేవు. రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న సినిమా ఆర్సీ16 నుంచి అప్డేట్ వచ్చింది. గురువారం చరణ్ పుట్టినరోజు సందర్భంగా మూవీ యూనిట్ సినిమా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసి శుభాకాంక్షలు చెప్పింది. లాంగ్ హెయిర్.. గుబురు గడ్డంతో ఉన్న సరికొత్త లుక్ ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటోంది. ఇక ఈ సినిమాకు 'పెద్ది' టైటిల్ ఖరారు చేశారు. స్పోర్ట్స్ నేపథ్యంలో సినిమా సిద్ధమవుతోందని టాక్. 'ఉప్పెన' తర్వాత సుమారు రెండేళ్లపాటు కష్టపడి బుచ్చిబాబు దీనిని సిద్ధం చేశారు. ఇందులో చరణ్ పాత్ర పవర్‌ఫుల్‌గా ఉండనుంది. జాన్వీకపూర్ కథానాయిక.

శివరాజ్‌కుమార్‌తోపాటు జగపతిబాబు కీలకపాత్రలో కనిపించనున్నారు. రెహమాన్ స్వరాలు అందిస్తున్నారు. ఇప్పటికే రెండు పాటలు పూర్తి చేశానని ఇటీవల రెహమాన్ చెప్పారు. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సంయుక్తంగా దీన్ని నిర్మిస్తున్నాయి. తనయుడి పుట్టినరోజు పురస్కరించుకొని ప్రత్యేకంగా విషెస్ తెలిపారు చిరంజీవి. 'పెద్ది' ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను ఉద్దేశించి కామెంట్ చేస్తూ.. చరణ్ లుక్ అద్భుతంగా ఉందన్నారు. ఇది తప్పకుండా సినీ ప్రియులకు మంచి ట్రీట్ కానుందని ఆకాంక్షించారు. "హ్యాపీ బర్త్‌డే మై డియర్ చరణ్. 'పెద్ది' చాలా ఇంటెన్స్‌గా ఉంది. నీలోని నటుడిని మరో కొత్త కోణంలో ఆవిష్కరించనుంది. అభిమానులకు కనులపండుగ కానుందని నమ్ముతున్నా" అన్నారు.



### చియాన్ చిత్రానికి
# తప్పిన చిక్కులు!

విక్రమ్ హీరోగా నటించిన 'వీర ధీర శూరన్ పార్ట్ 2' గురువారం ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. అవాంతరాలు ఎదురైన విషయం తెలిసిందే. తాజాగా సమస్య సద్దుమణిగిందని దర్శకుడు ఎస్‌యు అరుణ్‌కుమార్ తెలిపారు. ఈ రోజు సాయంత్రంనుంచి థియేటర్లలో తమ చిత్రం ప్రేక్షకులకు అందుబాటులో ఉంటుందని చెప్పారు. విడుదల విషయంలో జాప్యం జరిగిందని.. దానివల్ల సినీప్రియులు ఎంతగానో నిరాశకు గురయ్యారని ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే ప్రేక్షకులకు క్షమాపణలు చెబుతూ తాజాగా సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. ఓటీటీ హక్కుల విషయంలో ఈ సినిమా న్యాయపరమైన చిక్కులు ఎదుర్కొంటున్నట్టు తెలుస్తోంది. ఈక్రమంలోనే ముంబయికి చెందిన బి4యు నిర్మాణసంస్థ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. థియేట్రికల్ రిలీజ్‌కంటే ముందే ఓటీటీ హక్కులు అమ్ముతామంటూ తమకు ఇచ్చిన ఒప్పందాన్ని చిత్ర నిర్మాతలు పక్కన పెట్టారని ఆ సంస్థ ఆరోపించింది. కోర్టు తీర్పు ప్రకారం సినిమా రిలీజ్ కొన్ని గంటలపాటు వాయిదా పడింది. ఈరోజు ఉదయం మరోసారి వాదోపవాదాలు విన్న న్యాయస్థానం ముంబయికు చెందిన నిర్మాణ సంస్థకు రూ.7 కోట్లు ఇవ్వాలని చిత్ర నిర్మాణ సంస్థను ఆదేశించింది. అనంతరం ఇరువర్గాల మధ్య సయోధ్య కుదిరింది. దీంతో గురువారం సాయంత్రం విడుదలైంది. విక్రమ్ హీరోగా నటించిన ఈ చిత్రంలో దుషారా విజయన్ కథానాయిక పాత్ర పోషించారు. ఎస్‌జె సూర్య కీలక పాత్రలో నటించారు.

# ఒరిజినల్ కంటెంట్ రావాలి



బాలీవుడ్‌ను వీడుతున్నట్టు ఇటీవల ప్రకటించి అందరినీ షాక్‌కు గురిచేసిన అనురాగ్ కశ్యప్, తాజాగా ప్రస్తుతం చిత్ర పరిశ్రమలోని పరిస్థితులపైనా కీలక వ్యాఖ్యలే చేశారు. పాన్ ఇండియా అనేది కొత్త విషయమేమీ కాదు. భారతీయ చిత్ర పరిశ్రమలో ఎంతోకాలం నుంచీ పాన్ ఇండియాలు వస్తున్నాయన్నారు. "విద్యార్థులకు అవకాశాలు కల్పించండి. వాళ్లని సినిమాలు చూడనివ్వండి. పుస్తకాలు చదవనివ్వండి. ఆవిధంగా తమని తాము మలుచుకోనివ్వండి. ఎందుకంటే ప్రతి ఒక్కరికీ ఒక వ్యక్తిత్వం ఉంటుంది. ఉదాహరణకు చెప్పాలంటే.. మనకు ఒక రాజమౌళి ఉన్నారు. ఆయన్ని చూసి సుమారు 10మంది డూప్లికేట్ రాజమౌళిలు పుట్టుకొచ్చారు. ఆయన్ని కాపీ కొట్టాలనే వీరంతా ప్రయత్నిస్తుంటారు. కానీ, ఆయన ఐడియాలు మాత్రమే ఒరిజినల్. అదేవిధంగా 'కేజీయఫ్' వచ్చింది. సక్సెస్ అయింది. దానినే ఒకట్రెండ్‌గా తీసుకొని అందరూ అలాంటి సినిమాలే చేస్తున్నారు. ఈ పరిస్థితి మారి ఒరిజినల్ కంటెంట్ రావాలన్నారు.

"మనం పాన్ ఇండియా సినిమాలు ఎప్పుడు చేయలేదు చెప్పండి..! 'ప్రతిబంధ్', 'శివ'.. ఇలా చెబుతూ వెళ్తే భారతీయ చిత్ర పరిశ్రమలో ఎన్నోఏళ్ల నుంచీ పాన్ ఇండియా చిత్రాలు వస్తున్నాయి. కాబట్టి అదేం కొత్త కాదు. నా చిన్నతనంలోనే పాన్ ఇండియా సినిమాలు చూశా.ఇప్పుడున్న రోజుల్లో పాన్‌ఇండియా పేరు చెప్పి కొంతమంది సరైన చిత్రాలు తెరకెక్కించడం లేదు. ఒకేతరహా కథలను అందిస్తున్నారు" అని ఆయన వ్యాఖ్యానించారు.బాలీవుడ్‌లో దర్శకుడిగా పేరుపొందిన అనురాగ్.. ప్రస్తుతం దక్షిణాదిలో నటుడిగా రాణిస్తున్నారు. గతేడాది విడుదలైన 'మహారాజ'లో ఆయన నటన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రస్తుతం 'డకాయిట్' కోసం వర్క్ చేస్తున్నారు.

### బ్లో అప్
### శ్రద్ధా దాస్



# ఆలియాకు అవార్డొస్తే.. ఎందుకేడ్చానో నాకే తెలీదు!

బాలీవుడ్ హీరోయిన్ అలియా భట్‌కు నేషనల్ అవార్డు వచ్చినప్పుడు తనకు అసూయ కలిగిందన్నారు నటి సారా అలీఖాన్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె అలియా జీవితం ప్రస్తుతం ఎంతో ఆనందంగా ఉందన్నారు. "అలియా ఎంతో ఆనందంగా ఉంది. సినిమాల విషయంలోనే కాదు.. వ్యక్తిగతంగానూ ఆమె సంతోషంగా జీవిస్తున్నారు. ఈస్థాయికి రావడం కోసం ఆమె ఎంతో కష్టపడింది. ఎన్నో సవాళ్లను ఎదుర్కొంది. కానీ.. ఆమెకు జాతీయఅవార్డు వచ్చినప్పుడు ఒక నటిగా నేను అసూయ పడ్డాను. అలాంటి సినిమాలో నాకు అవకాశం ఎందుకు రాలేదనిపించింది. ఎదుటి వారిని చూసి అసూయపడడం సహజం. దాని వెనక ఎంత కష్టం ఉంటుందో ఎవరికీ అర్థం కాదు. ఆకష్టాన్ని ఎవరూ చూడరు. అవార్డును మాత్రమే చూస్తారు. నేనూ అలానే భావించాను"అని సారా అలీ ఖాన్ చెప్పు కొచ్చింది. ఇక 'గంగూబాయి కాఠియావాడి'లో వేశ్య పాత్రకు అలియా భట్‌కు నేషనల్ అవార్డు వచ్చిన విషయం తెలిసిందే. ప్రస్తుతం అలియా 'లవ్ అండ్ వార్'లో నటిస్తోంది. రణబీర్ కపూర్‌తో కలిసి సందడి చేయనుంది.



# అందుకే.. రజనీ ఓ స్టార్



రజనీకాంత్ 'కూలీ' చిత్రంలో నటి శ్రుతిహాసన్ కీలకపాత్రలో కనిపించ నుంది. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రజనీతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడంపై మాట్లాడింది.'కూలీ'లాంటి భారీబడ్జెట్ సినిమా తోపాటు తన కెరీర్లో వైవిధ్యమైన పాత్రల్లో చేసే అవకాశం వచ్చినందుకు హ్యాపీగా ఉన్నట్టు శృతి వెల్లడించింది. "రజనీకాంత్‌తో కలిసి పనిచేయడం చాలా హ్యాపీ. పెద్దస్టార్‌గా ఎలా ఎదిగారో ఆయనతో వర్క్ చేసినప్పుడే అర్థమైంది. క్రమశిక్షణ, అంకితభావం, పాత్ర కోసం కష్టపడేతత్వం ఇలా ఎన్నో విషయాల్లో ఆయన నుంచి స్ఫూర్తిపొందాను. వినయంగా ఉంటారు. సెట్లో ఎప్పుడూ ఎనర్జిటిక్‌గా పనిచేస్తారు. ఆయన సెట్లో ఉంటే పాజిటివ్ వైబ్స్ ఉంటాయి. ముఖ్యంగా ఇతరులతో ఎలా వ్యవహరించాలో రజనీకాంత్‌ని చూసి తెలుసుకున్నా. 'కూలీ'లో నాపాత్ర చాలా సింపుల్‌గా ఉంటుంది. అందరికీ కనెక్టవుతుంది. లోకేశ్ దర్శకత్వంలో వర్క్ చేయడం నా కల. అందుకే ఆయన ఈ సినిమా గురించి చెప్పగానే అంగీకరించాను. ఇలాంటి సినిమాల్లో విభిన్నమైన పాత్ర లుంటాయి వాటిని తెరపై చూపించడం నిజంగా సవాలే. లోకేశ్ వాటన్నిటినీ ధైర్యంగా ఎదుర్కొని దీన్ని తెరకెక్కిం చారు" అని శ్రుతిహాసన్ తెలిపారు. రజనీకాంత్ – డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ కాంబినేషన్‌లో తెరకెక్కు తున్న చిత్రమే 'కూలీ'. ఇటీవలే దీని చిత్రీకరణ పూర్త యింది. సినిమాలో నాగార్జున, ఉపేంద్ర,సత్యరాజ్, శ్రుతిహాసన్ కీలక పాత్రలు పోషించారు. పూజాహెగ్డే ప్రత్యేక గీతంతో సందడి చేయనుంది.